


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం fb.com/vaartha



బంగ్లా అల్లర్ల వెనుక అమెరికా: హసీనా వ్యాఖ్య 5లో


మాజీ విదేశాంగ మంత్రి నట్వర్‌సింగ్ కన్నుమూత 6లో



Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-8-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 194 పేజీలు: 12 వెల: 6.50


## ప్రజారోగ్యంపై హై అలర్ట్



### అమరావతిలో ప్రత్యేక పిపిపి విభాగం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఏ మున్సిపాల్టీలో కూడా చెత్త కనపడటానికి వీల్లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యం విషయంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పరిపాలనా వ్యవస్థలో అన్నిలోటుపాటులను సరి చేసుకుంటూ ప్రజాప్రయోజన దిశలో ముందుకు సాగాలన్నారు,ఆ దిశలో ఆయన ఆయా శాఖల అధికారులు కీలకాదేశాలు జారీ చేసారు.సంబంధిత అంశాలను సీఎంవో కార్యాలయం విడుదల చేసింది.పురపాలనంశంపై ఆయన అధికారులను ఆదేశిస్తూ పట్టణాలతో పాటు గ్రామాలు పరిశుభ్రంగా ఉండే చర్యలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధుల ప్రబలకుండా శ్రద్ధ కనబరచాలన్నారు. క్రమం తప్పకుండా నీటి పరీక్షలు నిర్వహించడంతో పాటు దోమల బెడద నివారించడానికి డ్రోన్ సహకారం తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్ నిర్వహణలో ఒకప్పుడు మనం ముందున్నామని గత ఐదేళ్లలో ఈ పథకం కింద రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులు ఏమయ్యాయో కూడా తెలీని పరిస్థితి నెలకొందన్నారు. ఢిల్లీకి వెళితే కేంద్రం చేసే ప్రధాన ఫిర్యాదు ఏంటంటే స్వచ్ఛ భారత్‌కు తాము ఇచ్చిన డబ్బులకు ఇప్పటి వరకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వలేదు అంటున్నారని, జిల్లా కలెక్టర్లు వెంటనే ఈ యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇచ్చేలా తమ తమ జిల్లాలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని తాను

>>2

## కొట్టుకు పోయిన తుంగభద్ర డ్యాం 19వ గేటు



గేట్ నుండి వృథాగా డ్యాం నీరు..

- గేట్ లింక్ తెగిపోవడంతో దిగువకు వృథాగా లక్ష క్యూసెక్కుల నీరు
- అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం
- మంత్రులతో మాట్లాడిన సిఎం చంద్రబాబు
- నదీ తీర ప్రాంత మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**కోసిగి / రాయదుర్గం ఆగస్టు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కర్నూలు, అనంతపురం జిల్లాలకు జీవనాడి, రాయలసీమకు గుండెకాయ లాంటి తుంగభద్ర డ్యాంకు గండి పడింది. తుంగభద్ర డ్యాంకు ఏర్పాటు చేసిన గేట్లలో 19వ గేట్ వరద నీటి ఉధృతికి కొట్టుకుని పోయింది.. గేట్‌కు ఉన్న లింక్ చైన్ తెగిపోవడంతో దిగువకు నదిలోకి సుమారు లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా వెళ్తోంది..విషయం తెలుసుకున్న ఏపి ప్రభుత్వం వెంటనే అప్రమత్తమయింది.. దీంతో తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతాలలోని మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల ద్వారా సూచనలు చేసారు.. తుంగభద్ర డ్యాం గేట్ కొట్టుకుపోయిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే మంత్రులతో మాట్లాడి డ్యాంకు సంబందించి గేట్ మరమ్మత్తుపనులు చేపట్టేలా చూడాలని సీఎం మంత్రులను కోరారు..గేట్ ప్రత్యామ్నాయంకోసం రాష్ట్ర ప్రభుత్వం సహాయం

>>2

'గేటు'పై సిఎం చంద్రబాబు ఆరా
మొదలైన మరమ్మతు పనులు
ప్రజలకు ఆందోళన వద్దు
గేటు పునరుద్ధరణ యత్నాలు: రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల

2లో



గేట్ లింక్‌కు మరమ్మతులు చేపట్టిన నిపుణుల బృందం..

## 6 నెలల ముందే 'భోగాపురం' రెడీ

### ఈ ఎయిర్‌పోర్టు కూటమి ప్రభుత్వ మానసపుత్రిక: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయనగరం ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి :** కూటమి ప్రభుత్వ మానస పుత్రిక భోగాపురం విమానాశ్ర నిర్మాణాన్ని నిర్ణీత సమయానికి ఆరు నెలలముందే పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమాన యాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు.భోగాపురం విమానాశ్రయ నిర్మాణాన్ని, ఉత్తరాంధ్రా అభివృద్ధిని కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతా అంశాలుగా తీసుకుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడుతో కలిసి రామ్మోహన్ నాయుడు ఆదివారం భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిరా ్మణ పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న టెర్మినల్ భవనం, రన్‌వే, ఎటీసీ టవర్, ఇతర భవనాలను ఆయన సందర్శించి పరిశీలించారు.

అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జిఎంఆర్, ఎల్ అండ్ టి ప్రతినిధులతో విమానాశ్రయ నిర్మాణంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం 2026 డిసెంబర్ నాటికి ఎయిర్‌పోర్ట్ పూర్తి కావాల్సి ఉందని, కానీ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్న పనుల తీరును బట్టి ఆరు నెలల ముందుగా అంటే 2026 జూన్ నాటికి విమానాశ్రయం నిర్మాణం పూర్తవు

>>2



ఆదివారం భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో నిర్మాణాలను పరిశీలించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

తమిళనాట భారీ ప్రమాదం

## ఐదుగురు ఒంగోలు విద్యార్థులు మృతి

### ఇద్దరికి తీవ్ర గాయాలు

**తిరుత్తణి(చెన్నై), ఆగస్టు 11:** ఒకేకళాశాలలో చదువుకుంటున్న ఏడుగురు స్నేహితులు సెలవులు రావడంతో కారులో ఆలయానికి వెళ్లి తిరిగొస్తున్నారు. ఇంతలో లారీరూపంలో దూసుకొచ్చిన ప్రమాదం ఐదుగురిని బలితీసుకుంది. ఈ విషాదఘటన తమిళనాడులో జరిగింది. మృతులు ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందినవారని తేలింది చెన్నై సమీపంలోని ఎస్ఆర్ఎం కళాశాలలో ఇంజనీరింగ్‌మూడో సంవత్సరంచదువుతున్న ఏడుగురు విద్యార్థులు శనివారంకారులో తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయానికి వెళ్లారు.

>>2

### వివాహ సర్టిఫికెట్ చూపిస్తే

## కొత్త జంటకు రేషన్‌కార్డు

**విజయవాడ.ఆగస్టు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో నూతనంగా కుటుంబాలుగా ఏర్పడిన యువజంటలకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించింది.వారికి రేషన్‌కార్డును అందించేందుకు మార్గం సుళువు చేసింది.వివాహ నమోదు ధ్రువీకరణ పత్రం (రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్) ఆధారంగా వీటిని జారీ చేసే విధానాన్ని అమలు చేయనున్నారు. 2019-24 మధ్య వైఎస్సార్సీ ప్రభుత్వం రేషన్ కార్డుల్నీ వదలకుండా జగన్ బొమ్మ ముద్రించింది. వైఎస్సార్సీ రంగులతో కార్డులు ఇచ్చింది. వాటిని కూడా మార్చి కొత్త కార్డులు ఇవ్వాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన డిజైన్లు పరిశీలిస్తున్నారు. వైఎస్సార్సీ హయాంలో రేషన్ పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో 89 లక్షల రేషన్ కార్డులకు ఆహారభద్రత చట్టం కింద కేంద్రం నిత్యావసరాలు అందిస్తోంది. మిగిలిన కార్డులకు రేషన్ ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. వీటిని కూడా కేంద్ర ఆహార భద్రతా చట్టం పరిధిలోకి తీసుకోవాలని రాష్ట్రం డిమాండు చేస్తుంటే నిబంధనలు అంగీకరించవని కేంద్రం దాటవేస్తోంది. దరఖాస్తు చేసుకుంటే ఐదురోజుల్లోనే అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు మంజూరు

>>2





E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

Black glass on the vehicle is due to lighting effect

MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999. (GAJUWAKA) CALL: 8912599999. (MURALINAGAR) CALL: 8912599999. (SRIKAKULAM) CALL: 8912599999. (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512. (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999. (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000. (ANAKAPALLE) CALL: 8912505000. (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms & Conditions apply. *Offer includes consumer offer, exchange bonus and corporate offer (wherever applicable) on select models/variants and selected states. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st August 2024 or till stocks last. Creative visualization. **The mileage and the engine image shown are from the Celerio VXI AGS variant. Fuel efficiency certified by Test Agency Under Rule 115(G) of Central Motor Vehicles Rules 1989. ***The gearbox image shown is from the Swift ZXI + AGS varient . Offers may vary subject to the model and variant purchased. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only.



ఆదివారం ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌లో రైతులతో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

## 109 రకాల కొత్త వంగడాలు
# విడుదల చేసిన ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 11 :** ఎటువంటి వాతావరణ పరిస్థితులైనా ఎదుర్కొనే 109 రకాల కొత్త వంగడాలను ప్రధాని మోడీ విడుదల చేశారు. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వంగడాలు, సేంద్రియ వ్యవసాయ ప్రాముఖ్యత వంటి అంశాలపై రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో చర్చించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ప్రధాని మోడీ వివరించారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రసుత్తం డిమాండ్ పెరిగిందని, ప్రజలు అటు వంటి ఆహారాన్ని ఇష్టపడుతున్నారని వెల్లడించారు. అదే విధంగా కృషి విజ్ఞాన కేంద్రాలు కొత్త రకాల పంటల గురించి, వాటి ప్రయోజనాల గురించి రైతుకు ముందస్తు అవగాహన కల్పించా లని సూచించారు. ఈ కొత్త వంగడాలను అభివృద్ధి చేసాయని వ్యవసాయ శాస్త్రవేత్తలను అభినందించారు.

# ప్రజారోగ్యంపై హై అలర్ట్

>> ఏనాడో చెప్పానని, ఇప్పుడు ఎన్నో ప్రైవేటు సంస్థలు చెత్తను విద్యుత్తుగా మార్చి మనకు డబ్బులు చెల్లించడానికి ముందుకొస్తున్నాయని దాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అన్ని మున్సిపాల్టీల్లో చెత్త సేకరించి, దాని నుంచి విద్యుత్తు తయారీ దిశగా అడుగులు వేయాలన్నారు. పబ్లిక్,ప్రైవేట్ భాగస్వామ్యం ఆకాశమే హద్దుగా ఉండాలన్నారు.

అమరావతిలో ప్రత్యేకించి ఒక పిపిపి విభాగం ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాల్లో పిపిపి మోడల్‌లో ఏదైనా పని చేయాలంటే ఈ విభాగాన్ని సంప్రదించి వారి నుంచి సలహాలు సూచనలు కూడా పొందవచ్చని తెలిపారు. పేదలకు రూ.25 లక్షలు ఆరోగ్య బీమా కల్పిస్తామనిద ఎన్నికల్లో మాటిచ్చామని ఆ దిశగా ఈ ఆరోగ్య బీమా నిర్వహణ దేశంలోనే అత్యంత బెస్ట్ మోడల్‌గా ఉండాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి. వైద్య ఆరోగ్య శాఖ, ఆస్పత్రుల పనితీరును మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది. ఓపెన్ మార్కెట్‌తో పోటీ పడేందుకు ప్రయత్నించాలి. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేయాలి. సామాన్యుడికి మెరుగైన వైద్యం అందుబాటులోకి రావాలి. కార్పొరేట్ ఆస్పత్రులు లాభాలు ఆశించి మెరుగైన వైద్యం అందిస్తున్నప్పుడు మనం ఏ లాభంలేకుండా కేవలం సేవచేస్తున్నప్పుడు ఎందుకు మెరుగైన వైద్యం అందించలేక పోతున్నాం? ఈ అంశంపై అధికారులు దృష్టిసారించాలి. ప్రైవేట్ ఆస్పత్రులతో మనం ఎందుకు పోటీపడలేం? రాబోయే రోజుల్లో ప్రైవేట్ ఆస్పత్రులతో ప్రభుత్వ ఆస్పత్రులు పోటీపడాలి. ఇది సవాల్‌గా తీసుకొని అధికార యంత్రాంగం పనిచేయాలి. విశాఖను ఐటి హబ్‌ను చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఏపీలో ఐటి,ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహకాలను అందించే దిశలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మనం తీసుకుని వచ్చే నూతన ఐటీ పాలసీ కచ్చితంగా పెట్టు బడులకు ముందుకు వచ్చే వారికి అనుకూలరీతిలో ఉండే విధానాలతో అమలు చేస్తామన్నారు. తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

# డ్యాం 19వ గేటు

>> చేసేందుకు సిద్ధంగా ఉందని పయ్యావుల కేశవ్ కర్ణాటక ప్రభుత్వానికి సూచించారు.. కర్ణాటక రాష్ట్రం హోస్పెట్ వద్ద ఉన్న తుంగభద్ర డ్యామ్‌లో చైన్ లింక్ తెగిపోవడంతో డ్యాంకు ఉన్న గేట్‌లలో 19వ గేట్ కొట్టుకొని పోయింది..గేట్‌కు ఉన్న లింక్ చైన్ లాక్ సిస్టం లేకపోవడంతో ఈ గేట్ ఊడిపోయినట్లు తెలుస్తోంది..దీంతో ముందుగా 35 వేల క్యూసెక్కుల వరద నీరు వృథాగా పోయింది..అంతకంతకు పెరుగు నీరు ఉధృతి పెరిగి మధ్యాహ్నానానికి సుమారు లక్ష క్యూసెక్కుల వరకు దిగువకు నీరు వెళ్లడంతో నదీ ప్రవాహక తీర ప్రాంతాలైన కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం మండలాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేసారు..ముఖ్యంగా ఈ సంఘటన గురించి తెలియగానే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రులతో చర్చించారు.. రాయలసీమకు గుండెకాయలాంటి తుంగభద్ర డ్యాం గేటును సాధ్యమైనంత వరకు పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రులకు సూచించారు..నదీతీర ప్రాంత ప్రజలు ఎవ్వరు కూడా ఆందోళన చెందరాదని, నదీ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు ఆయా గ్రామాల్లో దండోరా వేయించారు..ఈ డ్యాం నీటిని నమ్ముకుని లక్షలాది మంది రైతులు వివిధ పంటలను వేసుకున్నారు.. దీనిని దృష్టిలో ఉంచుకుని కొట్టుకుని పోయిన డ్యాం గేట్‌ను పునరుద్దరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది.. ముఖ్యంగా తుంగభద్ర డ్యాం పురాతనమైన డ్యాం కావడంతో స్టాప్ లాక్ గేట్ అలైన్‌మెంట్ డిజైన్ లేదని, ఇది ఆంధ్రప్రదేశ్‌కు నష్టం కలిగించే అంశమని నిమ్మల రామానాయుడు తెలిపారు..నీటి వృథాను అరికట్టేందుకు అవసరమైన సహాయక సహకారం అందించి వృథాగా వెళ్తున్న నీటికి అడ్డుకట్ట వేస్తామని చెప్పారు..

**డ్యాం గేట్‌కు మరమ్మత్తులు చేపట్టిన నిపుణుల బృందం:**

కర్ణాటక రాష్ట్రంలోని హోస్పెట్ వద్ద నున్న తుంగభద్ర నది డ్యాంకు ఉన్న గేట్లలో 19వ గేట్ కొట్టుకుని పోవడంతో కిందికి నదిలోకి నీరు వృథాగా వెళ్తుండడంతో ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా పరిధిలో ఉన్న నదీతీర పరివాహక ప్రాంతాలైన కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం మండలాల గ్రామాల్లోకి నీరు చేరింది.. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు. కాగా అప్రమత్తమైన ఎపి ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వానికి తమవంతు సహాయం అందిస్తామని చెప్పడంతో అటు బెంగుళూరు నుండి, చెన్నై నుండి ఇంజనీరు నిపుణుల బృందను డ్యాం వద్దకు రప్పించారు..దీంతో వారు ఆదివారం డ్యాంకు చేరుకుని కొట్టుకుని పోయిన గేట్ ప్రాంతంలోని లింక్ చైన్‌ను, గేట్‌ను మరమ్మత్తులు చేపట్టేందుకు కసరత్తులు ప్రారంభించారు.

**పరిశీలించిన కర్ణాటక డిప్యూటీ సిఎం డికె, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

కర్ణాటక రాష్ట్రంలోని తుంగభద్ర జలాశయంలో ప్రవాహం ఎక్కువై 19వ గేటు ఛైన్లు తెగిపోయి శనివారం రాత్రి గేటు కొట్టుకుపోవడంతో ఆదివారం కర్ణాటక డిప్యూటి సీఎం డికే.శివకుమార్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హుటాహుటిన తుంగభద్ర జలాశయంకు చేరుకొని 19వ గేటును పరిశీలించారు. అనంతరం రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విలేకర్లతో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, ఆంధ్రలోని నాలుగు జిల్లాలకు తాగు, సాగునీరు అందించే వరప్రసాదిని తుంగభద్ర రిజర్వాయరని, ఈ రిజర్వాయర్‌కు ఈ ఏడాది ముందుగానే నీరు వచ్చి జూలైలోనే డ్యాం నిండి, రైతుల్లో, ఈ ప్రాంతాల ప్రజలకు ఆనందం కలిగించిందన్నారు.

ఈ ఏడాది సాగు, తాగునీటికి ఇబ్బంది ఉండబోదని అందరూ సంతృప్తిగా ఉన్న సమయంలో 19వ గేటు శనివారం రాత్రి కొట్టుకుపోడం బాధాకరమన్నారు. దీంతో ఒక్క గేటు ద్వారా డ్యాంలో 30వేల క్యూసెక్కుల నీరు వృథాగా క్రిందకు పోతోందన్నారు. దీని ఒత్తిడిని తగ్గించడానికి మరిన్ని గేట్లు ఎత్తి దాదాపు 90వేల క్యూసెక్కుల నీటిని అధికారులు వదులుతున్నారన్నారు.

కర్ణాటక డిప్యూటి సిఎం డికే.శివకుమార్ డ్యాంను పరిశీలించడానికి వచ్చారని వారితో కూడా మాట్లాడటం జరిగిందన్నారు. కనీసం 64టిఎంసిల నీటిని నిలుపుకోవాలని అధికారులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. లేకపోతే 50టిఎంసిల నీటి నిలువ పడిపోయే ప్రమాదం ఉందని, సగానికి పైగ దాదాపు 60టిఎంసిల నీటిని గేటు కొట్టుకు పోవడంతో వృథాగా నీటిని వదలాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు

# కొత్త జంటకు రేషన్‌కార్డు

>> చేస్తామని 2020లో వైఎస్సార్సీ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. తర్వాత కొన్నాళ్లకు రెండున్నర గంటల్లోనే సచివాలయాల ద్వారా ఇప్పిస్తామని పేర్కొంది. అయితే కార్డుల సంఖ్య పెరిగితే రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడుతుందనే ఉద్దేశంతో వైఎస్సార్సీ సర్కారు గత ఐదేళ్లలో కొత్త కార్డులకు కోత పెట్టింది. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 1,47,33,044 రేషన్ కార్డులు ఉన్నాయి. 2024 ఆగస్టుకి వాటి సంఖ్య 1,48,43,671కి చేరింది. అంటే గత ఐదేళ్లలో పెరిగిన కార్డులు 1.10 లక్షలు మాత్రమే.

పెళ్లైన వారికి కొత్తగా కార్డులు ఇవ్వాలంటే అప్పటికే వారి కుటుంబానికి ఉన్న రేషన్ కార్డుల నుంచి పేర్లు తొలగించాల్సి ఉంటుంది. దీనికి ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఫలితంగా కొత్తగా పెళ్లైన వారికి కార్డులు అందలేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు వివాహ నమోదు పత్రం ఆధారంగా కొత్త జంటకు రేషన్ కార్డు జారీ చేయాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది.



డ్యాంవద్ద పరిశీలన చేస్తున్న కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

# 'గేటు'పై సిఎం చంద్రబాబు ఆరా

**విజయవాడ.ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటకలో తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకు పోవడంపై సిఎం చంద్రబాబు ఆరా తీశారు.డ్యామ్ కొట్టుకుని పోయినందున నీరు దిగువకు ఉవ్వెత్తున ఉరికి వస్తుంది.దీంతో ఎపిలోని ఉమ్మడి కర్నూలు జిల్లా లోతట్టు ప్రాంతాల పొలాలకు ముంపు ప్రమాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నేడు సిఎం చంద్రబాబు నాయుడుతో వర్చువల్‌గా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయిప్రసాద్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సిఎం ఆదేశించారు. నిర్వహణలో లేని పాత గేటు కొట్టుకుపోయిందని సిఎంకు సాయిప్రసాద్ తెలిపారు. తక్షణం ప్రాజెక్టు వద్దకు డిజైన్ టీమ్‌ను పంపాలను సిఎం సూచించారు. జలాశయంలో 6 మీటర్ల ఎత్తు వరకు నీరు ఉందని అధికారులు సిఎం చంద్రబాబుకు వివరించారు. స్టాప్‌లాక్ అరేంజ్‌మెంట్ ద్వారా నీరు వృథాకాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు తుంగభద్ర డ్యామ్ అధికారులతో మాట్లాడాలని మంత్రి పయ్యావుల కేశవ్‌ను చంద్రబాబు ఆదేశించారు.

# మొదలైన మరమ్మతు పనులు

## ప్రజలకు ఆందోళన వద్దు, గేటు పునరుద్ధరణ యత్నాలు: మంత్రి పయ్యావుల



**ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త:** సాధ్యమైనంత త్వరలోనే తుంగ భద్ర జలాశయం గేటును పునరుద్ధరిం చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకో వాలని సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం న్యూఢిల్లీ నుంచి తుంగభద్ర డ్యామ్‌గేట్ కొట్టుకుపోయిన విషయం, ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలపై ఏవీను విడుదల చేశారు. ఈ సందర్బంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కార్ణటక లోని హోస్పేట్‌వద్ద ఉన్న తుంగభ ద్ర జలాశయం గేటు కొట్టుకు పోయిన విషయం తెల్లవారు జామున తెలిసిన వెంటనే రాష్ట్ర ఉన్నతాధికారు లను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత తుంగభద్ర జలాశయం అధికారులతో మాట్లాడి ఏం జరిగింది అనేది తెలుసుకున్నా మన్నారు. తెల్లవారు జామున జలాశయం గేటు కొట్టుకుపోవడం, దాని నుంచి పెద్ద ఎత్తున నీరు వృథాగా నదిలోకి పోవడం జరుగుతోందన్నారు. అనంతపురం, కర్నూల్ జిల్లాలకు తుంగభద్ర జలాశయం గుండెకాయలాంటిదని ఈ జలాశయంను నమ్ముకొని లక్షలాది మంది రైతులు వివిధ పంటలు వేసిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత త్వరలోనే జలాశయం గేటును పునరుద్ధరించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశించడం జరిగిందన్నారు. తుంగ భద్ర జలాశయం పురాతనమైనది కావడంతో అక్కడ స్టాప్ లాగ్ గేట్ అలైన్‌మెంట్ డిజైన్ లేకపోవడం మనకు నష్టంకలిగించే అ ంశమని మంత్రి పయ్యావుల అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులు వచ్చి గేట్లు కొట్టుకుపోయినపుడు ప్రత్యామ్నా యంగా ఇంకొక గేటును దించుకునే అవకాశం కొత్తగా వచ్చే జలాశయాల్లో డిజైన్ చేస్తున్నారని అలాంటి అవకాశం తుంగభద్ర జలాశయంలో లేకపోవడంవల్ల నీరు వృథాగా పోతోందన్నారు. తుంగభద్ర జలాశయం బోర్డు అధికారులు దీనిని చేపట్టాల్సి ఉందని వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. దానిప్రకారం ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యా యని తప్పకుండా ఎన్ని మార్గాలున్నాయో అన్నిమార్గాలను అన్వేషించి ప్రభుత్వం జలాశయంనుంచి నీటివృధా కాకుండా ఆపేప్రయత్నంచేస్తుందన్నారు. ఎవరూ ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ప్రభుత్వం జలాశయం గేటును పునరుద్ధరించే పనిలో ఉందని మంత్రి పయ్యావుల భరోసా ఇచ్చారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 870906
2nd Prize Rs.7000/- 50389
3rd Prize Rs.3500/-
03548 20801 25327 40347 41995
44859 51608 57936 62894 93076
4th Prize Rs.200/-
0466 1040 2720 2742 4442
5180 6744 7116 8733 9625
5th Prize Rs.100/-
0903 2126 3521 3562 3738
5785 6438 6673 7963 8731
6th Prize Rs.50/-
0007 1354 2769 4237 6084 7643
0242 1479 2853 4308 6097 7647
0281 1485 2902 4350 6294 7795
0379 1634 2916 4609 6445 8140
0499 1637 2959 4623 6518 8268
0502 1696 2975 4659 6536 8354
0563 1732 3233 4718 6590 8374
0567 1822 3264 4947 6609 8463
0593 2006 3366 5056 6672 8540
0605 2011 3429 5140 6833 8592
0792 2031 3610 5227 6949 8734
0795 2175 3642 5405 7048 8976
0812 2374 3669 5449 7321 9261
1147 2445 3889 5594 7344 9594
1214 2462 3920 5891 7358 9904
1232 2610 3933 5949 7363
1249 2752 4074 5965 7403

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 319807
2nd Prize Rs.7000/- 47174
3rd Prize Rs.3500/-
01325 12820 48643 50741 61203
61391 67097 70236 72725 83722
4th Prize Rs.200/-
1008 3250 4163 4230 4763
5829 5941 7196 7839 9901
5th Prize Rs.100/-
1202 1309 1313 1864 2729
3493 3922 6857 8804 9169
6th Prize Rs.50/-
0076 2335 3859 4950 6741 8595
0287 2370 3901 5204 6811 8657
0529 2386 3925 5277 6814 8712
0777 2446 4003 5291 7268 8790
0896 2561 4034 5358 7282 8891
0898 2712 4113 5387 7313 8894
0916 2881 4221 5407 7498 8959
0959 2922 4226 5606 7550 9080
1181 2956 4266 5909 7566 9206
1269 2960 4365 5934 7573 9208
1542 2963 4374 5986 7786 9233
1676 3045 4403 6002 7834 9698
1737 3200 4571 6021 7889 9699
2052 3236 4775 6260 7947 9731
2077 3501 4783 6477 8038 9873
2093 3576 4815 6508 8556
2162 3765 4937 6561 8590

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 596620
2nd Prize Rs.7000/- 08798
3rd Prize Rs.3500/-
01166 02716 16463 18013 37847
43236 77229 88900 89532 91980
4th Prize Rs.200/-
2960 3168 4147 4692 4988
6091 6112 6525 7287 7301
5th Prize Rs.100/-
0536 2823 4274 4343 6878
7691 8065 8195 8952 9046

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 784451
2nd Prize Rs.7000/- 63643
3rd Prize Rs.3500/-
10488 17587 25049 33092 42970
58232 75511 82676 84217 97371
4th Prize Rs.200/-
0030 2096 3082 3624 4933
5196 5434 5485 7537 9361
5th Prize Rs.100/-
0636 1039 2439 4708 5268
5566 5608 6551 7068 8326
6th Prize Rs.50/-
0136 2143 3746 5144 6606 8644
0314 2205 3888 5232 6625 8828
0565 2206 4048 5287 6847 8830
0569 2311 4058 5324 7031 9040
0776 2452 4077 5595 7162 9130
1071 2517 4090 5643 7189 9138
1162 2544 4390 5772 7274 9208
1351 2747 4394 5867 7380 9264
1372 2835 4410 5876 7388 9344
1378 2858 4652 5946 7409 9355
1520 2912 4774 6024 7455 9396
1563 2913 4853 6031 7514 9791
1724 2931 4855 6112 7558 9894
1734 3182 4883 6412 7739 9917
1736 3299 4942 6493 7913 9988
1887 3374 5061 6513 8208
2020 3406 5099 6545 8546

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 869944
2nd Prize Rs.7000/- 25440
3rd Prize Rs.3500/-
09110 15552 41607 50444 57765
59299 61584 82822 84704 85854
4th Prize Rs.200/-
0717 1235 2010 2211 3814
3825 5755 6385 6563 9286
5th Prize Rs.100/-
1370 1442 2371 2472 3913
6635 6716 6966 9570 9688
6th Prize Rs.50/-
0037 1949 3539 5310 6899 8556
0089 1954 3585 5433 7030 8846
0152 1960 4006 5526 7063 8890
0226 2004 4058 5675 7174 9005
0408 2234 4075 5785 7253 9033
0427 2256 4411 5836 7256 9146
0463 2290 4639 6008 7529 9153
0767 2407 4663 6085 7580 9242
0899 2575 4673 6167 7796 9324
0903 2604 4728 6368 7923 9327
1085 2719 4893 6406 7946 9366
1263 2752 4928 6602 8028 9673
1354 2856 5006 6603 8126 9792
1641 3080 5051 6628 8185 9836
1823 3129 5134 6774 8275 9844
1882 3345 5141 6806 8329
1927 3499 5166 6816 8355

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 985183
2nd Prize Rs.7000/- 24619
3rd Prize Rs.3500/-
12935 15489 18649 18882 38234
60498 83469 85590 90269 97831
4th Prize Rs.200/-
0832 0986 2189 3233 4419
4855 5691 5961 6590 8253
5th Prize Rs.100/-
0891 1779 1984 2352 3452
5249 7066 7881 8684 9279

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 147607
2nd Prize Rs.7000/- 54899
3rd Prize Rs.3500/-
04188 19407 37169 43332 44626
64850 72484 86190 88912 94769
4th Prize Rs.200/-
0254 0401 1016 3250 6970
6988 8396 8433 8584 9833
5th Prize Rs.100/-
0547 0713 2841 5335 5610
6359 7353 7708 7832 9706
6th Prize Rs.50/-
0046 2022 3612 5501 6747 8173
0056 2104 3637 5528 6760 8198
0135 2353 3908 5576 6808 8281
0160 2385 3978 5604 6832 8555
0425 2506 3987 5616 6853 8653
0628 2628 4012 5644 6866 8738
0690 2788 4066 5854 6871 9151
0752 2846 4243 5933 7077 9387
0810 2860 4364 5977 7102 9432
1059 2903 4465 6102 7308 9502
1114 2936 4479 6394 7445 9725
1219 3032 4593 6487 7669 9762
1392 3037 4612 6488 7726 9776
1413 3322 4862 6527 7921 9940
1420 3335 5298 6613 7924 9994
1448 3353 5369 6662 7993
1961 3411 5414 6685 8065

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 657696
2nd Prize Rs.7000/- 68921
3rd Prize Rs.3500/-
13529 13969 35592 46541 57442
57824 79576 79866 81840 92724
4th Prize Rs.200/-
0285 0416 0488 4271 4563
4859 5264 5474 5771 9151
5th Prize Rs.100/-
0820 2201 2532 2839 4539
4542 5127 5495 6413 8541
6th Prize Rs.50/-
0006 1224 2666 4566 6452 7855
0126 1238 2964 4581 6467 8077
0442 1340 2988 4653 6473 8078
0649 1495 3068 4810 6525 8132
0656 1518 3159 4845 6559 8225
0756 1563 3295 4878 6858 8230
0761 1655 3374 4957 6890 8342
0826 1892 3414 5005 6952 8642
0884 1978 3469 5043 6972 8680
0932 2018 3476 5071 7001 8765
0960 2088 3577 5275 7148 8893
0996 2099 3656 5339 7210 9102
1030 2148 3770 5461 7360 9119
1052 2310 4066 5569 7421 9586
1139 2490 4078 5815 7514 9607
1184 2496 4286 5961 7767
1220 2590 4377 6440 7798


6th Prize Rs.50/-
0077 1490 2988 4758 6919 8706
0096 1644 3115 4826 6989 8916
0165 1748 3404 4915 6996 8963
0183 1793 3445 4939 7049 8969
0356 2031 3778 5041 7099 9040
0477 2256 3811 5143 7243 9288
0545 2280 3980 5623 7458 9359
0564 2295 4075 5652 7521 9467
0601 2465 4125 5910 7970 9509
0909 2534 4156 5916 8120 9547
0918 2545 4234 6153 8219 9604
0954 2637 4336 6230 8312 9631
0972 2663 4389 6339 8426 9782
1263 2698 4494 6643 8458 9882
1327 2771 4504 6737 8467 9926
1424 2834 4562 6778 8692
1435 2970 4586 6914 8705

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 285365
2nd Prize Rs.7000/- 52632
3rd Prize Rs.3500/-
03043 03795 19829 19915 21101
63109 71648 86284 93088 97445
4th Prize Rs.200/-
0082 2955 3613 3637 3909
5616 6162 7912 8753 9827
5th Prize Rs.100/-
0190 0361 0438 0988 1553
1948 4382 4706 6773 9748
6th Prize Rs.50/-
0270 2178 4302 6351 7546 9323
0426 2265 4568 6523 7600 9352
0500 2465 4605 6528 7686 9410
0924 2480 4619 6547 7695 9449
1069 2696 4713 6584 7859 9457
1096 2907 4722 6631 7881 9477
1099 2915 4823 6672 7893 9482
1189 3168 4954 6703 8041 9604
1312 3253 5005 6810 8341 9619
1556 3254 5125 7073 8377 9621
1561 3308 5307 7116 8465 9855
1582 3454 5355 7189 8917 9865
1661 3535 5603 7204 9014 9874
1819 3605 5767 7284 9053 9949
1931 3801 6012 7305 9126 9975
1938 3968 6230 7385 9226
1976 4052 6285 7483 9281

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 745815
2nd Prize Rs.7000/- 34224
3rd Prize Rs.3500/-
12498 23117 23479 34711 45373
56633 67124 78700 89232 91719
4th Prize Rs.200/-
0553 2325 2883 5208 5972
7170 8018 8242 8265 9657
5th Prize Rs.100/-
0108 0321 0656 1611 2435
3754 3788 5093 5442 9359
6th Prize Rs.50/-
0054 2353 4107 6319 7667 9044
0131 2391 4109 6350 7712 9099
0280 2553 4244 6404 7740 9139
0305 2593 4322 6481 7835 9301
0588 2613 4563 6562 7841 9338
0724 2690 4595 6622 8100 9384
0875 2717 4601 6844 8103 9415
0880 2953 5036 6907 8157 9457
1057 2962 5390 7066 8287 9541
1164 3017 5531 7080 8313 9579
1222 3197 5607 7199 8352 9607
1419 3244 5644 7263 8371 9699
1555 3408 5717 7394 8444 9725
1595 3421 5866 7502 8676 9733
1902 3530 5919 7538 8690 9809
2085 4091 5924 7638 8956
2126 4106 6200 7666 9011

6th Prize Rs.50/-
0017 1669 3090 5276 7120 8631
0098 1709 3141 5594 7249 8651
0114 1774 3193 5617 7280 8664
0202 1840 3375 5896 7290 8793
0210 1885 3784 6021 7305 8904
0220 2165 3824 6111 7387 9011
0239 2206 4009 6145 7784 9335
0286 2211 4261 6161 7816 9470
0317 2339 4278 6257 7953 9528
0359 2442 4375 6267 7993 9545
0668 2533 4490 6351 8333 9694
0669 2582 4564 6579 8355 9732
1085 2630 4574 6632 8384 9787
1358 2632 4609 6758 8466 9961
1444 2700 4746 6903 8482 9987
1493 2989 5197 7037 8602
1641 3030 5205 7102 8606

# ప్రపంచబ్యాంక్ అధికారులతో డి.సిఎం పవన్ భేటీ



ప్రపంచ బ్యాంక్ అధికారులతో భేటీ అయిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, సీనియర్ సర్యావరణ శాస్త్ర వేత్తలు అవనీష్ కాంత్, పి.సిద్ధార్థలతో సమావేశమై రాష్ట్రంలో సముద్ర వనరుల సమర్థవినియోగం, బ్లూ ఎకానమీ ప్రాజెక్ట్ అమలు అంశంపై చర్చించారు. ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఈ ప్రాజెక్టు అమలుకు వరల్డ్ బ్యాంక్ అందిస్తున్న ఆర్థిక, సాంకేతిక సహాయాలను బ్యాంకు ప్రతినిధులు ఉపముఖ్య మంత్రికి వివరించారు. అదే తరహాలో ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు అనుకూలతలను ఆయన వారికి వివరించి వరల్డ్ బ్యాంకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.తాము ఇందుకు అవసరమై పూర్తి సహకారం అందిస్తామని డిప్యూటీ సిఎం పవన్ వివరించారు. తాము అన్నిరంగాల్లో రాష్ట్రాభ్యున్న తికి సిఎం చంద్రబాబు నేతృత్వంలో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు.

ఇందుకు ప్రపంచ బ్యాంకు సహకరించాలని కోరారు.రాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థలో మౌలిక మార్పులు గురించి పవన్ వారికి వివరించారు. ఇందుకు వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.ఈ సమాలోచన కార్యక్రమంలో నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రిసెర్చ్ సంస్థ డైరక్టర్ డా.ఎం.వి. రమణమూర్తి శాస్త్రవేత్త అల్లూరి సత్యకిరణ్ రాజు, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పాల్గొన్నారు.

# 6 నెలల ముందే 'భోగాపురం' రెడీ

>> తుందని చెప్పారు. ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు ఈ విమానాశ్రయ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారని చెబుతూ ఉత్తరాంధ్రలో కూటమికి అఖండ మెజారిటీ ఇచ్చిన ఈ ప్రాంత ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అందుకే వీలైనంత వేగంగా భోగాపురం విమానాశ్రయాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల కోసం డిమాండ్ పెరుగుతోందని, ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన ఆర్సీఎస్ ఉడాన్ స్కీమ్ విమానయాన రంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతోందని రామ్మోహన్ పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా మూలపేట దగదర్తి, నాగార్జునసాగర్, కుప్పం వద్ద కూడా విమానాశ్రయ నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. అదేవిధంగా అనంతపురం, ఒంగోలులో కూడా విమానాశ్రయం నిర్మించాలని ఆ ప్రాంతవాసులు అడుగుతున్నట్లు తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి రామ్మోహన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జోన్ ఏర్పాటుకు కావాల్సిన భూమిని గత ప్రభుత్వం అప్పగించలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైల్వే జోన్ ఏర్పాటు అంశాన్ని వేగవంతం చేశామని అన్నారు.

# ఐదుగురు ఒంగోలు విద్యార్థులు మృతి

>> స్వామివారి దర్శనానంతరం తిరిగి ఆదివారం రాత్రి చెన్నై బయలుదేరారు. తిరువళ్లూరు జిల్లా కనకమ్మసత్రం సమీపంలోకి రాగానే ఎదురుగా వేగంగా వచ్చిన లారీ వీరు ప్రయాణిస్తున్న వాహానాన్ని ఢీకొట్టింది. దీనితోప్రమాద తీవ్రతకు కారు నుజునుజ్జయింది. కారులోఉన్న నితీష్‌వర్మ (21) చేతన్ (22), రామ్‌కుమార్ (21)యుగేష్(23), నితీష్(22)లు ప్రమాద స్థలంలోనే మృతిచెందారు. చైతన్య, విష్ణుకు గాయాలయ్యాయి.కారులో చిక్కుకు పోయిన మృతదేహాలను పోలీసులు అతికష్టం మీదబయటకు తీసి శవపరీక్షకు తరలించారు.

## వారం - వర్జ్యం

తేది : 12-08-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
సప్తమి ఉ.7.55,
స్వాతి ఉ.8.32,
వర్జ్యం మ.2.39-4.24,
దు.మ.12.47-1.38, 2) మ.3.20-4.11,
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.4.50-5.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**వృషభం :** మీ మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకొని ముఖ్యమైన వ్యవహారాలలో విజయంసాధిస్తారు.

**మిథునం:** పారిశ్రామిక, వైద్య - విద్య రంగాలలోనివారికి అనుకూలంగా వుండును. వాహనయోగం.

**కర్కాటకం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**సింహం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కన్య :** మిత్రులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**తుల :** అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఇంటాబయటా అనుకూలం.

**వృశ్చికం:** ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి. ఆర్థికంగా బలం చేకూరుతుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన కార్యక్రమములు సకాలంలో పూర్తిచేస్తారు. వివాహయత్నాలు సాగిస్తారు.

**మకరం:** సంతానం నూతన విద్యా - ఉద్యోగావకాశాలు పొందుతారు. నూతన వస్తులాభాలు.

**కుంభం:** వృత్తి - వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పొందుతారు.

**మీనం :** పట్టింది బంగారంగా వుంటుంది. భూ, గృహ యోగాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-8Pg3exHMNWJQE.qxd:12-8Pg3exHMNWJQE.qxd 1/1/02 6:24 AM Page 1



# అక్టోబర్‌లో బ్రహ్మోత్సవాలకు ఆర్టీసి నూతన విద్యుత్ బస్సులు



**ప్రణాళికలు సిద్ధంచేసిన పిటిసి**

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి ఏడాదికోసారి జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ప్రజా రవాణా సంస్థ(పూర్వపు ఆర్టీసి,ప్రస్తుతం పిటిసి)నూతన బస్సులు తిరుమల-తిరుపతి ఘాట్‌రోడ్లపై ప్రవేశపెట్టడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని గత ఐదేళ్ళలో రాష్ట్రప్రభుత్వం విస్మరించిందని, రెండేళ్ళ క్రిందట ఆర్టీసి యాజమాన్యం మొక్కు బడిగా విద్యుత్‌తో నడిచే బస్సులను పది మాత్రమే తొలివిడతగా ప్రవేశపెట్టింది. ఇదే విష యాన్ని ఆర్టీసి ఉద్యోగులు కూడా ఘంటాపథంగా చెబుతున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం,ప్రభుత్వం 1,400వరకు నూతనంగా విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులను ప్రజలకోసం ప్రవేశపెట్టనుందనేది ఆర్టీసి వర్గాల సమాచారం. ఇప్పటికే రాష్ట్ర రవాణామంత్రి రాంప్రసాద్‌రెడ్డి అమరావతిలో కొత్త బస్సులను ప్రారంభించారు. ఇందులో రానున్న అక్టోబర్‌లో తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు 50వరకు నూతన విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులు తిరుపతి జిల్లాకు రానున్నాయనేది సమాచారం. ఈ బస్సులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుమల పర్యటన రోజు లాంఛనంగా ప్రారంభించేందుకు తిరుపతి జిల్లా ఆర్టీసి అధికారులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే బ్రహ్మోత్సవాలనాటికి తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌రోడ్డులో కొత్త బస్సులు తీసుకురావాలనేది నిర్ణయం. ప్రస్తుతం 70వరకు తిరుమల ఘాట్‌రోడ్డులో తిరుపతి, అలిపిరి, మంగళం డిపోలకు చెందిన విద్యుత్ ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయి. ప్రతిరోజూ యాత్రికులను సురక్షితంగా తిరుమలకు తీసుకువచ్చి తిరిగి తిరుపతికి చేరవేస్తున్నాయి. ఈ బస్సులు యాత్రికులకు మరింతగా సేవలందిస్తుండటంతో పూర్తిస్థాయిలో ఘాట్‌లో పర్యావరణహిత బస్సులు నడపాలనేది అటు టిటిడి ఇటు ఆర్టీసి అధికారుల ఉద్దేశ్యం. తిరుమలకు నడుపుతున్న ఆర్టీసి డీజిల్ బస్సుల ఛార్జీ 90 రూపాయలుకాగా విద్యుత్‌తో నడిచే బస్సుల్లో 110 రూపాయలుగా వసూలు చేస్తున్నారు. ఛార్జీల్లో తేడాను కూడా యాత్రికులు పెద్దగా పట్టించుకోవడంలేదు.

**తిరుమలకు విద్యుత్‌తో నడిచే బస్సులే** శేషాచలం కొండల్లోని తిరుమలపుణ్యక్షేత్రంపై పర్యావరణాన్ని కాపాడేందుకు టిటిడి కూడా విద్యుత్‌తో నడిచే వాహనాల వినియోగంపై దృష్టిసారించింది. ఇప్పటికే దాదాపు టిటిడిలో విభాగాధిపతులు పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలను వినియోగిస్తున్నారు. దీనివల్ల ఘాట్‌లో కాలుష్యం శాతం పూర్తిగా తగ్గింది. డీజిల్ కంటే విద్యుత్ బస్సుల నిర్వహణ వ్యయం కూడా తక్కువే. పర్యావరణంకూడా మెరుగైంది. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న లక్షమంది భక్తులను తిరుమలకు చేరవేయడంలో ఆర్టీసి ప్రధానపాత్ర. ఇప్పుడు ఏకంగా విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులు తిరుమలకు తిరుగుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ విద్యుత్ బస్సులు తిరుమల, తిరుపతి, అలిపిరి డిపోలకు పూర్తిస్థాయిలో అవసరమైన మేరకు కేటాయిం చిన, ఆ దిశగా అవసరమైన మౌళిక సదుపాయాలు డిపోల్లో కల్పించే పనులు జరుగుతున్నాయి. తిరుపతి జిల్లాలో ప్రధానంగా ఉన్న కొన్ని ఆర్టీసి డిపోల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా, ట్రాన్స్‌ఫార్మర్స్‌ను కూడా ఏర్పాటవుతున్నాయి. సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధంతోబాటు డీజిల్‌తో నడిచే వాహనాలను క్రమేణా నిషేధించి విద్యుత్‌తో నడిచే వాహనాలను ఘాట్‌లో తిరిగేలా చూడాలని భావిస్తున్నారు.

తిరుపతి రీజియన్‌కు మరో నెలరోజుల్లో 200కుపైగా విద్యుత్ బస్సులు వస్తున్నాయని తెలుస్తోంది.

# మచిలీపట్టణంలో ఆక్వా, మెరైన్ ఫిషింగ్ వర్సిటీ

## మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ.ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్టణంలో ఆక్వా.మెరైన్ ఫిషింగ్ వర్శిటీ ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసామన్నారు.అందుకు సానుకూల స్పందన లభించిందన్నారు.కృష్ణా జిల్లా గిలకలదిండిలో ఫిషింగ్ హార్బర్ పనులను ఆదివారం కేంద్ర పర్యావరణ.మత్స్యశాఖ అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారుల బృందంతో కలిసి పర్యటించిన మంత్రి కొల్లుకు అక్కడి అవసరతలను,రాష్ట్ర ప్రభుత్వం నుంచి లభించే సహకారాన్ని వివరించారు. మడ అడవుల పెంపకానికి సహకరించాని కేంద్ర బృందాన్ని ఆయన కోరారు ఆక్వా,మత్స్య పరిశ్రమ సమస్యలు మంత్రి కొల్లు రవీంద్ర కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్ళారు.అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ సముద్ర తీరంవ వెంబడి జాతీయ రహదారిని నిర్మించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కోరతామన్నారు.చిన్న ఫిప్‌లకు తోడుగా,మత్స్యకారుల సౌకర్యార్థం మదర్ షిప్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని బృందం దృష్టికి తీసుకుని వెళ్ళామన్నారు.సాగమాల పేరుతో సముద్ర తీర ప్రాంతానికి జాతీయ రహదారి నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రిఇ కలిసి వినతిపత్రం ఇస్తామన్నారు.మచిలీపట్టణం- రేపల్లె మార్గాలను కలపాలని రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు.గత ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ అంచనాలు పెంచి లబ్ది పొందారు తప్పించి నిర్మాణాలు ముందుకు సాగలేదన్నారు.విజయవాడలో అంబేద్కర్ విగ్రహంపై దాడులు చేయించే నీచసంస్కృతికి తమ ప్రభుత్వానికి లేదన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద శిలాఫలకం దగ్గర రాజ్యాంగ నిర్మాణ పేరును చిన్న అక్షరాలో రాసారన్నారు.అది సహించలేని అంబేద్కర్ అభిమానులు ఈ చర్యకు పాల్పడ్డారన్నారు.

# సీబీఎస్ఇ విద్యార్థుల సామర్థ్యాల అంచనాకు నేటి నుంచి పరీక్షలు

**విజయవాడ.ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లోని సీబీఎస్ఈ పదోతరగతి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఈ నెల12(సోమవారం)నుంచి ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షల ఆధారంగా విద్యార్థులను సీబీఎస్ఈ పరీక్షలకు అనుమతించడమా? లేదంటే రాష్ట్ర బోర్డు పరీక్షలు నిర్వహించడమా అనేదానిపై పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకుంటుంది.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో పది యాజమాన్యాల్లో వెయ్యి బడులకు గతంలో సీబీఎస్ఈ అనుబంధ గుర్తింపు తీసుకున్నారు. వీటిల్లో చదువుతున్న 82,764 మంది విద్యార్థులు 2025లో సీబీఎస్ఈ పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు. గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన విద్యావిధానం నేపథ్యంలో అప్పుడు ఆరో తరగతిలో ఉన్న విద్యార్దులకు ఆంగ్ల మాధ్యమం అమలులోకి వచ్చింది. దీనిపై పలు విమర్శలు తలెత్తాయి. అప్పటివరకు తెలుగు మాధ్యమంలో చదివిన వీరు ఒక్కసారిగా ఆంగ్ల మాధ్యమంలోకి మారి నందున ఇబ్బందులు పడ్డారనే వాదనలు విన్పించాయి. ఉపాధ్యాయులను సైతం సన్నద్ధం చేయకుండానే హడావుడిగా ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకొచ్చారననే విమర్శలు విన్పించాయి. ఈ క్రమంలో వీరు ఒక్కో ఏడాది చదువుతూ ఇప్పుడు పదోతరగతికి వచ్చారు. గత ప్రభుత్వం 1000 స్కూల్స్‌లో సీబీఎస్ఈ అనుబంధ గుర్తింపు తీసుకుంది. ఇప్పుడు వీరు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు.

ద్విభాష పాఠ్యపుస్తకాలు ఇచ్చినందున ఉపాధ్యాయులు సైతం తెలుగు, ఆంగ్లాన్ని మిళితం చేసి పాఠాలు చెప్పారు. కింది తరగతుల్లో చాలామంది పిల్లలు తెలుగు మాధ్యమంలో పరీక్షలు రాసినా మార్కులు ఇచ్చారు. ద్విభాష పుస్తకాలు ఉన్నం దున ఎక్కువగా తెలుగులోనే బోధన, అభ్యసన, పరీక్షల నిర్వహణ సాగింది. ఇప్పుడు సీబీఎస్ఈ పరీక్షలు పూర్తిగా ఆంగ్లమాధ్యమంలో రాయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఎలా ఉన్నాయి? వీరు సీబీఎస్ఈ పబ్లిక్ పరీక్షలను ఎదుర్కోగలరా? అని అంచనా వేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం పరీక్షలు నిర్వహించనుంది. విద్యార్థులు ట్యాబ్‌ల్లో పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ప్రశ్నపత్రాలను ట్యాబ్‌ల్లో అప్‌లోడ్ చేస్తారు.

ఈ నెలక 12 నుంచి 14 వ తేదీ వరకు ఆ తరువాత 17న ఈ పరీక్షలు ఉంటాయి. ఆం గ్లం గణితం, సామా న్యశాస్త్రం, సాంఘిక శాస్త్రం పరీక్షలు నిర్వహిస్తారు. సీబీఎస్ఈలో ఐదు సబ్జెక్టుల విధానం ఉన్నందున తెలుగును మినహాయించి మిగతా వాటిని నిర్వహిస్తున్నారు. ఒక్కో సబ్జెక్టుకు 50బహుళైచ్ఛిక ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో దానికి ఒక్కో మార్కు ఉంటుంది. ఇప్పటివరకు జరిగిన సిలబస్‌పై ఈ ప్రశ్నలు ఉంటాయి.

# నేషనల్ స్పేస్‌డేకి ఇస్రో సిద్ధం



షార్ నుంచి ఇప్పటిదాకా ప్రయోగించిన రాకెట్లు, భవిష్యత్ రాకెట్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఈ నెల 23న జరుగుతున్న నేషనల్ స్పేస్ డే ముగింపు ఉత్సవాలకు ఇస్రో సిద్ధమవుతోంది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన పలుచోట్ల ఈ కార్యక్రమాలు ఇప్పటికే పూర్తి చేశారు. మంగళవారం శ్రీహరికోటలో పెద్దఎత్తున సంబరాలు జరుపుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి వస్తుండటంతో రాజకీయంగాను సందడి మొదలైంది. అయితే ఆయన నేరుగా అమరావతి నుంచి శ్రీహరికోటకు హెలికాప్టర్‌లో చేరుకుంటారని తాజా సమాచారం. ప్రస్తుతం ఉన్న భద్రత జాగ్రత్తలు, రోడ్డు మార్గంలో వస్తే అభిమానుల ఇబ్బందులు గుర్తించి పవన్ నేరుగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిసింది. మంగళవారం ఉదయం ఆయన 9.30 గంటలకు షార్‌కు చేరుకొని మధ్యాహ్నం 4 గంటల దాకా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ముఖ్యంగా అంతరిక్ష పరిశోధన కేంద్రాలను సందర్శిస్తారు. అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రసంగించడం, బహుమతి ప్రదానం చేస్తారు. షార్‌లోని ముఖ్యమైన అతిథులకు కేటాయించే నక్షత్ర అతిథి గృహంలో పవన్ కల్యాణ్ ఉండి కొద్దిసేపు శాస్త్రవేత్తలతో మాట్లాడతారని తెలిసింది. కూటమి నేతలు కూడా ఆయన్ను అక్కడే కలుసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ షార్ అధికారులకు పవన్ కల్యాణ్ పర్యటన ఏర్పాట్ల మీద మాట్లాడి వచ్చారు. ఇదిలావుంటే శ్రీహరికోటలో ఇప్పటిదాకా జరిగిన వివిధ రాకెట్ల ప్రయో గాల గురించి ఇస్రో ఒక వీడియో విడుదల చేసింది. సౌండింగ్ రాకెట్ల నుంచి త్వరలో జరగనున్న గగన్‌యాన్ ప్రయోగం దాకా వివిధ రూపాల్లో నిర్మించిన రాకెట్లు, అవి మోసుకెళ్లిన ఉపగ్రహాలను క్లుప్తంగా తెలియజేస్తూ ఎగురుతున్న రాకెట్లతో తయారు చేసిన ఈ వీడియో పలువురిని ఆకట్టు కుంటోంది.

# ఇ-పంటలో నమోదైతే ఉచిత పంటల బీమా

**విజయవాడ.ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుత ఖరీఫ్ వరకు ఈ పంటలో నమోదైన పంటలన్నింటికీ ప్రభుత్వమే ఉచిత పంటల బీమా కల్పించనుంది. వచ్చే రబీ నుంచి 2019 ముందున్న విధానమే అంటే ఎంపిక చేసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా అమలవుతుంది. ఈ మేరకు మంత్రివర్త ఉపసంఘం సిఫారసు చేసింది.

పంటల బీమా అమలుపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ,ఆర్థిక, పౌరసరఫరాల శాఖల మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిందిజ. ఖరీఫ్ సాగు మొదలైంది. మళ్లీ పంటల బీమా అమలుకు టెండర్లు పిలిచి ప్రక్రియ పూర్తి చేసే సరికి జాప్యం జరిగే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

దీంతో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సీఎం నిర్ణయించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చే నాటికే పంటల బీమా అమలుకు వ్యవసాయశాఖ టెండర్లు పిలిచింది. 2024-25, 2025-26 సంవత్సరాల్లో ఖరీఫ్, రబీకి సంబందించి సంస్థలను ఎంపిక చేసింది. అయితే వైకాపా ప్రభుత్వం అమలు చేసిన ఉచిత పంటల బీమా పథకంతో రైతులకు ఒరిగిందేమీ లేదు. పంటలు దెబ్బతిన్నా పరిహారం దక్కలేదు.

వ్యవసాయశాఖ సమీక్షలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో 2019 కి ముందున్న పంటల బీమా పథకాన్నే అమలు చేస్తామని స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ముగిసిందని అధికారులు ఆయనకు వివ రించారు. వేరుశనగ, తదితర పంటలకు ఖరీఫ్‌లో బీమా చేసే గడువు కూడా దగ్గరపడిన నేపథ్యంలో కొత్తగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడానికి సరిపడా సమయం లేదు. అన్ని అంశాలూ పరిశీలించిన మీదట ఈ పంటలో నమోదు చేసుకున్న వారందరికీ ఈ ఖరీఫ్‌లో ఉచిత పంటల బీమా అమలు చేయా లని నిర్ణయించారు. రబీలో మాత్రం ఇది అమల్లో ఉండదు. రైతులు తమ వాటా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## 16న శ్రీవారి పాదాలకు ఛత్రస్థాపనం



**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠం నుండి శ్రీమహావిష్ణువు కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా శేషాచలంకొండలపై అడుగుపెట్టిన తొలిరోజుల్లో నారాయణగిరిపై తోలిపాదం మోపాడని ఆధారం. దీన్ని తిరుమల తిరుపతి దేవస్థానమ్ ప్రతి ఏటా ఆనవాయితీగా నారాయణగిరి పాదాలకు ఛత్రస్థాపం చేస్తుంది. ఈనెల 16వతేదీ శుక్రవారం శ్రీవారి పాదాలకు తిరుమల ఆలయ అర్చకులు బంగారుబావి నుండి తీసుకెళ్ళిన తీర్థంతో పాదాలకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్టిస్తారు. పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. నైవేద్యం సమర్పిస్తారు. వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించి, గొడుగును అమర్చుతారు.


## రెండు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలి



**తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి**

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన భట్టి విక్రమార్క ఆదివారం వేకువజామున స్వామివారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సత్ఫలితాల దిశగా దర్శన టిక్కెట్లకు 'పేలింక్ ఎస్ఎంఎస్' చెల్లింపులు





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం సేవలను సామాన్య భక్తులకు కూడా మరింతగా సులభతరం చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానమ్ అమలుచేస్తున్న సాంకేతిక అంశాలు సత్ఫలితాలనిస్తోంది. ప్రస్తుతం ఆఫ్‌లైన్‌లో ప్రజాప్రతినిధులు, రాజ్యాంగహోదాలో ఉన్న ప్రముఖుల సిఫార్సులేఖల క్రింద జారీచేస్తున్న దర్శన టిక్కెట్లు కొనుగోలుకు నగదు చెల్లింపులు డిజిటల్ పేమెంట్స్ చేయడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల పారదర్శకతేగాక భక్తులు ఉన్నచోటు నుండి సులభంగా తమ దర్శన టిక్కెట్లు పొందే వెసలుబాటు కలిగింది. అలాగే ఆఫ్‌లైన్ లక్కీడిప్ విధానంలో సేవాటిక్కెట్ పొందిన భక్తులు ఇకపై ఆన్‌లైన్‌లో "పేలింక్"ఎస్ఎంఎస్ ద్వారా నగదు చెల్లించే సదుపాయాన్ని టిటిడి అందుబాటులోకి తెచ్చింది. లక్కీడిప్‌లో ప్రతిరోజూ ఆయా రోజులకు సంబంధించి కేటాయించే సేవా టిక్కెట్లను పొందిన భక్తులు అదేరోజు రాత్రి 8గంటల లోపు సిఆర్ఒ వద్ద కౌంటర్‌లోనే నగదు చెల్లించి టిక్కెట్ పొందాల్సి ఉంది. దీనివల్ల అదృష్టం కొద్దీ సేవా టిక్కెట్ పొందిన భక్తులు సకాలంలో టిక్కెట్ తీసుకోకపోతే రద్దవుతున్న సందర్భాలు ఉన్నాయి. ఈ విషయంపై పలువురు సామాన్యభక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సూచనలను పరిగణనలోనికి తీసుకున్న టిటిడి అధికారులు నూతన సేవలు అందుబాటులో ఉంచింది. తిరుమలలోని సిఆర్ఒ కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో ప్రతిరోజూ సుప్రభాతం, కల్యాణోత్సవం, సహస్రదీపాలంకారసేవ,డోలోత్సవం సేవలకు పరిమితంగా ఆయా రోజుల్లో లభ్యతను బట్టి టిక్కెట్లు విడుదల చేస్తారు. ఇక వారాంతపు సేవలైన మంగళవారం అష్టదళపాదపద్మారాధన, గురువారం తిరుప్పావడ, శుక్రవారం అభిషేకం, మేల్‌ఛాట్ వస్త్రం సేవా టిక్కెట్లు కూడా 2,3వరకు అందుబాటులో ఉంటాయి. ఇలా ఈ టిక్కెట్లు పొందేందుకు భక్తులు ఉదయం 9గంటల నుంచే సిఆర్ఒ ప్రాంగణంలో కౌంటర్ వద్ద బారులుతీరి నిలబడుతారు. ప్రతిరోజూ సాయంత్రం 6.30గంటల తరువాత భక్తులకు వారివారి సెల్‌ఫోన్‌లకు టిక్కెట్లు జారీఅయితే టిటిడి ఐటి విభాగం సమాచారం పంపుతుంది. దాని ఆధారంగా టిక్కెట్ ధర చెల్లింపులు చేసి ఉన్నచోటునుండి టిక్కెట్ పొంది మరుసటిరోజు సేవకు హాజరయ్యే వెసలుబాటు కలిగింది. ప్రస్తుతం ఎంబిసి 34 కౌంటర్ వద్ద పలువురు సిఫార్సు లేఖలపై విచక్షణ కోటాలో కేటాయించే రోజువారీ ఆర్జితసేవా టిక్కెట్లు, విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లుకు కూడా ఈ విధానం అమలవుతోంది.

## సెప్టెంబర్ 7 నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు

**కాణిపాకం, ఆగస్టు 11 ప్రభాతవార్త:** సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో సెప్టెంబర్ 7 నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా సెప్టెంబర్ 7న వినాయకచవితి, 8న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు 16న జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తాయి. అలాగే 17న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు 27న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు 7న వినాయక చవితి, 8న ధ్వజారోహణం, హంసవాహనసేవ, 9న బంగారు నెమలివాహన సేవ, 10న మూషికవాహన సేవ, 11న బంగారు చిన్నశేషవాహనం, బంగారు పెద్ద శేషవాహనసేవ, 12న చిలుక వాహనం (పగలు), వృషభవాహనసేవ (రాత్రి), 13న గజవాహన(ఏనుగు)సేవ, 14న రథోత్సవం, 15న బిక్షాండి, తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 16న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవ జరుగనుంది. అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 17న అధికార నందివాహనసేవ, 18న రావణ బ్రహ్మ వాహనసేవ, 19న యాళివాహనసేవ, 20న విమానోత్సవం, 21న పుష్పపల్లకిసేవ, 22న కామధేనువాహనం, 23న సూర్యప్రభ వాహనసేవ, 24న చంద్రప్రభ వాహనసేవ, 25న కల్పవృక్ష వాహనసేవ, 26న పూలంగిసేవ, 27న తెప్పోత్సవం జరుగనుంది. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఆదివారం ఉభయదారుల సమావేశం నిర్వహించి ఏర్పాట్లుపై చర్చించారు.

## సేవల సమాచారం నిల్: ఆలయంలో భక్తుల వివాదం

**జవాబుదారీతనం లేని అధికారులు**




**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ పాలన రోజు రోజుకు అస్తవ్యస్తంగా మారింది. జవాబుదారి తనం లేని అధికారులతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం సాయంత్రం టిక్కెట్లు జారి చేసే కౌంటర్ వద్ద కొందరు భక్తులు కౌంటర్‌లో పని చేసే ఉద్యోగితో ఘర్షణ పడ్డారు..గతంలో బిక్షాల గాలిగొపురం నుంచి పరిపాలన సాగేది.కానీ పరిపాలనా సౌలభ్యం కోసం పరిపాలన అంతా దక్షిణం వైపుకు తరలించారు. పరిపాలనా భవనం అధికారులందరూ ఆ వైపే ఉన్నా భక్తుల సమస్యల గురించి పట్టించుకునే దిక్కులేదు.తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలో సమాచారం కూడా ఇక్కడి అలయంలో లేకపోవటం గమనించదగ్గ విషయం.ఇఒకు ఫిర్యాదు చేద్దామంటే ఆయన నెంబర్‌లో సిసి తీస్తున్నారు.ఇక్కడకు వచ్చే భక్తుల బాధలు ఇన్ని అన్ని కాదు.ఒక సారి వచ్చిన వారు మరోసారి రాకూడదు స్వామి అన్నట్లు మారుతుంది. ఆలయాధికారులు రాహుకేతుదోష నివారణ పూజలు అందులో ఆదాయాలపై తప్ప భక్తుల మనోభావాలు, వారి అభిప్రాయాలకు గుర్తింపు ఇవ్వటం లేదు.

**ధరల సమాచారం లేక ఘర్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శని,ఆది,సోమవారాల్లో రద్దీగా ఉంటుంది.అయితే అధిక శాతం భక్తులు దక్షిణ గోపురం నుంచే ప్రవేశిస్తారు కాబట్టి 14 సేవలకు సంబంధించి టిక్కెట్లు ఇక్కడే జారి చేస్తారు. ఈ కౌంటర్ దక్షిణ గోపురం పక్కను ఉంది. ఒక్క రాహు కేతుదోష నివారణ పూజల టిక్కెట్లు మినహా అన్ని ఇక్కడే జారి చేస్తారు.అయితే ఇక్కడ ఏ సేవ ఎన్ని గంటలకు ఏ టిక్కెట్టు ధర ఎంత? అనే సమాచారం లేదు. ఉదయ అభిషేకాలకు ఒక రేటు సాయంత్రం అభిషేకాలకు మరో రేటు ఎందుకు వసూలు చేస్తున్నారంటే వివాద పడుతున్నారు. టిక్కెట్లు కౌంటర్ అనే బోర్డు ఉంది. కానీ అక్కడ ఏ సేవకు టిక్కెట్లు ఎంత? అని సమాచారం లేదు. ఆలయాధికారుల నిర్లక్ష్యం కౌంటర్లో పని చేసే ఉద్యోగికి శాపంగా మారింది.భకక్తులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తల్లడిల్లుతున్నారు.కొన్ని సమయాల్లో జభక్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టిక్కెట్ కౌంటర్ బోర్డు పెట్టినపుడు ఇక్కడ ధరల పట్టిక ఏర్పాటు చేస్తే ఎవరికి సమస్య ఉండేది కాదు కదా? ఆ సమయస్ఫూర్తి కూడా అధికారులకు లేదంటే ఆశ్చర్యమేస్తుంది. వచ్చిన భక్తులకు తమిళం, కన్నడ,మరాఠి భాషలతో పాటు ఆంగ్లంలో పొందుపరిస్తే బాగుండేది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# వర్గీకరణకు వ్యతిరేకంగా కదం తొక్కిన నీలిదళం

## ధర్మ యుద్ధానికి నాంది పలికిన యమలా సుదర్శనం



బస్టాండులో నిరసన తెలుతుపున్న ఎంఎంనాడు నాయకులు

**చౌడేపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు ఆధ్వర్యంలో నీలిదళం పట్టణంలో ర్యాలీ, కళ్యాణ మండపంలో భవిష్యత్తు కార్యచరణను రూపొందించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నలు మూలల నుంచి మాలమహానాడు యోధులు తరలి వచ్చారు. స్థానిక కళ్యాణ మండపంలో ఎంఎంనాడు అధికార ప్రతినిధి మల్లెల మోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం ప్రసంగిస్తూ దేశ ప్రధాని ప్రేరేపిత ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రాల వారీగా సంఘటితమయ్యే చర్యలు చేపడుతున్నామన్నారు. పోరాటాల పోరుగడ్డకు అడ్డాగా వున్న చౌడేపల్లి నుంచి మాలలు చేపట్టిన నిరసనకు " ధర్మయుద్ధం "పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు శాంతియుతంగా తగిన బుద్ధి చెబుతామన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ నెపంతో భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ ప్రక్రియకు స్వస్తి పలకాలని మనువాదులు కుట్రపూరిత చర్యలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ తమకిచ్చిన రిజర్వేషన్ హక్కుకు తూట్లు పొడుస్తూ మోడీషాల ప్రేరేపిత వర్గీకరణ తీర్పును అడ్డుకొంటామని హెచ్చరించారు. అనంతరం భవిష్యత్తు కార్యచరణను నాయకులతో కలసి చర్చించారు. ఎంఎంనాడు రాష్ట్ర నాయకులు అశోక్, గుండా మనోహర్, యమలా చంద్రయ్య, వీరభద్ర, కలికిరి హరి, జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, నియోజకవర్గ బిఎస్‌పి ఇన్‌ఛార్జ్ వసంతపల్లి సురేష్, వెంకటస్వామి, నరేష్, సుబ్రమణ్యం, లక్ష్మీపతి, రామయ్య, ప్యాయల శ్రీనివాసులు, శేఖర్‌బాబు, ఉమ్మడి చిత్తూరుజిల్లా నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



# ఎస్వీప్రాణదాన ట్రస్ట్‌కు భారీ విరాళాలు

## రూ.21కోట్లు పంజాబ్ దాత వితరణ

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లలో ఎంతో ముఖ్యమైన ప్రాణదాన ట్రస్ట్‌కు ఆదివారం రాత్రి భారీ విరాళాలందాయి. పంజాబ్‌రాష్ట్రం ట్రైడెంట్ గ్రూప్‌కు చెందిన రాజేందర్‌గుప్త ఎస్వీ ప్రాణదానట్రస్ట్‌కు 21కోట్లు విరాళంగా అందజేశారు. ఈ మేరకు విరాళాల చెక్కును దాత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి తిరుమలలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు.



# శివయ్య సేవలో తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాహుకాల సమయంలో తెలంగాణ డెప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుటుంబసభ్యులతో పూజలు చేసుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎసి మల్లికార్జున్ ప్రసాద్ ఏర్పాట్లు చేసారు.వేదమంత్రాలతో వేదపండితులు స్వాగతం పలికారు.ఆలయంలో స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం చేసుకున్నారు. తరువాత వారికి గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.ఆలయాధి కారులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# 54 రన్స్‌తో కర్నూలు జట్టు విజయం

**వెంకటగిరి, ఆగస్టు 11, ప్రభాతవార్త:** తారకరామా క్రీడా ప్రాంగణంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సౌజన్ సీనియర్ మెన్స్ విభాగంలో చిత్తూరు జట్టుపై కర్నూల్‌జట్టు 54 పరుగుల తేడాతో విజయం సాధించింది. చిత్తూరు జట్టులో దినేష్ వర్మ 74 పరుగులు కర్నూలు ఐదు, వికెట్లు ఇస్మాయిల్ మూడు వికెట్లు సాధించారు. హోరా హోరీ పోరులో కర్నూలు జట్టు విజయం సాధించింది.



ఆంజనేయులు



దినేష్ వర్మ

# 16న వరలక్ష్మి వ్రతాలు

## ఇఓ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 11, ప్రభాతవార్త:** శ్రావణ మాసంలోని రెండవ శుక్రవారం సందర్భంగా ఈనెల 16న వరలక్ష్మి వ్రతములు దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. ఆరోజు దుర్గమ్మ వరలక్ష్మి మాతగా స్తుతం అంటూ సాగిన నృత్యనీరాజనంతో కళాకారులు దుర్గమ్మకు నీరాజనాలర్పించారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారంసందర్భంగా సూర్యోపాసన సేవను వేదోక్తంగా నిర్వహించారు. అరుణపారాయణ, ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, సూర్యశతకం తదితర మంత్రభాగాలను పఠిస్తూ పూజలర్పించారు.



స్వర్ణతాపడం పనులకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

భక్తులకు అభయ ప్రధానం చేస్తారన్నారు. ఈ సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఆర్జిత సేవగా, ఉచితంగా నిర్వహించబోతున్నామన్నారు. ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు ఆర్జిత సేవ సామూహిక వరలక్ష్మి వ్రతములు మహామండపంలోని 6వ అంతస్తునందు జరుగుతాయన్నారు. రు.1,500ల టికెట్‌పై ఈ ఆర్జిత సేవ వుంటుందన్నారు. వ్రతం అనంతరం రు.300 ల దర్శనం ఏర్పాటు చేస్తామన్నారు.

చారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**17 నుండి పవిత్రోత్సవాలు:** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 17 నుండి పవిత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శ్రావణ శుద్ధ త్రయోదశి 17వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఉదక శాంతి పూజలు, 18వ తేదీ శ్రావణ శుద్ధ చతుర్దశి నాడు ఉదయం మూడు గంటలకు సుప్రభాతం, స్నపనాభిషేకం,



సూర్యోపాసన పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కుంకుమ, శేషవస్త్రము, రవిక, పెద్దలడ్డు, పూర్ణాలు 2, గాజులు 6 ప్రసాదంగా అందిస్తామన్నారు. అలాగే ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు 500 మందికి ఉదయం 10 నుండి 11.30 వరకు నిర్వహిస్తామన్నారు.

**శ్రావణమాసం ప్రత్యేక పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో ఆగస్టు 5 నుండి సెప్టెంబర్ 2 వరకు ప్రతినిత్యము నిర్వహించే లక్ష కుంకుమార్చన సేవను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటలవరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శ్రావణమాసం నెలరోజులపాటు కుంకుమార్చనలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**దుర్గమ్మ ఆలయ బంగారు తాపడం పనులకు లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ప్రాంతానికి చెందిన కరణం అనంతలక్ష్మి మరియు కుటుంబసభ్యులు ఆదివారం రు.1,00,011 లను విరాళంగా ఆదివారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

**దుర్గమ్మకు కూచిపూడి నృత్యనీరాజనం:** దుర్గమ్మకు ఆదివారం విజయవాడలోని శ్రీ నవ్య నర్తన కూచిపూడి నృత్యాలయంకు చెందిన పి శ్రావ్య గ్రీష్మ శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య నీరాజనం ఆహుతుల మన న్నలం దుకుంది. తాండవ నృత్యకరే, జనులా శబ్దం, శివ స్తుతి, మండూక శబ్దం, వచ్చెను అల మేలు మంగ, గరుడ గమన రారా, ఇతనికంటే, వినరోభాగ్యము విష్ణుకథ, నగుమోము, వసుదేవ



అనంతరం పవిత్ర మాల ధారణ జరుగుతాయని తదుపరి ఉదయం 9 గంటలకు సర్వదర్శనం ప్రారంభిస్తామన్నారు. 18 ఆదివారం ఉదయం 9 నుండి గణపతిపూజ, మండపారాధన, అగ్నిప్రతిష్టాపన, సర్వప్రాయశ్చిత్తవిధి తత్తత్ దేవతారాధన, సాయంత్రం 4 గంటలకు మూలమంత్ర హవనములు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పం, 19వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు మండపారాధన, సర్వప్రాయశ్చిత్తవిధి, తత్తత్ దేవతారాధన, సాయంత్రం 4 గంటలకు మూలమంత్ర హవనములు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పము, 20 వ తేదీ మంగళవారం కూష్మాండబలి, 10.30 గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాశన, మార్జన, మహదాశీర్వవచనముతో కార్యక్రమం పరిపూర్ణమవుతుందన్నారు.

అలాగే 18 ఉదయం 3గంటలకు స్నపనాభిషేకం అనంతరం ఉదయం 9 గంటలకు భక్తులకు సర్వదర్శనం వుంటుం దన్నారు. ఈనెల 17 నుండి 21వరకు ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించుకో దానికి అప్లికేషన్ అందిస్తామన్నారు. ఈ పవిత్రోత్సవాల సందర్భంగా ఈనెల 18 నుండి 20 వరకు 3రోజులు అన్ని ఆర్జితసేవలను నిలిపివేస్తు న్నామన్నారు. శ్రీ అమ్మవారికి పరోక్షంగా ఈ సేవలను అర్చకులు నిర్వహిస్తారన్నారు.

# ధూప, దీప నైవేద్యాలకు రూ.10వేలు

## కృష్ణా గోదావరి పవిత్ర సంగం వద్ద జలహారతులను పునఃప్రారంభిస్తాం: దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**విజయవాడ ఆగస్టు 11 ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ శివారుల్లో కృష్ణా గోదావరి పవిత్ర సంగం వద్ద గతంలో జరిగే జల హారతులను పునఃప్రారంభించనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దుర్గమ్మ తల్లి అంతరాలయంలో వీడియోగ్రఫీ చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తసుకుంటామన్నారు.. రూ.113 కోట్ల సి.జి.ఎఫ్ నిధులతో 160 దేవాలయాల ఆధునీకరణ పనులను చేపడుతున్నామన్నారు. ధూప దీప నైవేద్యాలపై ప్రస్తుతం ఇచ్చే రూ.5 వేలను రూ.10 వేలకు పెంపుచేస్తున్నామన్నారు. రెవిన్యూ సదస్సుల్లో దేవాదాయ భూములపై కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారని, రాష్ట్ర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేవాదాయ భూముల పరిరక్షణకు సహకరించాలన ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో వారికి కేటాయించిన చాంబరు ఆధునీకరణ అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య కుటుంబ సభ్యులతో ఆదివారం ఉదయం చాంబరులోకి ప్రవేశించారు. రాష్ట్ర సచివాలయం రెండో బ్లాక్ లో ఆధునీకరించబడిన తమ చాంబరులో ప్రవేశించడానికి వచ్చిన ఆయనకు ఆ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారుల పుష్పగుచ్ఛాలు అంజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మధ్య చాంబరులో పూజ అనంతరం తమ సీటులో ఆసీనులై తదుపరి రెండు ముఖ్యమైన ఫైళ్లను మంత్రి తొలి సంతకం చేశారు. ఇందులో ఒకటి రూ.113 కోట్ల సి.జి.ఎఫ్. నిధులతో రాష్ట్రంలోని 160 దేవాలయాల ఆధునీకరణ పనులకు సంబంధించినది కాగా, మరోకటి తూర్పుగోదావరి జిల్లా మండపేటలో నున్న శ్రీ ఆగస్తేశ్వర స్వామి దేవాలయాన్ని రూ.1.00 కోటి, సి.జి.ఎఫ్ నిధులతో ఆధునీకరించే పనులకు సంబంధించినది.

ఈ 160 దేవాలయాల్లో 147 ప్రాధాన్యత దేవాలయాలు మైదాన ప్రాంతాల్లోవి కాగా మిగిలిన 13 దేవాలయాలు వెనుకబడిన మరియు గిరిజన ప్రాంతాలోనివిగా మంత్రి తెలిపారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో అంతరాలయంలో అమ్మవారిని వీడియోలో చిత్రీకరించిన ఘటనపై విచారణకు ఆదేశించా మన్నారు.వీటి వెనుక ఎవ్వరున్నారనే అంశాన్ని పరిశీలిస్తామన్నారు.



మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని సత్కరిస్తున్న దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ

# 15 నుంచి రెవెన్యూ సదస్సులు

## మంత్రి అనగాని సత్యనప్రసాద్

**విజయవాడ.ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఈనెల 15 నుండి వచ్చే నెల 30 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ నెల 15వ తేదీన లాంఛనంగా ప్రారంభమయ్యే రెవిన్యూ సదస్సులను ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తామని చెప్పారు. గత ప్రభుత్వ దోపిడి, దుర్మార్గపు చర్యల కారణంగా భూ సంబంధ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తనకు రోజుకు వేల కొద్ది అర్జీలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ నేతలు తమ భూములను ఆక్రమిం చారంటూ రాష్ట్ర నలుమైల నుండి ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 22 ఏ సెక్షన్ను వైసీపీ నేతలు దుర్వినియోగం చేసి పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. రీ సర్వే పేరుతో తమ వారికి లాభం చేకూర్చేలా వైసీపీ నేతలు భూ రికార్డులను తారుమారు చేశారని ప్రతి రోజూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటన్నింటికీ పరిష్కారం చూపేందుకు ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ సదస్సులు జరపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పెద్ద రెవిన్యూ గ్రామాల్లో రోజంతా చిన్న రెవిన్యూ గ్రామాల్లో సగం రోజు సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. భూ ఆక్రమణలు, 22 ఏ భూముల అక్రమాలతో పాటు అన్ని రెవిన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామానికి తాహశీల్దార్ తో పాటు ఏడుగురు అధికారులు వచ్చి ప్రజల నుండి అర్జీల స్వీకరిస్తారని చెప్పారు. ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి సమస్యపైన విచారణ జరిపి ఏం చర్యలు తీసుకున్నామో ఫిర్యాదుదారులకు తెలియ జేస్తామని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 9 గంటలకే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తారో ఈ నెల 13 వ తేదీ నాటికి షెడ్యూల్ రూపొందిస్తామని చెప్పారు. రెవిన్యే సదస్సులపై గ్రామ గ్రామాన స్థానిక మీడియా, కరపత్రాలు, పోస్టర్లు ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు.





కళాకారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


# చిన్నారుల నృత్యప్రదర్శనలకు నీరాజనం

## ముగిసిన రాయలసీమ రంగస్థలి నృత్యకళోత్సవాలు

**తిరుపతి,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** సాంకేతిక కాలంలో కనుమరుగైపోతున్న నాటక రంగాన్ని కాపాడి, కళాకారులకు ప్రోత్సహించేందుకు రాయలసీమ రంగస్థలి కళాసంస్థ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తిరుపతికి చెందిన డాక్టర్ పిసి రాయలు, చిన్నంగారిరమణ అన్నారు. తిరుపతి మహతిలో మూడురోజులు రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ రంగస్థలి శ్రీకృష్ణదేవరాయుల నృత్యకళోత్సవాలు ఆదివారం రాత్రి ముగిశాయి. కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, వారిని ప్రోత్సహించడానికి రాయలసీమ రంగస్థలి శ్రీకృష్ణదేవరాయుల నృత్యకళోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రతిభ కనబరచిన నిష్ణాతులైన కళాకారులు డాక్టర్ శాంతి మోహన్(ఖమ్మంజిల్లా), కుమారి భవితశ్రీ (పాల్వంచ),కుమారి విద్యాహాసిని (వరంగల్), ఎ.త్యాగరాజన్ (పెనుగొండ), చైతన్యశ్రీనివాస్(వీరవాసరం), ఏనుగ శివాజీ(హైదరాబాద్), శంకం (తిరుపతి),ఎం.జనార్ధన్‌రెడ్డి, ఎన్వి రమణయ్య (నెల్లూరు), ఎస్, రవికుమార్(వెంకటగిరి), కె.వెంకటేశ్వర్లు(వరంగల్)కు పురస్కారాలు ప్రదానం చేశారు.

# మాజీ విదేశాంగమంత్రి నట్వర్‌సింగ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** సుదీర్ఘకాలంగా వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న కేంద్ర విదేశాంగశాఖ మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె.నట్వర్‌సింగ్ శనివారం అర్ధరాత్రి కన్నుమూసారు. ఢిల్లీ సమీ పంలోని గురుగ్రామ్‌లో ఉన్న మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచా రని కుటుంబ సభ్యులు ప్రకటించారు. 95 యేళ్ల వయసున్న ఆయన గత రెండు వారాలుగా చికిత్స పొందారని తెలిపారు. నట్వర్‌సింగ్ అంత్య క్రియలను ఢిల్లీలోనే నిర్వహించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. నట్వర్‌సింగ్ 1931లో అప్పటి భరత్‌పూర్ స్వతంత్ర రాజ్యంలో జన్మించారు. జాట్ హిందువులైన వీరు భరత్‌పూర్ రాజ వంశ కుటుంబీకులు. అజ్మేర్‌లోని మయో కాలేజి, గ్వాలియర్‌లోని సింధియా స్కూలులో విద్యనభ్యసించారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చేసారు. విస్తృతమైన అవగాహన ఉన్న వ్యక్తిగా ఆయన సన్నిహితులు కొనియాడుతుంటారు. గొప్ప చతురత కలిగిన దౌత్యవేత్తగా అభివర్ణిస్తారు. 1953లో నట్వర్‌సింగ్ ఇండియన్ ఫారిన్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారు. దౌత్యరంగంలో ఉన్నత శిఖరాలకు చేరిన అనేకమందికి ఆయనను మెంటార్‌గా చెపుతుంటారు. చైనా, అమెరికా, పాకిస్థాన్, యుకెలో భారత్ తరపున కీలక పదవుల్లో పనిచేసారు. 1983లో ఢిల్లీలో జరిగిన అలీనదేశాల ఏడో శిఖరాగ్రసదస్సుకు ఆయన ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేసారు. కామన్వెల్త్ దేశాల ప్రభుత్వ అధినేతల సమావేశానికి సమన్వయకర్తగా పనిచేసారు. విదేశాంగ శాఖలో 1982-1984 మధ్య కార్యదర్శిగా చేసారు. 1984లో ఆయనను ప్రభుత్వం పద్మ భూషణ్‌తో సత్కరించింది. దౌత్యరంగంలో ఉన్న అపార అనుభవమే రాజకీయాల్లో ఆయనకు ఎంతగానో ఉపయోగప డిందని అంటారు. 1984లో ఉద్యోగానికి రాజీనామాచేసి కాంగ్రెస్ పార్టీలో చేరి భరత్‌పూర్‌నుంచి ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. 1985లో ఉక్కు, బొగ్గు, గనులు వ్యవసాయ శాఖల్లో సహాయమంత్రిగా పనిచేసారు. 1986లో విదేశాంగశాఖ సహాయమంత్రిగా ఉన్నారు. కొంతకాలం పార్టీకి దూరంగా ఉన్నారు. సోనియా ప్రవేశం తర్వాత మళ్లీ చురుగ్గా పాల్గొన్నారు. 2004లో కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వంలో విదేశాంగ శాఖ మంత్రిగా ఉన్నారు. ఇరాకీ ఆయిల్ ఫర్ ఫుడ్ పథకం ఒప్పందంలో వ్యక్తిగత లబ్ధి పొందారన్న ఆరోపణలతో 18 నెలల్లోనే మంత్రి పదవికి రాజీనామా చేసారు. తర్వాత పార్టీకి కూడా రాజీనామా చేసి 2008లో కుమారుడు జగత్‌తో కలిసి బిఎస్పీలో చేరారు. క్రమశిక్షణచర్యల కింద పార్టీ నుంచి నాలుగు నెలల్లోనే బహిష్కరణ వేటుపడింది. ఆ తర్వాత ఆయన కుమారుడు బిజెపిలో చేరారు. ది లెగసీ ఆఫ్ నెహ్రూ, ఏ మెమో రియల్ ట్రిబ్యూట్, మై చైనా డైరీ, 1956-88 పేరిట నట్వర్‌సింగ్ రచనలు చేసారు. వన్ లైఫ్ ఈజ్ నాట్ ఎనఫ్ పేరిట ఆత్మకథ రాసారు.



# కార్నింగ్ ప్లాంట్, అమరరాజా కంపెనీలు వెళ్లిపోతే తీవ్రనష్టం

## తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా సిఎం మాట్లాడొద్దు

## కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11:** తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగా సిఎం మాట్లాడవద్దని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన శక్తివంతమైన రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, క్యాన్సర్ వ్యాధి గ్రస్తులతో సమానం అంటూ హాస్యాస్పదం ప్రకటనలు చేయడం మానేయాలని రేవంత్‌కు హితవు పలికారు. తమ మధ్య ఉన్న రాజకీయ విభేదాల వల్ల తెలంగాణకు నష్టం జరగకూడదని కెటిఆర్ ఆకాంక్షించారు. తమ హయాంలో పెట్టుబడిదారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం గౌరవిస్తుందని ఆశిస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.9,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అమర్ రాజాను ఒప్పించేందుకు గతంలో చాలా కష్టపడ్డామని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడిదారులందరికీ సముచిత గౌరవం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అనేది పాలసీ కొనసాగింపును నిర్ధారించాల్సిన సంస్థగా ఉండాలని వివరించారు. గతంలో కేన్స్ టెక్నాలజీ రాష్ట్రం నుంచి గుజరాత్‌కు వెళ్లిపోయిందని, ఇప్పుడు కార్నింగ్ ప్లాంట్, అమర్‌రాజా కంపెనీలు చెన్నైకి వెళ్లిపోతే అది విపత్తు అని హెచ్చరించారు.


# కులాలకతీతంగా బలహీనవర్గాలను ఆదుకొంటాం

## తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని బలహీనవర్గాల ప్రజలను కులాలకు అతీతంగా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అన్ని కులవృత్తులను ఆరి ధకంగా ప్రోత్సహిస్తూ వారి పురోగతికి, సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

మూడు శతాబ్దాల క్రితమే సర్దార్ సర్వాయ్ పాపన్న మహారాజ్ బల హీనపక్షాల నిలిచి పోరాడారని, ఆయన స్ఫూర్తిని అందుపుచ్చుకొని పాలన సాగిస్తున్నామని పొన్నం తెలిపారు. సర్దార్ పాపన్న మహారాజ్ ధర్మపరి పాలన సంస్థ, జైగౌడ ఉద్యమం జాతీయ కమిటీ సంయుక్త నిర్వహణలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 374వ జయంతి జాతీయ వారోత్సవాలు రవీంద్రభారతిలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రా లకు చెందిన గౌడ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవలే అన్ని కులవృత్తులకు సంబంధించిన కార్పొరేషన్లను ఏర్పాటుచేసి నిధులు కేటాయించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత మొక్కలు నాటిస్తున్నా మని, గ్రామాల్లోని ఖాళీస్థలాల్లో ఈ వృత్తివారికి జీఓ ప్రకారం స్థలాలను ఇప్పించే ప్రయత్నం చేస్తామని భరోసానిచ్చారు.ఎల్లవేళలా సమాజ హితాన్ని కాపాడుతూ అన్నికులాలు ఐక్యత బాటలో నడవాలని సూచించారు. గౌడకులస్తులు, ఇతర కులవృత్తుల వారు సమస్యలు ఎదుర్కొం టుంటే తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కార దిశగా తనవంతు బాధ్యతగా చొరవ తీసుకుం టానని హామీనిచ్చారు. త్వరలో ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం తప్పక కృషిచేస్తానని తెలిపారు. వట్టికూటి రామారావు అధ్యక్షోపన్యాసంలో పాపన్న విగ్రహం నగరం ప్రధాన కూడలిలో ప్రతిష్టించాలని, పాఠ్యపుసకతనఖల్లో ఆయన జీవితచరిత్ర నేటితరాలకు తెలిసేవిధంగా పొందు పరచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, మాజీమంత్రి జోగిరమేష్, హరిప్రసాద్, గుత్తేదార్, వీరేందర్‌గౌడ్, బాలరాజ్, విక్రమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




సభలో అభివాదం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీనివాస్‌గౌడ్ వి.రామారావుగౌడ్, జోగి రమేష్, హరిప్రసాద్, విక్రమ్‌గౌడ్ తదితరులు

# ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల నుంచి తెలంగాణకు గంజాయి అక్రమ రవాణా

## 155 కేజీలు స్వాధీనం

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** గంజాయి రవాణాకు అక్రమార్కులు కొత్తకొత్త దారులను వెతుకుతున్నారు. కార్లు, బైకులు, లారీలు ఇలా వీలైన వాహనంలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ రూ.కోట్లు గడిస్తున్నారు. తాజాగా ఆదివారం ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుంచి భద్రాచలం వచ్చిన ఒక ట్రాక్టర్ ఎలాంటి సామాగ్రి లేకుండా వెళుతుండగా ఎక్సైజ్ పోలీసులకు అనుమానం వచ్చి నిలిపి వేశారు. ఆ ట్రాక్టర్‌ను తనిఖీ చేసి హైడ్రాలిక్ జాక్ లేపడంతో అందులోని బాక్స్‌లో 155 కేజీల గంజాయిని గుర్తించారు. అయితే ట్రాక్టర్‌ను నిలిపివేసిన వెంటనే డ్రైవర్ పరారయ్యాడు. పట్టుబడ్డ మొత్తం గంజాయి విలువ రూ.38 లక్షల మేర ఉంటుందని ఎక్సైజ్ అధికారులు అంచనా వేశారు. తొలిసారిగా గంజాయిని ఈ విధంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య వెల్లడించారు. గంజాయిని పట్టుకున్న భద్రాచలం ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# వయనాడ్ ప్రళయాన్ని జాతీయ విపత్తుగా కేంద్రం ప్రకటించాలి: నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రం లోని వయనాడ్ ప్రళయాన్ని జాతీయ విపత్తుగా కేంద్రం గుర్తించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. వయనాడ్ బాధితులను కేంద్రం ఆదుకోవాలన్నారు. ఆదివారం సీపీఐ వయనాడ్ జిల్లా సమితి అధ్వర్యంలో ముంపు ప్రాంతాలను నారాయణ సందర్శించారు.

12-8pg5.qxd:12-8pg5.qxd 1/1/02 6:11 AM Page 1



# బంగ్లా అల్లర్ల వెనుక అమెరికా



మాజీ ప్రధాని హసీనా వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన తిరుగుబాటు, అల్లర్ల వెనుక అమెరికా హస్తం ఉందని ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా ఆరోపించారు. ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ ఆమె ఈ ఆరోపణలు చేశారు. 'నేను మృతదేహాల ఊరేగింపును చూడాలనుకోలేదు, వారు విద్యార్థుల శవాలపై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకున్నారు. దానిని అంగీకరించలేదు. ప్రధాని పదవికి రాజీనామా చేశాను.' 'ఒకవేళ నేను సెయింటు మార్టిన్ ద్వీపంపై సార్వభౌమత్వాన్ని అప్పగించి..అమెరికాకు బంగాళాఖాతంలో పట్టు కల్పిస్తే పదవిలో కొనసాగేదాన్ని. దయచేసి అతివాదుల మాయలోపడొద్దని నేను నా దేశ ప్రజలను కోరుతున్నాను' అని ఓ ఆంగ్ల పత్రికకు పంపిన సందేశంలో పేర్కొన్నారు. చాలామంది నాయకులు, కార్యకర్తలు హత్యకు గురైన విషయం తెలిసి ఆవేదన చెందినట్లు హసీనా తెలిపారు. పలువురు పార్టీ సభ్యుల ఇళ్లను ధ్వంసం చేశారన్నారు. భగవంతుని దయవల్ల త్వరలోనే తిరిగి వెళతానన్నారు. అవామీ లీగ్ మరోసారి నిలబడుతుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ క్షేమం కోసం ఎప్పుడూ భగవంతుడిని ప్రార్థిస్తానని తెలిపారు.

ఆగస్టు 5వతేదీ నుంచి బంగ్లాదేశ్‌లో తీవ్రస్థాయిలో అల్లర్లు జరుగుతున్నాయి. గత వారం తీవ్రం కావడంతో ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చేశారు. ప్రస్తుతం ఆమె ఇక్కడే ఉంటున్నారు. యుకెలో ఆశ్రయం కోసం చేసుకొన్న దరఖాస్తును ఆ దేశం తిరస్కరించింది. ఈ యేడాది మే నెలలో హసీనా ఓ కీలక ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటు చేసుకోవడానికి ఓ దేశానికి అనుమతిస్తే.. తన ఎన్నిక సాఫీగా జరిగేటట్లు చేస్తానని ఆఫరిచ్చిందన్నది దాని సారాంశం. ఈ ప్రకటన ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికానే ఆ దేశం అయి ఉంటుందనే ప్రచారం జరిగింది. 'ఒక దేశానికి బంగ్లాదేశ్ వైమానిక స్థావరం ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తే నాకు ఏ సమస్యా ఉండేది కాదు. ఇది చూడటానికి ఒక దేశాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకొన్నట్లు కనిపిస్తుంది. కానీ, వారి లక్ష్యం అదికాదు.. అది ఎక్కడికి వెళుతుందో నాకు తెలుసు. మరిన్ని సమస్యలు ఎదురుకావచ్చు. ఆందోళన చెందకండి. నేను జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రెహ్మాన్ కుమార్తెనని వారికి చాలా స్పష్టంగా చెప్పాను. మా స్వాతంత్ర్య పోరాటాన్ని మేము గెలిచామని స్పష్టంగా చెప్పాను. నా దేశాన్ని ఎవరికో అద్దెకు ఇచ్చి.. అప్పగించో అధికారంలోకి రావాలని నేను కోరుకోవడం లేదన్నారు. తూర్పు తైమూరు వలె వారు ఇక్కడ కూడా బంగ్లాదేశ్‌లోని చిట్టోగ్రామ్, మయన్మార్‌లోని కొంతభాగాన్ని విడదీస్తే కొత్త దేశం ఏర్పాటు చేస్తారు.బంగాళాఖాతంలో ఒక స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంటారు'అని నాడు హసీనా పేర్కొన్నారు. నాటి నుంచి హసీనా ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండదనే ప్రచారం మొదలైంది.





## భారీ వర్షాలు,వరదలకు 288 రోడ్లు మూసివేత
### దెబ్బతిన్న రోడ్లు, ఇళ్లు, విద్యుత్ వ్యవస్థలు

**సిమ్లా, ఆగస్టు 11:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు కొండచరియలు విరిగి రోడ్లపైకి పడుతున్నాయి. అంతేకాకుండా వరదల ఉధృతి కూడా పెరిగింది. కొండచరియల కారణంగానే సుమారు 288 రోడ్లు రాష్ట్రంలోమూసివేసారు. ఒక్క శనివారం రోజునే 150 రోడ్లను మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఉనాలోని అనేక ఇళ్లలోకి వరదనీరు పొంగిప్రవహించింది. అలాగే లాహౌల్, స్పితి ప్రాంతంలోకూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. దీనితో నివాసితులు, పర్యాటకులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులు హెచ్చరించారు. జలాశయాలు, నల్లాల ఎవ్వరూ దాటి వెళ్లవద్దని భారీగా వరదలు సంభవిస్తున్నాయని అధికారులు హెచ్చరికలు జారీచేసారు. గతనెల 31నుంచి సంభవిస్తున్న వరదల కారణంగా కులు, మండి, సిమ్లా జిల్లాల్లో మొత్తం 30 మందివరకూ చనిపోయారు. ఇప్పటివరకూ 28 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా మరికొందరి ఆచూకీ గల్లంతయిందని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకూ వర్షాల ఆధారిత సంఘటనల్లో వందమందికిపైగా చనిపోయారు. సుమారు 842 కోట్లరూపాయలమేర నష్టం జరిగిందని జూన్ 27, ఆగస్టు 9వ తేదీలమధ్య జరిగిన ఈ వర్షాలు వరదలకు భారీ నష్టం సంభవించిందని ప్రభుత్వం ప్రకటించింది. అధికారులు వివరాలు వెల్లడిస్తూ 288 రోడ్లు మూతపడ్డాయని, ఒక్క శుక్రవారం రోజే 138, శనివారం 150 రోడ్లుమూసివేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ డేటా ప్రకారం 96 రోడ్లు మండిలోను, సిమ్లాలో 76, కుల్లులో 37, సిర్మౌర్‌లో 33, చంబాలో 26 లాహౌల్ స్పితిలో ఏడు, హమీర్‌పూర్‌లో ఐదు, కాంగ్రా, కిన్నౌర్‌లలో నాలుగు చొప్పున రోడ్లు ధ్వంసం అయ్యాయి. కుళోర్ జిల్లా రాష్ట్రరాజధాని సిమ్లాతో పూర్తిగా కనెక్టివిటీ తెగిపోయింది. పూహ్, కొరిక్ వంటి జాతీయ రహదారులపై కొండచరియలు విరిగిపడ్డాయి. 458 విద్యుత్ వ్యవస్థలు, 48 జలవనరుల ప్రాజెక్టులు కూడా దెబ్బతిన్నట్లు వెల్లడించింది. ఐదు జిల్లాలు బిలాస్‌పూర్, చంబా, హమీర్‌పూర్, కుల్లు, కాంగ్రా, మండి, సిమ్లా, సోలన్, సిర్మౌర్, ఉనా జిల్లాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ భారీ వర్షాలకు సాగులో ఉన్న పంటలు, కీలకమైన కట్టడాలు, కచ్చా ఇళ్లు మొత్తం ధ్వంసం అయ్యాయని లోతట్టుప్రాంతాలన్నీ మరింతగా జలమయం అయినట్లు రాష్ట్ర రెవెన్యూ అధికారులు తెలిపారు.

# ఢిల్లీ, హర్యానా అసెంబ్లీ ప్రచారబాధ్యతలు సిసోడియాకే!

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఆమ్ ఆద్మీపార్టీ సుప్రీమో, ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ప్రస్తుతం జైలులో ఉండటంతో ఆయనకు అత్యంత సన్నిహితుడు మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇపుడు అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యతలు స్వీకరించనున్నారు. దేశ రాజధాని అసెంబ్లీలోను, హర్యానాలోను జరిగే అసెంబ్లీ ఎన్నికలను సిసోడియా ఆధ్వర్యంలోనే ప్రచారం జరగనున్నట్లుసమాచారం. ఢిల్లీ లిక్కర్‌పాలసీ కేసుకు సంబంధించి అవినీతి, మనీలాండరింగ్ కేసులు నమోదు కావడంతో ఆయన్ను అరెస్టు చేసిన సిబిఐ, ఈడీ అధికారులు కేసులో ఛార్జిషీటు మాత్రమే దాఖలుచేసారు. 52 ఏళ్ల సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో రెండురోజుల క్రితమే ఆయన జైలునుంచి విడుదలయ్యారు. దీనితో ఆప్ కేడర్‌లో నూతనోత్తేజం పెరిగింది. ఆప్ నాయకులు అందరూ కూడా ఆదివారం సిసోడియా నివాసంలో సమావేశం అయ్యారు. హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆప్ రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లోను పోటీచేస్తామని ప్రకటించింది. అలాగే ఢిల్లీలోని 70 నియోజకవర్గాలకు కూడా 2025 సంవత్సర ప్రారంభంలో జరగనున్నాయి. ఇప్పటివరకూ ఆప్ తరఫున కీలక నేత ఎవ్వరూ కనిపించలేదు. ఎన్నికల ప్రచార బాధ్యతలు ఎలా అని మదనపడుతున్న తరుణంలో సిసోడియా విడుదల ఆప్‌కు కొండంత బలాన్నిచ్చింది. సిసోడియా నేతృత్వంలోనే ఈ రెండురాష్ట్రాల ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఆప్ నిర్ణయించింది. ఢిల్లీలోని ప్రభుత్వ స్కూళ్ల విద్యావ్యవస్థలు విప్లవాత్మక సంస్కరణలు తెచ్చిన సిసోడియాకు ప్రచార సామర్థ్యం పుష్కలంగా ఉంది. డిప్యూటి సిఎంగా రాజీనామా చేసేముందు 18 కీలక పోర్టుఫోలియోలు నిర్వహించారు. వీటిలో విద్యా, ఆర్థిక, ప్రణాళిక, భూమి భవనాలు, విజిలెన్స్ సేవలు, స్త్రీశిశుసంక్షేమశాఖ అభివృద్ధి, కళలు సంస్కృతి, భాషలు వంటివి ఉన్నాయి. 2023 ఫిబ్రవరి 28వ తేదీనే ఆయన ఢిల్లీకేబినెట్‌కు రాజీనామా చేసారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కుంభకోణం జరిగిందన్న అభియోగాలపై సిబిఐ ఆయన్ను అరెస్టు చేసిన రెండురోజులకే రాజీనామా చేసారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సిసోడియా తూర్పు ఢిల్లీలోని పాట్‌పర్‌గంజ్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎన్నికయ్యారు. ఇపుడు డిప్యూటి సీఎంగాను, కీలక 18శాఖలు నిర్వహించిన మంత్రిగా ఆయనకు అనుభవం మెండుగా ఉండటంతోపాటు పార్టీపరమైన వ్యవహారాల్లో కూడా కేజ్రీవాల్‌కు కుడిభుజంగా నిలిచారు. అందువల్లనే ఇపుడు సిసోడియాకు ప్రచారబాధ్యతలు అప్పగించాలని యోచిస్తున్నారు. ఈలోపు కేజ్రీవాల్‌కు బెయిల్ వస్తే ఆయన స్వయంగా ఈ ప్రచారం నిర్వహిస్తారు. లేని పక్షంలో సిసోడియా మొత్తం ముందుండి కథ నడిపిస్తారని ఆప్ శ్రేణులు చెపుతున్నాయి.



# నేడు దేశవ్యాప్తంగా వైద్యసేవలు నిలిపివేత: ఫోర్డా

**కోల్‌కత్తా, ఆగస్టు 11:** దేశవ్యాప్తంగా వైద్యశాలల్లో నేడు కొన్ని రకాల సేవలు నిలిచిపోనున్నాయి. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కత్తాలోని ఆర్జీ కార్ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలి దారుణ హత్యపై రెసిడెంట్ డాక్టర్లు తీవ్రంగా స్పందించారు. 12వతేదీన దేశవ్యాప్తంగా కొన్నిరకాల వైద్యసేవలను నిలిపి వేస్తున్నట్లు ఫోర్డా తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపీ నడ్డాకు లేఖను పంపించింది. ఆర్జీ కార్ మెడికల్ వైద్యులకు మద్దతుగా ఈ చర్యను చేపట్టనట్లు ప్రకటించింది. జూనియర్ వైద్యురాలి దారుణ హత్యకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫోర్డా నిన్న కేంద్రాన్ని డిమాండ్ చేసింది. ఇందుకు 24 గంటల డెడ్‌లైన్ ఇచ్చింది లేకపోతే ఆస్పత్రులోలన సేవలను నిలిపివేస్తామని హెచ్చరించింది. దౌర్జన్యాలకు గురైన తమవారికి న్యాయం జరగాలని పేర్కొంది. దీనికి రాజకీయ రంగు పులిమి ప్రతికోణంలో చూడొద్దని అభ్యర్థించింది. అన్ని వర్గాలు వైద్యులకు మద్దతు ఇవ్వాలని కోరింది.పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాలో ఓ జూనియర్ వైద్యురాలు దారుణ హత్యకు గురయ్యారు. ఆమెపై లైంగికదాడి చోటు చేసుకున్నట్లు ప్రాథమిక శవపరీక్షలో నిర్ధారణ అయింది. పోస్టు గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు స్థానిక ప్రభుత్వా సుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్నారు. ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్థనగ్నస్థితిలో శవమై కనిపించారు. ఆమె మర్మాంగాలు, నోరు, కళ్లనుంచి రక్తస్రావం జరిగినట్లు శవ పరీక్షలో తేలింది. శరీరంపై వివిధ చోట్ల గాయాలు కనిపించాయి. ఆమెపై హత్యా చారం జరిగినట్లు పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక తేల్చింది. మరోవైపు పోలీసులు ఈ కేసులు ఇప్పటికే వాలం టీర్‌ను అరెస్టుచేశారు. హత్యా స్థలంలో దొరికిన ఓబ్లూటూత్ ఆధారంగా అతడిని అదుపు లోకి తీసుకొని హంతకుడిగా నిర్ధారించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఆసు పత్రి లో ఉద్యోగులరక్షణపైఆందోళన వ్యక్తమవుతోంది.




### హత్యాచార ఘటనలో నిందితుడి అరెస్టు

కోల్‌కత్తాలోని ఆర్జీకర్ మెడికల్ కళాశాల విద్యార్థిని హతమార్చిన ఘటనలో సంజయ్ రాయ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. వైద్యురాలి హత్యకేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. బాధితురాలిపై లైంగిక దాడి జరిగినట్లు పోస్టుమార్టంనివేదికలో ఇప్పటికే వెల్లడైంది. కోల్‌కత్తాలోని ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో ఈ దారుణం చోటుచేసుకుంది.

## మధుమేహాన్ని తగ్గించే మొక్క.. గయ పర్వతాల్లో గుర్తింపు!

**పాట్నా, ఆగస్టు 11:** బీహార్‌లోని గయలో ఉన్న బ్రహ్మాయొని పర్వతంపై అనేకరకాల ఔషధ మొక్కలను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇందులో గుర్మార్ అనే మొక్కకూడా ఉంది. మధుమేహాన్ని తగ్గించే లక్షణం దీనికి సొంతం. ఈ వ్యాధిలో చికిత్సకోసం బీజీఆర్-34అనే ఔషధ తయారీకి శాస్త్ర పారిశ్రామిక పరిశోధన మండలి(సీఎస్ఐఆర్) పరిశోధకులు గుర్మార్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ మొక్కలో జిమ్నెమిక్ యాసిడ్ ఉంటుంది. ఇది పేగులోని పొరపై ఉండే గ్రాహక ప్రదేశాలను నింపేస్తుంది. తద్వారా తీపి పదార్థాలను తినాలన్న ఆకాంక్షను తగ్గించేస్తుంది. ఇది అంతిమంగా రక్తంలో చెక్కెరస్థాయి తగ్గడానికి దోహదపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బ్రహ్మాయొని పర్వతంపై పిథెసెలోబియం డుల్సే, జిజుఫస్ జుజుబా వంటి మొక్కలు కనిపించాయి. వీటిలోన ఔషధ గుణాలపై ఇంకా పరిశోధనలు సాగుతున్నాయి. ఈ పర్వతంపై కనిపించిన వనమూలికలు అంతరించి పోకుండా స్థానికుల సాయంతో వాటిని సాగుచేయించాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. చికిత్సలకోసం ఆ ప్రాంత వాసులు ఉపయోగించే మొక్కలను గుర్తించి, వాటికి సంబంధించిన సమాచారాన్ని నిక్షిప్తం చేయాలని భావిస్తున్నారు.



## గంజాయి మొక్కలో ఔషధ గుణాలు
### జ్ఞాపకశక్తి పెరుగుతుందట!
#### వాషింగ్టన్ స్టేట్ యూనివర్శిటీ వెల్లడి

**వాషింగ్టన్, ఆగస్టు 11:** గంజాయి మొక్కల్లో (కన్నాబిస్) ఔషధ గుణాలున్నాయా లేదా అనే అంశంపై అనేక యేళ్లుగా పరిశోధనలు సాగుతున్నాయి. తాజాగా వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ పరిశోధకుల అధ్యయనంలో



ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. దీనిపై 'సైంటిఫిక్ జర్నల్' కథనం ప్రకారం.. గంజాయి మొక్క కాండం, పుష్పం.. ఇలా వివిధ భాగాల నుంచి లభించే పదార్థాల్ని సైకోయాక్టివ్‌గా పేర్కొంటారు. ఇందులో నుంచి ఉత్పన్నం చేసిన 'కన్నాబిజిరోల్' (సిబిజి) వినియోగంపై సైంటిస్టులు హ్యూమన్ ట్రయల్స్ నిర్వహించగా, ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. 34 మందిపై సిబిజిని ప్రయోగించగా, వారిలో ఆందోళన, ఒత్తిడి స్థాయిలు తగ్గాయి. అలాగే జ్ఞాపకశక్తి కూడా గణనీయంగా మెరుగుదల కనిపించిందని సైంటిస్టులు గుర్తించారు.

## మాజీ ఎమ్మెల్యే ఇంటివద్ద బాంబు పేలుడు
### ఆయన సతీమణి తీవ్రగాయాలతో మృతి

**ఇంఫాల్, ఆగస్టు 11:** మణిపూర్‌లోనికాంగ్‌పోక్పి జిల్లాలో జరిగిన బాంబు పేలుడుతో మాజీ ఎమ్మెల్యే సతీమణి మృతిచెందారు. మణిపూర్ మాజీ ఎమ్మెల్యే యాంతాంగ్ హోక్‌కిప్ సతీమణి చారుబాలగా అధికారులు గుర్తించారు. ముందు రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ సంఘటన జరిగింది. హోక్‌కిప్ నివాసం వద్దనే ఈ బాంబు పేలుడు జరిగింది. హోక్‌కిప్ కుకిజో తెగకు చెందినవారు. కాంగ్‌పోక్పి జిల్లాలోని సైకుల్‌ప్రాంతానికిచెందిన ప్రముఖ నాయకుడు. అయితే చారుబాలా మైయిటీ తెగకు చెందిన మహిళ. బాంబుపేలుడు సమయానికి ఆమె ఇంటి ఆవరణలోని గార్డెన్‌లో ఉన్నారు. పేలుడులో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. గాయాల తీవ్రత కారణంగా ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు. హోక్‌కిప్, ఆయన కుమార్తె కూడా ఇంట్లోనే ఉన్నారు. అయితే వారు ఈ పేలుడు నుంచి తప్పించుకోగలిగారు. ఈ



పేలుడు ఆంతర్యం ఏమిటన్నది తెలియరాలేదు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యునైటెడ్ కుకీ లిబరేషన్‌ఫ్రంట్‌కు చెందిన ముగ్గురు పోలీస్ కాల్పుల్లో చనిపోవడంతో అందుకు ప్రతిగానే ఈ పేలుడు జరిపినట్లు తెలుస్తోంది. యుఎకెఎల్ఎఫ్ మిలిటెంట్‌తోపాటు ఇద్దరు గ్రామ వలంటీర్లు అదే తెగకు చెందినవారు ఈ కాల్పుల్లో చనిపోయారు. ఆ సంఘటనకు ప్రతీకారంగానే గ్రామ వలంటీర్లు యుకెఎల్ఎఫ్ చీఫ్ నివాసాన్ని తగులబెట్టారు. ఈ ఉద్రిక్తతలకు గల ప్రధాన కారణం తెలియరాలేదు.



## ఎంపి సుప్రియా సూలే ఫోన్ హ్యాక్

**పూణె, ఆగస్టు 11:**ఎన్సీపీ శరద్‌పవార్ విభాగం ఎంపి సుప్రియా సూలే తన ఫోన్, వాట్సాప్‌లు హ్యాక్ అయ్యాయని ఎవ్వరూ ఫోన్ చేయవద్దని విజ్ఞప్తి చేసారు. ఆదివారం తన సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో ఆమె ఈ సమాచారం పోస్టు చేసారు. కేంద్రమాజీ మంత్రి శరద్‌పవార్ కుమార్తె అయిన సుప్రియా బారామతి ఎంపి స్థానం నుంచి లోక్‌సభలో ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఫోన్ హ్యాకింగ్‌కు సంబంధించి పోలీసు ఫిర్యాదు కూడా చేసినట్లు ఆమె తెలిపారు. ఫిర్యాదును ఆన్‌లైన్‌లోనే పంపించినట్లు ఆమె కార్యాలయం ప్రకటించింది.

## మా ఇ-మెయిళ్లు హ్యాకయ్యాయి: ట్రంప్ ప్రచార బృందం

**వాషింగ్టన్, ఆగస్టు 11:** అమెరికా ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు ఇరాన్ యత్నిస్తోందని మైక్రోసాఫ్ట్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఇది జరిగిన ఒక్కరోజులోనే ట్రంప్ ప్రచార బృందం తమ ఈ మెయిళ్లు హ్యాకయ్యాని ఆరోపించింది. ఇది ఇరాన్ మద్దతున్న బృందాల పనేనని ఆరోపించింది. కీలక అంతర్గత సమాచారాన్ని తస్కరించి బహిర్గతం చేస్తున్నాయని పేర్కొంది. దీని వెనుక ఇరాన్ ప్రభుత్వ హస్తం ఉందని చెప్పేలా కచ్చితమైన ఆధారాలను మాత్రం ట్రంప్ బృందం వెల్లడించలేదు. అమెరికా ఎన్నికలు, ముఖ్యంగా ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ సైబర్ దాడులకు పాల్పడుతోందని టెక్ కంపెనీ మైక్రోసాఫ్ట్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఇది జరిగిన ఒక్కరోజు వ్యవధిలోనే ట్రంప్ ప్రచార బృందం ఈ ప్రకటన రావడం గమనార్హం.ట్రంప్ వర్గాల ఆరోపణలపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించింది. తమ దేశ ఎన్నికల్లో విదేశీ జోక్యాన్ని ఏమాత్రం సహించబోమని హెచ్చరించింది. తమ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీన పర్చేందుకు చేసే ఎలాటి కార్యకలాపాలనైనా సహించేది లేదని తేల్చి చెప్పింది. మరోవైపు ట్రంప్ వర్గా ఆరోపణలను ఐరాసలో ఇరాన్ రాయబార అధికారుల ఖండించారు. అమెరికా ఎన్నికల్లో జోక్యం చేసుకునే ఉద్దేశం ఏమాత్రం లేదని తెలిపింది. అమెరికా ఎన్నికలను ప్రభావితం చేసే దిశగా ఇరాన్ ఆన్‌లైన్ కార్యకలాపాలు పుంజుకున్నట్లు మైక్రోసాఫ్ట్ ఓ నివేదికలో తెలిపింది. ఎన్నికల ప్రచారాలే లక్ష్యంగా ఈ మెయిల్ ఫిషింగ్ లాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. కొన్ని బృందాలు గత కొన్ని నెలలుగా దీనిపైనే పనిచేస్తున్నన నట్లు ఆరోపించింది. నకిలీ వార్తా వెబ్‌సైట్ల సృష్టి, సామాజిక కార్యకర్తల్లా అనుకరణ వంటి మార్గాల్లో ఓట్ల మధ్య విభజన కోసం యత్నిస్తున్నారని తెలిపింది.




## హిండెన్‌బర్గ్ ఎఫెక్ట్.. మోడీ సర్కార్‌కు ఎఐసిసి చీఫ్ ఖర్గే ట్విస్ట్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** సెబీ చైర్‌పర్సన్ మాధబిపూరీ, ఆమె భర్తపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ షేర్ల విలువలను కృత్రిమంగా పెంచేందుకు వీరిద్దరూ దోహపడ్డారని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చెప్పుకొచ్చింది. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వ హయాంలో సెబీ బండారం బట్టబయలైందని ప్రతిపక్ష నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక, ఖర్గే తాజాగా ఎక్స్ (ట్విటర్) వేదికగా స్పందించారు. ఈ భారీ కుంభకోణంపై జెపిసి విచారణ జరపాలి. దీనిపై విచారణ జరగనంత వరకు ప్రధాని మోడీ తన స్నేహితుడు(అదానీ)కి సహాయం చేస్తూనే ఉంటారు. ఇదే సమయంలో హిండెన్‌బర్గ్ విషయంలో జనవరి 2023లో సుప్రీంకోర్టు.. సెబీ, అదానీకి క్లీన్‌చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. నేడు ఆర్థిక సంబంధాలకు అధినేతగా చెప్పుకునే అదే సబీ అసలు బండారం బయటకు వచ్చింది. దేశంలో మధ్యతరగతికి చెందిన చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారులు.. వారు కష్టపడి సంపాదించిన డబ్బును స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతుంటారు. వారి సెబీని విశ్వసిస్తున్నందున వారికి రక్షణ అవసరం అని వ్యాఖ్యలు చేశారు. కాగా, అంతకుముందు కాంగ్రెస్ నేతలు హిండెన్‌బర్గ్ రీసెర్చ్ విషయంలో కేంద్రం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ.. అదానీ గ్రూపు చేస్తున్న కుంభకోణాలపై దర్యాప్తు విషయంలో సెబీ ఆసక్తి కనబరచకపోవడానికి గత కారణం ఇప్పుడు అర్థమైంది. దీనిని సుప్రీం కోర్టు నిపుణుల కమిటీ కూడా గుర్తించలేక పోయింది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.




## అయోధ్యలో 13వేల ఎకరాల ఆర్మీభూమి అదానీకే...
### ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన మిత్రులకోసం దేశంలోని విలువైన ఆస్తులన్నింటినీ ధారబోస్తున్నారని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్‌మండిపడ్డారు. వక్ఫ్‌చట్టాల సవరణ బిల్లు అందుకోసమేనని ఆయన గుర్తుచేసారు. రైల్వేలు, ఎయిర్‌పోర్టులు ఇప్పటికే తన పారిశ్రామికమిత్రులకు దాఖలుచేసారని, అలాగే ఉత్తరప్రదేశ్‌లోని విలువైన 13 వేల ఎకరాల ఆర్మీభూమిని కూడా ఆదానికి దారాదత్తంచేసారని అన్నారు. ప్రధానిమోడీ ఇప్పటికే రైల్వేలు, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా తన మిత్రుడు ఆదానికి ఇచ్చేసారని, ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు కూడా ఆయనకే కట్టబెట్టారని, అయోధ్యలోని 13 వేల ఎకరాల ఆర్మీ భూమిని కూడా ఇపుడు తన స్నేహితుడు ఆదానికే కట్టబెట్టారని ఆరోపించారు. ఇపుడు కొత్తగా వక్ఫ్ ఆస్తులు తన మిత్రులు ఆక్రమించుకునేందుకు వీలుగా చట్టాల్లో సవరణలు తెస్తున్నారని అన్నారు.



## కూలిపోయిన ట్రైనర్ విమానం ఇద్దరు పైలట్లకు గాయాలు



**గుణ(మధ్యప్రదేశ్) ఆగస్టు, 11:** ప్రైవేటు ఏవియేషన్ అకాడమికి చెందిన ట్రైనర్ విమానం ఒకటి కూలి పోవడంతో ఇద్దరు పైలట్లు తీవ్ర గాయాల పాలయ్యారు. మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలో ఈ విమానం కూలిపోయింది. రెండుసీట్ల సెస్నా 152 విమానం మధ్యాహ్నం 1.30 గంటలప్రాంతంలో కూలిపోయింది. బహుశా ఇంజిన్ వైఫల్యం వల్లనే కూలిపోయి ఉంటుందని చెపుతున్నారు. విమాన ప్రయాణానికి ఇంకా 40 నిమిషాలు మిగిలి ఉండగానే ఈ ట్రైన్ విమానం కూలిపోయిందని గుణ కంటోన్మెంట్ పోలీస్ ఇన్‌ఛార్జి దిలీప్ రాజోరియా వెల్లడించారు. విమానంలో ఉన్న ఇద్దరుపైలట్లకు గాయాలయ్యాయి. అయితే ప్రాణాపాయంలేదని వారిని ఆసు పత్రిలో చేర్చినట్లు తెలిపారు. పరీక్షలకోసం, మరమ్మతులకోసం ఈ విమానం కొన్నిరోజుల క్రితమే ఇక్కడకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## పెళ్లికి వెళుతున్న కుటుంబాన్ని కాటేసిన వరదలు!
### ఏడుగురు మృతి, మరో ముగ్గురి ఆచూకీ గల్లంతు

**హోషియార్‌పూర్(పంజాబ్), ఆగస్టు 11:** ఏడుగురు కుటుంబసభ్యులుప్రయాణిస్తున్న వాహనం ఉధృతంగా ప్రవహిస్తున్న ఉపనది జైజోన్‌చోయ్‌లో కొట్టుకునిపోవడంతో ఏడుగురు సభ్యులు మృతి చెందారు. మరో ముగ్గురు ఆచూకీ గల్లంతయిందని పోలీసులు తెలిపారు. పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌కు 34 కిలోమీటర్ల దూరంలో ఈ చిన్న ఉపనదికి వరదలు ఉధృతంగా వచ్చాయి. భారీ వర్షాల కారణంగా ఈ నదికి మరింతగా వరదలు పొంగి ప్రవహించాయి. ఒక కుటుంబానికిచెందిన పదిమంది సభ్యులు ఒక డ్రైవర్‌తోపాటు ఎస్‌యువిలో డెహ్రానుంచి ఎస్ బి ఎస్‌నగర్‌లోని మెహ్రోవాల్ గ్రామానికి వెళు తున్నారు. వీరంతా అక్కడ జరిగే ఒక వివాహానికి హాజరుకావాల్సి ఉంది. హిమాచల్ ప్రదేశ్‌నుంచి ఎస్‌బిఎస్‌నగర్‌కు వెళ్లేదారిలోనే ఈ ఉపనది అడ్డుగా ఉంది. సాధారణంగా అయితే దాటుకుని వెళ్లే వెసులుబాటు ఉంది. ఈసారి పంజాబ్‌ను భారీవర్షాలు ముంచెత్తడంతో ఈ ఉపనది చెలకకు కూడా భారీ వరదలు వచ్చాయి. ఈవరదల్లోన వారుప్రయాణిస్తున్న ఎస్‌యువి కొట్టుకుని పోయిందని చెపుతున్నారు. స్థానికులు అనేక మంది అక్కడికి చేరుకుని రక్షించేందుకు ప్రయత్నించినా కేవలం ఒక్కరిని మాత్రమే రక్షించగలిగారు. ఆతడిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. డిఎస్‌పి జాగీర్‌సింగ్ మాట్లాడుతూ ఏడు మృతదేహాలు స్వాధీనం చేసుకున్నామని, వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు తెలిపారు. ఆచూకీ తెలియని మరో ముగ్గురి కోసం కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.



## మంటలు వస్తున్నాయన్న పుకార్లతో కదులుతున్న రైలులోంచి దూకేసిన ప్రయాణీకులు:12 మందికి తీవ్ర గాయాలు

**బరేలి(యుపి), ఆగస్టు 11:** కొందరు ఆకతాయిలు చేసినపనితో రైలుకు నిప్పు అంటుకుని ఉంటుందని భయపడి కొందరుప్రయాణీకులు కదులుతున్న రైలులోంచి కిందికి దూకేసారు. అందులో 12 మందికి గాయాలయ్యాయి. యుపిలోని బిల్‌పూర్ సమీపంలో ఈసంఘటన జరిగింది.హౌరా అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్ రైలు బరేలిసమీపంలోని బిల్‌పూర్ స్టేషన్‌కు చేరుతున్న సమయంలో కొందరు ఆకతాయిలు అగ్నిమాపక పరికరాని తీసి స్ప్రేచేసారు. దాంతో పొగలు రావడంతో రైలులో మంటలు చెలరేగి ఉంటాయనే ఆందోళన మొదలయింది. కొందరుప్రయాణీకులు భయంతో అత్యవసర బ్రేక్‌చైన్ లాగేసారు. కానీ రైలు ఆగేలోపే భయంతో కొందరుప్రయాణీకులు కిందికి దూకేసారు. ఇలా దూకిన వారిలో 12 మందికి గాయాలయ్యాయని రైల్వేపరిరక్షకదళం పోలీసులు తెలిపారు. నిజానికి అప్పటికే రైలు వేగం బాగా తగ్గిందని, లేకుంటే క్షతగాత్రుల సంఖ్య మరింతపెరిగి ఉండేదని అన్నారు. ఈ ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఒక జనరల్ బోగీలో మంటలు చెలరేగినట్లు వదంతులు రావడమే ఈ ప్రమాదానికి కారణమని ఆర్పీఎఫ్ సిబ్బంది తెలిపారు.

## ఆర్థిక రాజధానిగా విశాఖ

7వ పేజీ తరువాయి..

కానున్నాయి. విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి సాధిస్తుంది ప్రకృతి అందాల నిలయం విశాఖ, పారిశ్రామిక వేత్తలు కూడ ముందుకు వస్తున్నారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలు సాధనకు కృషి చేస్తాం. ఎమ్మెల్సీ ఎన్నికలు తరువాత వైసీపీకి అమావాస్యవస్తుంది. ప్రజా వ్యతిరేకతవున్న దృష్ట్యా నే వైసీపీ ఎన్నికలలో కూడా కూటమి విజయం ఖాయం జవీఎంసీ ఎన్నికల్లో టిడిపి విజయమే ఇందుకు నిదర్శనం పోర్టు కాలుష్యం నివారణకు అడుగు పడింది అన్నారు. దక్షిణంలో రైతు బజారు ఏర్పాటుకు కృషి చేస్తున్నాం అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. డైరెక్టర్ మోహన్ రమేష్ మాట్లాడుతూ విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయంసాధించిన వంశీకి అభినందనలు తెలిపారు. విశాఖను ప్రగతి పధంలో నడిపించే సత్తా వంశీకే వుంది సినిమా రంగంలో కూడా విశాఖ ఎంతో అభివృద్ధి సాధిస్తుంది. ముంబాయి చెన్నై మాదిరిగా సముద్రం వున్న విశాఖలో కూడా సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకారిస్తుంది అన్నారు. మీడియా సమావేశంలో జనసేన 33వ వార్డు కార్పొరేటర్ బీసెట్టి వసంత లక్ష్మి, 39వ వార్డు కార్పరేటర్ సాదిక్, కార్పొరేటర్ గోవిందరెడ్డి, కార్పొరేటర్ బుజ్జి, ఉత్తర ఇంచార్జి పి ఉషాకిరణ్, జనసేన 27వ వార్డు అధ్యక్షుడు సురేష్ వేణు భారీగా కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## బ్రాండిక్స్ ఆధ్వర్యంలో 130వ ఉచిత కంటి వైద్యశిబిరం

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి 650 మంది హాజరు కాగా 400 మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద్య శిబిరంలో 245కి ఉచిత అద్దాలను అందించి మిగతా 100మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 50మందికకి కేటారాక్ట్ సర్జరీ చేయించుకోవాలి ్సందిగా వైద్యులు సూచించారు.ఈకార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిగ, పలహారాలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈసందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్టీనర్ దొరస్వామి కార్యక్రమంలో మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాలు ద్వారా స్దానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే కార్యక్రమం లక్ష్యం అని అన్నారు.

## 85వ వార్డు సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించిన పల్లా కార్తీక్

అగనంపూడి, ఆగస్టు 11, ప్రభాతవార్త



టిడిపి నాయకులు పల్లా కార్తీక్ కి అగనంపూడి కూటమి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి బొర్రమాంబ వారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయన్ని దుస్వాల తో సన్మానించారు. పల్లా కారీ ్తక్ మాట్లాడుతూ ఎన్నికల్లో వైసీపీ దుర్మార్గ ప్రభుత్వాన్ని చేయడానికి గాజువాక ఎమ్మెల్యేగా నిలబడిన పల్లా శ్రీనివాసరావు ని గెలపించండి అని నేను స్ధానిక కూటమి నాయకులు వార్డులో ఉన్న గ్రామాల్లో తిరిగి ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో శ్రీనివాసరావుని తద్వారా కూటమి ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి గ్రామాల్లో ఉన్న సమస్యలను వినతి పత్రాలు స్వీకరించి వాటిని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి సంబందించిన అధికారులతో చర్చించి సదరు సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. బలిరెడ్డి సత్యనారాయణ 85వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జి గవర సోమశేఖర్ సీనియర్ టిడిపి నాయకులు నెల్లి శ్రీనివాసరావు స్ధానిక కాలనీలో విద్యుత్ సబ్‌స్టేషన్ రైతు బజారు దొంకాడ లో కళ్యాణమండపం అగనంపూడి సిగ్నల్ నుంచి దువ్వాడ రైల్వే స్టేషన్ వరకు విద్యుత్ దీపాలు క్రీడామైదానం ఏర్పాటు చేయాలని హోమి బాబా టాటా క్యాన్సర్ ఆసుపత్రిలో స్ధానిక యువతి యువకులకు ఉపాధి కల్పించాలని వినతి పత్రాలు ఫైల్‌ను అందజేయడం జరిగింది. పునారావాస కాలనీ సెక్టర్ 1, 2, 3, లో ఉన్న గ్రామాల్లో సమస్యలను పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో కూటమి నాయకులు రామునాయుడు, శ్రీనివాసరావు, పామల వసంతరావు, అలక అచ్యుత్ మువ్వల మహేష్ అట్ట అప్పారావు, తలారి వెంకటరమణ, దాబాల పైడికొండ బండారు చందు రమేష్, కత్తి తిలక్ వంకర రాము వడ్డాది శ్రీను విందుల నాగేంద్ర రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జగదాంబ, ఆగస్టు 11, ప్రభాతవార్త



సంత్ నిరంకారీ మిషన్ యొక్క సద్గురు మాత సుదీక్ష మహారాజ్ ఆదేశాలతో 'ఒక పచ్చదనపు ప్రచోదన' అనే నినాదంతో చారిటబుల్ ఫౌండేషన్ విశాఖపట్నం బ్రాంచ్ సంయోజకులు ప్రేమ్ మీర్వారి అధ్యక్షతన రిషికొండ సంత్ నిరంకారీ స్థలంలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సంయోజకులు ప్రేమ్ మీర్వారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని పిలుపునిచ్చారు.సత్సంగం కూడా నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశంప్రకృతితో సామరస్యంగా హరిత ప్రపంచం వైపు అర్థవంతమైన అడుగు ఒక్కటిగా వేయడం. ఈ కార్యక్రమానికి సుమారు 500 మంది సేవాదళ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఈ బ్రాంచ్‌లోనే కాకుండా మిగిలిన సుమారు 600 బ్రాంచ్‌లలో కూడా సద్గురు మాతాజీ సుదీక్ష మహారాజ్ ఆదేశంతో మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.రిషికొండ ఇంచార్జ్ రిషికొండ అప్పారావు, సేవాదళ్ కమాండర్ రమేష్, ఫెడరేషన్ పాల్గొన్నారు.

## క్యాన్సర్‌కు శస్త్రచికిత్స అత్యంత కీలకం

జగదాంబ, ఆగస్టు 12, ప్రభాతవార్త



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) వైజాగ్, ది ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ అంకాలజీ (ఐఎఎస్ఓ) కలిసి మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్,ఏపికి చెందిన సర్జికల్ అంకాలజిస్ట్‌ల క్యాన్సర్ సర్జన్స్ మొట్టమొదటి సమావేశాన్ని ప్రైవేట్ హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎస్.వి.దేవ్ ప్రెసిడెంట్ ఐఎఎస్ఓ, డాక్టర్ పిజె.శ్రీనివాస్, ప్రెసిడెంట్ ఐఎంఎ, ఎస్‌వరుణ్, ఎపిరీజనల్ డైరెక్టర్ మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ కార్తీక్‌చంద్రదీప్ కన్సల్టెంట్ సర్జికల్ అంకాలజిస్ట్ మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ సీనియర్ మార్గదర్శకత్వంలో విజ్ఞానం నూతనత్వాలను పెంపొందించడానికి యువ ఔత్సాహిక సర్జికల్ అంకాల జిస్టులకు ఈ లక్ష్యమైన సమావేశం ఉపయుక్తమైనదని డాక్టర్ ఎస్.వి.ఎస్ దేవ్ అన్నారు. సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ కార్తీక్ చంద్ర మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్సలో శస్త్ర చికిత్స అత్యంత కీలకమన్నారు. సర్జికల్ అంకాలజిస్టులు ఈ రంగంలో సరికొత్త పురోగతులను అందిపుచ్చుకోవాలన్నారు. దాదాపు 200 మంది ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.విఎస్ బాపారావు, సెక్రటరీ ఐఎంఎ, డాక్టర్ కె.శిల్ప, అబ్జర్వర్ ఏపిఎస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ లాలాత్య సర్మ, 20 మంది సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులతోకలిసి ఏపి ఒఎన్‌కో సమ్మిట్-2024కి హాజరయ్యారు.

## పోషకాహార బిస్కెట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్‌ను విడుదల చేసిన సన్‌ఫీస్ట్

అల్లిపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త

పోషకాహారాన్ని అందించడంలో తమ సహకారాన్ని నొక్కి చెబుతూ పాలు గుడ్డును పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయడంలో ఐటిసి సన్‌ఫీస్ట్ సూపర్ ఎగ్‌మిల్క్ బిస్కెట్లను విడుదల చేసింది. వివిధ రంగాల కు చెందిన ప్రముఖ వ్యక్తులతో పెద్ద చర్చా కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ మదన్‌మోహన్ మైతి ఐడిఏ ఈస్ట్ జోన్ వైస్ చైర్మన్ డా.దులాల్‌చంద్రసేన్ క్లినికల్ న్యూట్రిషనిస్ట్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ డా.అనన్య భౌమిక్ సెలబ్రిటీ మామ్ కొనినికా బెనర్జీ, నరిసింగ్ స్కూల్స్ సమా వ్యవస్థాపకులు సీతకు అర్జున సిన్హా పాల్గొన్నారు. ఐటిసి సన్‌ఫీస్ట్ తమ తాజా ఉత్పత్తి ఆవిష్కరణ అయిన సన్‌ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్లను గుడ్‌నెస్ ఆఫ్ ప్రోటీన్‌తో పరిచయం చేసింది. సూపర్ కాంబో, సూపర్ టేస్ట్ అనే ట్యాగ్‌లైన్, వినియోగదారులకు గుడ్ ఫర్ యు ఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఐటిసి ఫుడ్స్ బిస్కెట్స్ కేక్స్ క్లస్టర్ సీఓఓ అలీ హారిస్ షేర్ ఈ సందర్భంగా చెప్పారు. భారతదేశం అంతటా రూ.5, రూ.10, రూ. 30 ధరల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## సూపర్ గోల్డ్ సీజన్-3లో సత్తా చాటిన యశ్వంత్ ప్రేమ

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఈనెల 7నుంచి 10వరకు థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగిన సూపర్‌గోల్డ్ సీజన్ -3 ఫైనల్లో విశాఖ యువకుడు తొలి రన్నర్‌గా నిలిచి తన ప్రతిభను చాటుకున్నాడు. తన అందం ప్రతిభ నైపుణ్యంతో అంతర్జాతీయ పోటీల్లో విజేతగా నిలిచాడు యశ్వంత్ ప్రేమ్ భారత ప్రతినిధిగా వరల్డ్ ఫైనల్స్ 2024పోటీల్లో పాల్గొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద బ్యూటీ ఈవెంట్స్ పేరుగాంచిన సూపర్ గ్లోబ్ సీజన్-3లో విశాఖ వాసి తొలి రన్నర్‌గా నిలవడం పట్ల పలువురు హర్షంవ్యక్తం చేశారు. యశ్వంత్ ప్రేమ తండ్రి పి. శోభనబాబు నగరంలో సినిమా విభాగంలో ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా విజేత మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. జివిఐఎల్ కోల్‌కత్తా లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో విజేతగా నిలవడాని ఇండియా ఎట్ ప్రతినిధిగా పాల్గొనాలని వివరించారు. ప్రిన్స్ ఆఫ్ ఏపి ఇండియా 2024లో నిలిచాన్నారు.

## టెక్నిక్, ఐడెంటిఫికేషన్ ఆఫ్ హాజార్ట్స్,రిస్క్ మేనేజ్మెంట్ ఇన్‌సేఫ్టీపై అవగాహన

మధురవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త



ప్రభుత్వ కెమికల్ కళాశాల నందు ప్రిన్సిపాల్ డా. కె వి రమణ ఆధ్వర్యంలో ఇండస్ట్రీయల్ సేఫ్టీ ఫైర్ సేఫ్టీ అండ్ కెమికల్ సేఫ్టీ స్టూడెంట్స్ ని ఉద్దేశించి అమర్‌రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ తిరుపతి సేఫ్టీ డిపార్మెంట్స్ హెడ్ ఆర్ ఎస్ఎన్ ఆర్ సురేష్ చే టెక్నిక్స్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ హాజార్డ్స్ అండ్ రిస్క్ మేనేజెంట్ ఇన్ స్టేఫ్ట్ అనే అంశం మీద గెస్ట్ లెక్చర్ అరేంజ్ చేశారు. ఈకార్యక్రమంలో స్టేఫ్టీ విద్యార్థులు పరిశ్రమలలో ప్రమాదాలను, విపత్తులను ఎలా నివారించాలి రిస్క్‌ని ఎలా మేనేజ్ చేయాలి అనే అంశంపై అవగాహన పెంచుకున్నారు. కార్యక్రమంలో సేఫ్టీ విద్యార్థులతో పాటు కళాశాల ప్రిని ్సపాల్ డా కె విరమణ సేఫ్టీ కోర్స్‌కోఆర్డినేటర్ ఏ. వరహాలు , వైజాగ్ స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ ఇన్ సేఫ్టీ మాధవ్ కుమార్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## ఘనంగా రిఫ్యూజ్ మినిస్ట్రీస్ యూత్ రిట్రీట్

జగదాంబ, ఆగస్టు 11, ప్రభాతవార్త




నగరంలో గల రిఫ్యూజ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెవరెండ్ శామ్ మింది ఆధ్వర్యంలో స్థానిక గొల్లలపాలెం పెంతెకోస్తు దేవాలయంలో యూత్ రిట్రీట్ ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి అతిథులుగా పాస్టర్ బెంజమిన్, పాస్టర్ వినోద్, పాస్టర్ జేమ్స్ యెహెజ్కేల్ పాల్గొని దైవసందేశాన్నిస్తు యవనసు ్తలు దేవుని సేవకు సమర్పించుకుని సరైన మార్గంలో నడవాలని సూచించారు. గౌరవ అతిధిగా హాజరైన న్యాయవాది ఎంజెజి రాజు యవనస్తులకు ఏవిధంగా నడుచుకొని మంచినడవడిక కల్గి దైవసేవలో ముందుకు వెళ్ళాలని పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా సుమారు 250 మంది యవనస్తులు యూత్ రిట్రీట్‌లో పాల్గొని దైవాశీస్సులు పొందారు. ఈ సందర్భంగా యవనస్తులకు పలు పోటీలను నిర్వహించి అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందచేసారు. కార్యక్రమంలో పాస్టర్ ప్రేమ్‌కుమార్, స్నేహప్రియ, మింది ఇశ్రాయిల్, బర్నబాస్, అహరోన్ ఆశీర్వాద్, ఆనా అబిగేల్ మింది, సోను, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతుల ప్రదానం

అగనంపూడి, ఆగస్టు 11, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వారుడ పెద్దమడకలో ఉన్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 10వ తరగతి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రశంసాపత్రం జ్ఞాపికలను అందజేస్తున్నారు. 2023-24సంవత్సరంలో కూడా అత్యధిక మార్కులు సాధించిన అగనంపూడి పినమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరుగురు విద్యార్థులకు నగదు బహుమతి ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేశారు. అలాగే మార్కులతో సంబంధం లేకుండా మంచి ప్రవర్తన గల ఇద్దరు విద్యార్థులకు కూడా జ్ఞాపికలను అందజేశారు. అలాగే మార్కులతో సంబందం లేకుండా మంచి ప్రవర్తన గల ఇద్దరు విద్యార్థులకు కూడా జ్ఞాపిక ప్రశంసా పత్రంను అందజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టుకు అనేక సహాయ సహకరాలందిస్తున్న గవర నరసింహారావు అగనంపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయరాలు కృష్ణవేణిపినమడక హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు భీమ శంకరన్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు వానపల్లి వెంకటరమణ ట్రస్ట్ చైర్మన్ మరా మస్తాన్‌రెడ్డి, కార్యదర్శి జామి గణేష్, వ్యవస్థాపకుడు గుదే సుశీలగజేంద్రరావు ప్రధాన సలహాదారు పట్టా రామ అప్పారావు ప్రతినిధులు కడిమి హనుమంతురావు లక్కరాజు రాము ఉమామహేశ్వరరావు, బొండా ఈశ్వరరావు, శ్రీనివాస్, పూడి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాప్రసాద్ పండాకు 'ప్రతిభ గాన కళారత్న అవార్డు'

జగదాంబ, ఆగస్టు 11, ప్రభాతవార్త



ప్రతిభ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో 40 మంది కళాకారులకు కళారత్న అవార్డులు అందచేసారు. దీనిలో భాగంగా గాయకుడు దుర్గాప్రసాద్ పండాకు మంచి గాయకుడిగా గుర్తించి 'ప్రతిభ గాన కళారత్న అవార్డు'ను అందచేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ దాడిసత్యనారాయణ మాట్లాడుతూ అవార్డులు మరింత భాధ్యతను పెంచుతాయన్నారు. కార్యక్రమంలో అడవిరాజు, భాస్కర్‌భట్ల, డైరెక్టర్ రవితేజ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వెలమలకు ప్రాధాన్యత నివ్వాలి

### -సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లగుడు గోవిందరావు

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఆర్థిక సామాజిక విభిన్న రంగాల్లో వెలమ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆదివారం నగరంలోని డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో భర్తీ జరగనున్న నామినేటెడ్ పోస్టుల్లో వెలమకు అధిక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు ఎంతో కాలంగా వెలమలు వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా వెలమ సామాజిక వర్గానికి బీసీ డీ జాబితా నుంచి బీసీ-ఏ జాబితా నుంచి బీసీ-ఏ జాబితా లో చేర్చాలని మండి పడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో వెలమ సంక్షేమ భవనాలకు స్థలం కేటాయించాలని కోరారు. అదేవిధంగా వెలమ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పై డిమాండ్లు విషయమై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర మంత్రులతో భేటీ అయి తమసమస్యలను వారికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి పెదిరెడ్ల సత్యం, కార్యదర్శి పెదిరెడ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ మహాశిల్పంపై దాడి చేసినవారిని అరెస్టు చేయాలి

జగదాంబ, ఆగస్టు 11, ప్రభాతవార్త



విజయవాడలో చారిత్రాత్మకంగా నెలకొలిసన అంబేడ్కర్ మహాశిల్పంపై పలువురు దుండగులు దాడిచేయటాన్ని నవయానం బహుజన సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి కొత్తపల్లివెంకటరమణ తీవ్రంగా ఖండించారు. నగరంలోని బుల్లయ్య కళాశాల దరి అంబేడ్కర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఘటన జరిగి మూడురోజులు అవుతాన్న దుండగులను అరెస్టు చేయలేదంటే అనేక అనుమానాలకు తావిస్తున్నాయని మండిపడ్డారు. విజయవాడ నగరం నడిబొడ్డున అంబేడ్కర్ మహాశిల్పంపక్కనే పోలీస్ కమిషనర్ కార్యాలయం, దగ్గరలోనే గవర్నర్ బంగ్లా, కలెక్టర్ కార్యాలయం ఉన్నప్పటికి అంబేడ్కర మహాశిల్పానికి రక్షణ కలి ్పంచలేని దారుణమైన స్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఉద్దేశ్యపూర్వకంగానే దుండగులు కరెంట్‌ను కూడా తొలగించి ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎన్. ధర్మారావు, జాయింట్ సెక్రటరీ ఎస్.ఎ.రావు, భారత నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షుడు వై.నూకరాజు, ఆర్ఎస్.నారాయణ, ఎస్.నూకరాజు, ఎం.అప్పారావు, పెయ్యల సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

## మధురంగా సాగిన భక్తిజ్ఞాన నామ సంకీర్తన యజ్ఞం

జగదాంబ, ఆగస్టు 11, ప్రభాతవార్త



గ్రేటర్ విశాఖ పరిధిలోగల శ్రీకుసుమహరనాధ ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహజంచిన భక్తిజ్ఞాన నామ సంకీర్తన యజ్ఞం మధురంగా జరిగింది అనకాపల్లి శ్రీకుసుమ హరనాధ మహిళా సమాజం , వివిధ ప్రాంతాలకు చెందిన భక్తబృందాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీకుసుమహరనాధల భక్తిగతాలను షోడ సాక్షరి నామాన్ని మధురంగా గానం చేసారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో స్వర్గీయ కె.కనకరాజు, స్వర్గీయ కె.సత్యవతి ఆశ్రమ అభివృద్ధికి జీవితకాలంలో తమ వంతుగా అందించిన నిస్వార్థ సేవలను కొనియాడారు. ఆశ్రమ అద్యఓఉలు బివి బాబాజీ, కార్యదర్శిఆర్‌విఎస్ రమేష్, కోశాధికారి ఎస్.అన్నాజీరావు, సంయుక్తకార్యదర్శి కె.మంగరాజు, ఆశ్రమ ప్రతినిధి బి.శివసీతారాం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ పంద్రాగస్టు వేడుకలకు ప్రత్యేక అతిథిగా మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టమ్మ

పాడేరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:





అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు పంచాయతీని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పంచాయతీ సర్పంచ్ లంకెల చిట్టమ్మ సేలను గుర్తించి ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఒక సారి, రెండు సార్లు మినుములూరు ఉత్తమ పంచాయతీగా రెండు సార్లు అవార్డులను సర్పంచ్ చిట్టమ్మ అందుకున్నారు. పంచాయితీ అభివృద్ధికి ఎంత గానో శ్రమిస్తున్న సర్పంచ్ చిట్టమ్మ సేవలను గుర్ ్తించి రాష్ట్ర పంచాయితీరాజ్ ఈమె కృషి పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈనెల 15వ తేదీన దేశ రాజదాని న్యూఢిల్లీ ఎర్రకోటలో నిర్వహించనున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నుంచి రాష్ట్రం నుంచి వివిధ స్థాయిలలో ఉన్న ఐదుగురు మహిళా పంచాయితీ రాజ్ సంస్థల మహిళా ప్రతినిధులతో పాటు వారి జీవిత భాగస్వామ్యులతో వేడుకలకు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఏకైక మహిళా సర్పంచ్‌గా చిట్టమ్మ ఎంపికయ్యారు. దీంతో ఏజెన్సీలోని పంచాయతీ సర్పంచులు, మినుములూరు పంచాయితీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రాణాపాయస్థితిలో 'గిరిజన వివాహిత'

### వైద్యచికిత్సకు'దాతల'సాయం కోసం ఎదురుచూపు

కొయ్యూరు, ఆగస్టు11, ప్రభాతవార్త



అంతవరకు ఎంతో ఆరోగ్యంగా ఉన్న ఓ వివాహిత అకస్మాత్తుగా అనారోగ్యానికిగురై, కాళ్లుచేతులు పనిచేయక, మాటరాక ప్రాణాపాయస్తితిలో మంచం పట్టిన అరుదైన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఆడాకుల పంచాయితీ, కిష్టారం గ్రామానికి చెందిన గిరిజన వివాహిత రేగందేవి(26) ఇంతవరకు ఆరోగ్యంగానే ఉన్నప్పటికీ ఈనెల8న అకస్మాత్తుగా అనారోగ్యానికి గురవడంతో కాళ్లు, చేతులు పనిచేయలేదు. అందేగాక నోటివెంట మాటకూడా రాని అపస్మారకస్థితిలోనికి వెళ్లిపోయింది. దీనితో కుటుంబీకులు వైద్యులను సంప్రదించగా నరాల సంభంధిత వ్యాధి ముదరడంతో ఈ పరిణామం సంభవించిందని, త్వరితగతిన వైద్యచికిత్స చేసేందుకు రూ.6 లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పడంతో కుటుంబీకులు అంత ఆర్థికస్థోమతలేక ప్రస్తుతం కెజిహెచ్‌లో చేర్చారు. ప్రస్తుతం వివాహిత రేగందేవి ప్రాణాపాయస్థితిలో ఉంది. కాగా మెరుగైన వైద్యచికిత్స చేయించేందుకుగాను దాతలు ముందుకొచ్చి తోచిన సాయంచేసి ఆదుకోవాలని, 8331082986 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలని బాధిత కుటుంబీకులు ప్రాధేయపడుతున్నారు.

## డిఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు : ఎంపిడివో

కొయ్యూరు, ఆగస్టు11, ప్రభాతవార్త




రాష్ట్రప్రభుత్వం డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టుభర్తీకై సన్నాహాలు చేస్తున్న నేపధ్యంలో గిరిజనయువతీ, యువకులకు పాడేరు ఐటిడిఏ ద్వారా డిఎస్సీకై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు పాడేరు ఐటిడిఏ పిఒ అభిషేక్ ప్రకటించినట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య తెలిపారు. ఈమేరకు డిగ్రీ, బియిడి/ ఇంటర్ మరియు డిఇడి, టెట్ ఉత్తీర్ణతపొందిన అర్హులైన గిరిజన యువతీ, యువకుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్టు ఎంపిడిఒ వివరించారు. విశాఖపట్నం టిసిఆర్ అండ్‌టిఎంలో ఈ ఉచిత శిక్షణ అందిం చనున్నట్టు, ఈనెల12 నుండి 17 వరకు కార్యాలయ పనిదినములలో ఐటిడఏ కార్యాలయ ప్రత్యేక కౌంటర్‌లో ధరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. మహిళలకు 33 1/3శాతం రిజర్వేషన్ కల్పించ నున్నట్టు తెలిపారు. అభ్యర్థుల మార్కులనుబట్టి మెరిట్‌లిస్టు ఫైనల్‌చేసి ఈనెల20న ఐటిడిఏ కార్యాలయ నోటీసుబోర్డులో ప్రదర్శించనున్నట్టు తెలిపారు. ఎంపికకాబడిన సుమారు 300 మంది గిరిజన యువతీ, యువకులకు 75నుండి 90 రోజులపాటు ఉచితభోజన, వసతి సౌకర్యాలతో అనుభవ జ్ఞులైన శిక్షకులతో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. కావునా అర్హులైన అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని, మరిన్ని వివరాలకు 08935 250833 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## ఆధార్ సేవల కోసం గిరిజనుల ఇక్కట్లు

రాజవొమ్మంగి, అగష్టు 11, ప్రభాతవార్త




లబ్బర్తి, దూసరపాము, జెడ్డంగి సచివాల యాల్లో ప్రభుత్వ ఆధార్‌సెంటర్లు గత ప్రభుత్వం లో మంజూరైనాయి. సాంకేతిక కారణాలతో పనిచేయకపోవడంతో గిరిజనులు ఆధార్ సేవల కోసం ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు ఆవశ్యకతపై ప్రస్తుత మండల అభివృద్ధి అధికారి యల్.యాదగిరేశ్వరరావు జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళామన్నారు. మండలపరిషత్‌లో నిర్వహించిన మండలస్థాయి అధికారులు సమావేశంలో లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు రంపచోవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి ఆధార్ ఇబ్బందులపై వివరించారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. మండలంలో సచివాలయ ఉద్యోగులు నిర్వహించిన ఆధార్ సర్వేలో 9,889 మంది ఆధార్ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వారిలో 8,253 మంది ఆధార్ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉందని వెల్లడించారు. ఆధార్ పొంది పదేళ్ళు పూర్తయినవారు ఖచ్చితంగా అప్‌డేట్ చేయించుకోవాలని అంటున్నారు. వీరంతా అప్‌డేట్‌కు వ్యక్తిగత వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఈసమయంలో విద్యుత్, ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటే అప్‌డేట్ అయ్యే అవకాశం ఉంది. ఎనిమిది వేల మందికి అప్‌డేట్ సమస్య తీరడం కష్టతరమే. ఇదే కాకుండా 350 మంది నూతన ఆధార్‌కు నమోదు చేసుకోవాలి. పేర్లు, చిరునామా, పోటోలు తేడా మార్పు చేసుకోవాల్సినవారు 930 మంది ఉన్నారు. సచివాలయ ఆధార్ సెంటర్లులో సమస్యలు పరిష్కారానికి వచ్చి చూడాల్సిన అధికారులు రావడం లేదని సమాచారం. ఈపరిస్థితులను ఉన్నతస్థాయి అధికారులు గమనించి సచివాలయ ఆధార్‌సెంటర్లను వినియోగంలోకి తేవాలని గిరిజన ప్రజలు జిల్లాకలెక్టర్ దినేష్‌కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె.సింహాచలంను కోరుతున్నారు.

## జెడ్డంగి జాతీయ రహదారి పనుల్లో తూరలు వేయక ఇబ్బందులు

రాజవొమ్మంగి, అగష్టు 11, ప్రభాతవార్త



జెడ్డంగి గ్రామంలో 516 ఈ జాతీయ రహదారి పనుల్లో భాగంగా పోలీస్‌స్టేషన్ సమీప ఏడూళ్ళమ్మతల్లి ఆలయం వద్ద కల్వర్టును నిర్మించారు. భారీగా ఈకల్వర్టుకు వద్ద చేరే వృధా నీరు బయటకు వెళ్ళడానికి గోతులు తీసి వదిలివేసారు. అదే ప్రాంతం నుండి చైతన్యనగర్ ఎస్టీకాలనీకి వెళ్ళేడానికి రహదారి ఉంది. ఈఅసంపూర్తి పనులుపై జెడ్డంగి సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సబ్‌కలెక్టర్‌కు గ్రామస్థులు సమస్యలను తెలిపారు. అప్రోచ్ రోడ్ల సమస్యను కూడా వెల్లడించారు.కాని నేడు ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ప్రజలు అంటున్నారు. వృధా బయటకు వెళ్ళడానికి తూరలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పంద్రాగస్టుకు ప్రభుత్వం నిధులు కేటాయించడంపై హర్షం

కూనవరం, ఆగష్టు 11, ప్రభాతవార్త :

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించడానికి గానూ రాష్ట్ర ప్రభుత్వం మైనర్ పంచాయతీలకు రూ.10వేల రూపాయలు, మేజర్ పంచాయతీలకు రూ.25వేల రూపాయలు నిధులు కేటాయిసు ్తన్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించడం పట్ల సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు జీఓ విడుదల కావడం కూడా జరిగింది. 2011 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం ఐదువేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10వేల రూపా యలు, ఆపైన ఐదువేల పైబడి జనాభా ఉన్న మేజర్ పంచాయతీలకు రూ.25వేల రూపాయలు జనరల్ ఫండ్ నుండి ఖర్చు చేయవచ్చునని జీఓలో వివరించడం జరిగింది. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం మైనర్ పంచాయతీలు స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26 రిపబ్లిక్ డేలకు కేవలం రూ.100 మాత్రమే ఖర్చు చేసే వెసులుబాటు ఉండేది. మేజర్ పంచాయతీలు రూ.250 రూపాయలు ఖర్చు చేసే వెసులుబాటు ఉండేది. ఒకేసారి రూ.100 ఇసున్న మొత్తాన్ని రూ.10వేలు, రూ.250 ఇస్తున్న మొత్తాన్ని రూ.10వేలు, 250 రూపాయలు ఇస్తున్న మొత్తాన్ని రూ.25వేల ప్రకటించడం పట్ల సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూనవరం మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కూనవరం మేజర్ గ్రామ పంచాయతీ అయినా 2011 జనాభా లెక్కల ప్రకారం 4792 మంది మాత్రమే ఉండటం వల్ల రూ.10వేల మాత్రమే జనరల్ పంథ్ నుంచి నిధులు ఖర్చు చేయవచ్చు.

### పంచాయతీల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- కూనవరం సర్పంచ్ హేమంత్**



పంచాయతీల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో పంచాయతీల అభివృద్ధి సాధించడం జరుగుతుందని కూనవరం సర్పంచ్ హేమంత్ అన్నారు. గత ప్రభుత్వంలో కేంద్రప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు రాకుండా ఇతర వాటికి మళ్లించడం వలన పంచాయతీలు అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, డిప్యూటీ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 12 ఆగస్టు, 2024




# ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరేద్దాం

● జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

ప్రతి ఇంటిపై ప్రతి పౌరుడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని భారత స్వాతంత్ర్య సంబరాలకు స్ఫూర్తి ని కలిగించాలని జీవీఎంసీ కమిషనర్ పి సంపత్‌కుమార్ విశాఖ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో భారత త్రివర్ణ పతాకాన్ని చేతపట్టి విశాఖ నగర ప్రజలకు స్ఫూర్తి నిచ్చారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2024 ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతదేశమంతా ఆగస్టు 9వ తేదీ నుంచి 15వకు హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహిస్తుందని విశాఖ నగర ప్రజలుందరూ జీవీఎంసీ యంత్రాంగం అంతా ప్రతి ఇంటిపైన భారత త్రివర్ణ పతాకం ఎగురవేస్తూ సెల్ఫీ ఫోటో తీసికొని హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొని హెచ్‌టిటిపిఎస్:// హరంగాతిరంగా.కమ్/ వెబ్సైట్లో నమోదు చేసి అప్లోడ్ చేయాలని భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రతి పౌరుడు పాల్గొంటూ స్ఫూర్తిని కలిగించాలనిఆదివారం కమిషనర్ తన క్యాంపు కార్యాలయంలో భారత త్రివర్ణ పతాకాన్ని చేతపట్టి స్ఫూర్తిని కలిగిస్తూ విశాఖ నగర ప్రజలందరికీ ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.



## వేపాకుల అలంకరణలో
# నూకాంబికమ్మ

● తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులు

అనకాపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన నూకంబిక అమ్మవారు వేపాకుల అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానంలో శ్రావణమాసం భాను సప్తమి, ఆదివారం సందర్భంగా అమ్మవారిని వేపాకులతో అలంకరణ చేశారు. విశిష్ట అలంకరణతో ఉన్న అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సెవెన్‌హిల్స్ ఆసుపత్రిలో...
# అగ్నిప్రమాదం

● భయంతో పరుగులు తీసిన సిబ్బంది
● మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
● ఘటనా స్థలాన్ని పరిశీలించిన సిపి బాగ్చి








8లో

# ఆర్థిక రాజధానిగా విశాఖ

దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ





విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

విశాఖ ఆర్థిక రాజధానిగా అబివృద్ధి సాధిస్తుంది అని దక్షిణ నియోజకవర్గం నగర అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. సీతమ్మపేట దరి రాజేం ద్రనగర్‌లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు పార్టీ ప్రారంభోత్సవంలో ప్రముఖ డైరెక్టర్ మోహన్ రమేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యేలు పెద్దలు విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్యే గణబాబు, తాతారావు, ఉషాకిరణ్ , సుధాకర్, శివకుమార్ రెడ్డి ,ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు అని తెలిపారు. విశాఖ పేదలు, పార్టీ వర్గాలకు ఉదయం 8నుంచి రాత్రి 8వరకు ఇక్కడ నాయకులు అందుబాటులో వుంటారు. రాష్ట్రంలో అద్భుతమైన పాలన సాగుతోంది వైసీపీ పాలనను ప్రజలు ఎలా ఓడించారు అన్నది తెలిసిందే అన్నారు. ప్రజలు రాష్ట్రంలో కూటమి విజయంతో దీపావళి చేసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలన ఎలా వుంటుందో ప్రజలకు తెలిసిందే ప్రధాని మోడీ సహకారంతోను పరిపాలన చూపిస్తున్నారు. విశాఖ అభివృద్ధికి బాటలు వేస్తున్నాము భోగాపురం ఎయిర్ పోర్టు, పోలవరం ప్రాజెక్టు సాకారం – మిగతా 6లో

## బ్రాండిక్స్ అపెరల్ సిటీ ఆధ్వర్యంలో
# 130 వ ఉచిత కంటి వైద్యశిబిరం



6లో

# కొనసాగుతున్న వలసల పర్వం

● ఏటికొప్పాక వైసిపి ఎంపిటిసి అచ్చినాయుడు జనసేనలో చేరిక
● కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎలమంచిలి ఎమ్మెల్యే విజయ్‌కుమార్



8లో

# గెడ్డలో నవజాత శిశువు మృతదేహం

● జివిఎంసి 58వ వార్డు రాంనగర్‌లో దారుణం
● కేసు నమోదు చేసిన మల్కాపురం పోలీసులు



9లో

## రౌడీ, సస్పెక్ట్ షీటర్స్ ..
# కదలికలపై దృష్టి పెట్టండి

● గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి శంఖబ్రత బాగ్చి




8లో

## అనకాపల్లిలో ఎలియన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ప్రారంభం

అనకాపల్లి, ఆగస్టు, 11, ప్రభాతవార్త



పట్టణంలో ఎలియన్స్ మెయిన్ క్లబ్ ను అనకాపల్లి శాఖ ఆదివారం ప్రారంభించారు. శ్రీ గ్రంధి కన్నయ్య పంతులు హాల్లో జరిగిన క్లబ్ సర్వసభ్య సమావేశంలో పట్టణ ఎలియన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా జిల్లా వైస్ గవర్నర్ అల్లూరి ఉషారాణి నూతన క్లబ్ ప్రారంభించారు. క్లబ్ నూతన అధ్యక్షుడుగా కడిమిశెట్టి పి.వి స్వామి, కార్యదర్శిగా కె వి సత్యనారాయణ, కోశాధికారిగా వి ఎన్ కె హరనాథ్, ఉపాధ్యక్షులుగా కే శ్రీనివాసరావు, పిఎస్వి రవికుమార్, జాయింట్ సెక్రెటరీగా పి శంకర్, వీరితోపాటు మరో 13 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ ఆఫీసర్ బి తిరుపతి రాజు పాల్గొని నూతన కమిటీ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. 50 మంది సభ్యులతో అనకాపల్లి ఎలియన్స్ క్లబ్ ఏర్పడినది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, ఎలియన్స్ క్లబ్ అనకాపల్లిలో ప్రారంభించడం ఆనందంగా ఉందని, దీని ద్వారా అనేక సేవా కార్యక్రమంలు చేపడతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమములో క్లబ్ ప్రతినిధులు. ఎం విశ్వేశ్వరరావు, ఎస్ మహేశ్వర రావు, కే రాజేశ్వరరావు, కడిమి శెట్టిగాంధీ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చాపరాయిలో కిట కిట లాడిన పర్యటకులు

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 11, ప్రభాతవార్త



ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం కావడంతో పర్యటక ప్రాంతాలను తిలకించేందుకు మైదాన ప్రాంతంలో నుంచి కుటుంబ సమేతంగా తరలివచ్చి చాపరా యి జలపాతం తిలకించి, గెడ్డలో స్నానాలు చేస్తూ కుటుంబ సమేతంగా ఉల్లాసంగా గడుపుతున్నారు. గిరిజన సంప్రదాయ ప్రకారం దింసా నృత్యాన్ని తిలకిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్న పర్యటకులు.

## అందరి సహకారంతో వార్డ్ అభివృద్ధికి బాటలు

### 64వ వార్డ్ కార్పొరేటర్ బి ఎన్ మూర్తి పాత్రుడు

గాజువాక, ఆగస్టు, 11, ప్రభాతవార్త



జీవీఎంసీ 65 వ వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దే%శీ%దుకు అందరి సహకారం అవసరమని వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు. ఇటీవల తెదేపాలో చేరిన ఆయనను వార్డులోని కార్యకర్తలంతా కలిసి అభినందనలు తెలియజేశారు. పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఆదివారం వార్డ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. తెదేపా,జనసేన,భాజపా కార్యకర్తలందరినీ కలుపుకొని వార్డులో అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారు. తాను అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ళలో రాజకీయాలకు అతీతంగా పనులు చేపట్టానని గుర్తు చేశారు. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఇటీవల ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుని,జీవీఎంసీ కమిషనర్ ని కోరినట్లు తెలిపారు. త్వరలో కార్యకర్తలందరితో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షులు రట్టి వాసు,జయమ్మ, అంగకృష్ణ,రట్టి సంతోష్, యాదగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కలప తరలింపు

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 11, ప్రభాతవార్త



మారుమూల ప్రాంతం గుంటసీమ ఏరియాలో ఒడిశా వసూలు గ్రామాల్లో చేరుకుని సిల్వర్ చెట్లను కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్నారు. ఒడిస్సా ప్రాంతానికి చెందిన వ్యాపరులు సిల్వర్ చెట్లను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సిల్వర్ మొక్కలు పెంచాలని పాడేరు ఐటిడిఏ ద్వారా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రైతులకు పంపిణీ చేస్తుంటే అందులో కాపీ మిర్యాలు సాగు చేయాలని ఐటీడీఏ ప్రోత్సహిస్తుంటే వాటిని ఆర్థికంగా ఎదగాలని ఐటీడీఏ చెప్పిన చెట్లును నరికి విక్రయిస్తున్నారు. ఎటువంటి పర్మిట్లు పొందకుండా ఆంధ్ర నుంచి అక్రమంగా ఒడిసెక్కు తరలిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతోనే కలప అక్రమంగా తరలిపోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే పర్మిషన్లు లేకుండా తరలిస్తున్న వాటిని అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

## ఫౌండేషన్ సేవలు ప్రసంశనీయం

నక్కపల్లి, ఆగస్టు, 11, ప్రభాతవార్త



స్పందన చేయూత ఫౌండేషన్ సేవలు ప్రసంశనీయం అని సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ అన్నారు. నక్కపల్లికి చెందిన పెదపూడి కిరణ్ కుమార్ కుటుంబం కు గత ఏడాది మే నెలలో రోడ్ ప్రమాదం జరిగి కుమారుడిని కోల్పోయి , తనతో పాటు భార్య , కుమార్తెకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇప్పటికీ కిరణ్ కుమార్ ఇంటి వద్దే కదలలేని స్థితిలో ఉన్నారు.విషయం తెలుసుకున్న స్పందన చేయూత ఫౌండేషన్, విశాఖపట్నం వారు మరికొంత మంది మిత్రులు కలిసి 36,500 నగదు, ఒక నెలకు సరి పడే నిత్యావసర వస్తువులు నక్కపల్లి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, స్థానిక పెద్దలు లయన్ ఆలపాటి సుబ్బారావు చేతులు మీదుగా అందచేసారు. ఈ సందర్భంగా సీఐ విజయ్ కుమార్ ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు. లయిన్ ఆలపాటి సుబ్బారావు మాట్లాడుతూ నక్కపల్లి మండలం లో ఫౌండేషన్ ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తుందని, 800 సభ్యులు వున్నారని, పేద విద్యర్థులకు సంవత్సరానికి 50 మందికి స్కాలర్షిప్ , 50 మందికి వైద్య సహాయం, గిరిజనులకు సహాయం, ఆశ్రమాల్లో పేదలకు నిత్య అన్నదానం, మహిళలకు ఉచిత కుట్టి శిక్షణా శిబిరం కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఈపూరి బుచ్చిరాజు, బిశెట్టి శివాజీ, రాజేశ్వరరావు, అమరలింగేశ్వరావు , యచేంద్ర, గురు భవానీ దవరసింగి రాంబాబు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి భజన మండలి వారిచే ఉచిత టైలరింగ్ , ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ..

కసింకోట ఆగస్టు, 11, ప్రభాతవార్త



మహిళలు ఆర్థికంగా బలపడడం కోసం శ్రీ సత్యసాయి భజన మండలి వారు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ లో ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదివారం మధ్యాహ్నం కసిరెడ్డి అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా సంస్థలో మొదటి బ్యాచ్ ప్రారంభిస్తున్నామన్నారు. ఈ శిక్షణ 40 రోజులు ఉంటుందని క్రమశిక్షణతో, పట్టుదలతో మహిళలు ఈ శిక్షణలో పాల్గొని మీ కుటుంబానికి ఆసరాగా మీ వంతు సహకారం అందించడానికి ఈ శిక్షణ తోడ్పడుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే 30 మంది మహిళలు తమ పేర్లు నమోదు చేసుకున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఇంచార్జ్ అన్నం శివ రాజశేఖర్, సేవా దళ్ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యస్వామి, శిక్షకులు నాగమణి, హేమ కన్వీనర్ డాక్టర్ వెంకటరావు, పాల్గొన్నారు.

## రౌడీ , సస్పెక్ట్ షీటర్స్ కదలికలపై దృష్టి పెట్టండి

- స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండకూడదు
- పెండింగ్ కేసులను తక్షణం పరిష్కరించండి
- ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి
- ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలి
- గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్, ఆగస్టు, 11, ప్రభాతవార్త







రౌడీ , సస్పెక్ట్ షీటర్స్ కదలికలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఆదివారం ఆయన గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు, స్టేషన్ ఆనుకొని ఉన్న ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ తో పాటుగా, మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, స్టేషన్ లో ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు . సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అలాగే సిబ్బందికి కుటుంబం , ఉద్యోగం పరమైన సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొన్నారు. కేసులను పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు. క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు , సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆయన స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న పూర్ణా మార్కెట్ వంటి ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. బ్లూ కోట్స్, ట్రాకోట్స్ పని తీరు పరిశీలించారు. ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను నిత్యం చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి, తగు ఆదేశాలు జారీచేశారు.గోపాలపట్నం శివారు ప్రాంతాల్లో దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలన్నారు. క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసీక్యూషన్ కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియ జేశారు .

## శ్రీశైలం ఎమ్మెల్యేను కలిసిన మత్స్యకార సంఘం నాయకులు

నక్కపల్లి, ఆగస్టు, 11, ప్రభాతవార్త



మత్స్యకార సమస్యల పరిష్కారం కోసం శ్రీశైలం నియోజక వర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని నియోజకవర్గం మత్స్యకార సంఘం నాయకులు కలిసి తమ సమస్యలు తెలిపారు. గత కొంత కాలంగా రాజయ్యపేట, బొయపాడు, డిల్ పురం గ్రామాల మత్స్యకారుల ఇబ్బందులు , పడుతున్న సమస్యల తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి కొంత సమయం వేచి ఉండాలని, ఈ సమస్యకి మీకు శాశ్వత పరిష్కారం చేస్తానని పాయకరావుపేట నియోజవర్గ మత్స్యకార నాయకులకు భరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోసల తాతారావు, బొంది కాశీవిశ్వనాద్, కారే క్రిష్ణ, వాసపల్లి అదివిరాజు, పిక్కి రాంబాబు, పిక్కి దేముడు, పిక్కి గంగరాజు, పిక్కి కొదండరావు, బొంది బాబురావు, వాసపల్లి రాము, వాసపల్లి బంగారాజు, మరియు మత్స్యకార తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నుండి జనసేనలోకి కొనసాగుతున్న వలసలు...

ఎలమంచిలి, ఆగస్టు, 11, ప్రభాతవార్త

ఎలమంచిలి మండలం ఏటికొప్పా క గ్రామం వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ సభ్యులు నగిరెడ్డి అచ్చినాయుడు ఆ పార్టీని వీడి అచ్యుతాపురం లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఇప్పటికే మండలంలోని పలువురు ఎంపీటీసీలు సర్పంచులు జనసేనలోకి చేరుతున్నారు ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాసరావు ఎలమంచిలి వైస్ ఎంపీపీ రాజాన్ శేషు తదితరులు పాల్గొన్నారు

## గ్రంధాలయంలో చదవటం మాకు ఇష్టం

గొలుగొండ ఆగస్టు, 11, ప్రభాతవార్త



గొలుగొండ శాఖా గ్రంధాలయంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నిర్వహించారు. ఆదివారం సెలవు దినంలో పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు గ్రంథాలయ అధికారి రాజబాబు స్థానిక వి ద్యా ర్థు ల ను గ్రం థా ల యా ని కి తీసుకువచ్చి చదవటంపై మక్కువ పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. సెలవు దినంలో విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువుకునేందుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గ్రంథాలయంలో ఉన్న వివిధ కథల పుస్తకాలు దేశ ఇక విషయాలు విద్యార్థులు తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం

- భయంతో పరుగులు తీసిన సిబ్బంది
- మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీపీ శంఖబ్రత

విశాఖ క్రైమ్, ఆగస్టు, 11, ప్రభాతవార్త



విశాఖ నగరంలోని సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో ఆస్పత్రి సిబ్బంది భయంతో పరుగులు తీశారు. 5వ అంతస్తు అడ్మిన్ బ్లాక్?లో మొదలైన మంటలు.. ఇతర బ్లాకుల్లోకి వ్యాపించాయి. ఈ క్రమంలో ఆస్పత్రిలో ఉన్న పేషంట్లకు ఇబ్బంది తలెత్తకుండా ఆస్పత్రి సిబ్బంది చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు..ప్రమాద ఘటనా స్థలాన్ని నగర కమీషనర్ శంఖబ్రత బాగ్జీ సందర్శించారు..వివరాల్లోకి వెళితే సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో ఆదివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. ఆరో అంతస్తులోని అడ్మిన్ బ్లాక్ లో మొదట మంటలు చెలరేగాయి. దట్టమైన పొగ బయటకు వస్తోంది. వెంటనే అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది భవనంలో ఉన్న పేషంట్స్ను బయటకు తరలించారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఆసుపత్రిలోకి ఇతర బ్లాక్ కి మంటలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ ప్రమాదంలో రోగులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాలి: పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్జీ**

ఆసుపత్రుల్లో తరుచు అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం బాధకరం అని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్జీ అన్నారు..అగ్నిమాపక సిబ్బంది సకాలంలో మంటలను అదుపు చేశారన్నారు..హెచ్ఆర్ డిపార్ట్?మెంట్?లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుందని.. ప్రమాదం జరిగిన వెంటనే రోగులకు ఏమీ జరగకుండా వేరే వార్డులకు షిఫ్ట్ చేసారని అన్నారు. అనేక మంది ప్రాణాలు రక్షించుకోవాడానికి ఆసుపత్రులకు వస్తారనీ, వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు. నిర్లక్ష్యం వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాలని కమీషనర్ హెచ్చరించారు. ఇప్పటికైన మిగిలిన ఆసుపత్రులు సెఫ్టీ ఆడిట్ చేసుకుని అంతా సరిగా ఉందా లేదా చెక్ చేసుకోవాలని సూచించారు.అనంతరం ఫైర్ సేఫ్టీ అధికారి రేణుకయ్య మాట్లాడుతూ మంటలు అదుపులోకి వచ్చాయన్నారు. నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపు చేసామని తెలిపారు. స్కై లిఫ్ట్ ద్వారా నేరుగా ప్రమాదం జరిగిన అంతస్తులోనే వాటర్ స్ప్రే చేసామని చెప్పారు. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.. ఆసుపత్రిలో పెషేంట్లకు ఇబ్బంది లేకుండా ఆపరేషన్ పూర్తి చేసామని ఆయన తెలిపారు

## మెకానిక్ నాగరాజు కుటుంబానికి ఆర్థికసాయం చేసిన కోసూరి మూర్తి

భీమునిపట్నం ఆగస్టు, 11, ప్రభాతవార్త



స్థానిక తెలుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీమున్సిపల్ కౌన్సిలర్ కోసూరి రాంబాబు ద్వితీయ పుత్రుడు కోసూరి మూర్తి జన్మదినోత్సవం సందర్భంగా సే వాకార్య క్రమాలలో భాగంగా శనివారం శ్రీ వేంకటేశ్వర కాలనీలో నివసిస్తున్న మెకానిక్ నాగరాజు గత నెల 10వ తేదీన అనారోగ్య కారణం గా అకస్మాత్తుగా మృతి చెందారు.వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్న కోసూరి మూర్తి,వారి సభ్యులకు ఆర్థిక సాయం 5000/రూ.లు నగదు రూపంలో అందజేసారు.ఈ కార్య క్రమం లో తెలుగుదేశం పార్టీ ఫస్ట్ వార్డ్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కోసూరి రాంబాబు,వెంకటేష్, గిడుతూరి శ్రీను,పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశం

పాడేరు, ఆగస్టు, 11, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1985- 1986 సం..లో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆత్మీయ కలయిక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ ఆత్మీయ కలయికలో పూర్వ విద్యాభ్యాసాన్ని పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సరదాగా పూర్వ విద్యార్థులు గడిపారు.ఈ సందర్భంగా ప్రస్తుతం వారి వారి జీవితాలు,వారి వృత్తులను పరిచయం చేసుకుంటూ సరదాగా పూర్వవిద్యార్థులు గడిపారు.ఈ అత్మీయ కలయికలో 25 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాలనుంచి పాడేరు వచ్చి ఒక రోజంతా సరదాగా గడిపారు.ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశాన్ని స్థానికంగా ఉన్న వేయ్యాకుల సత్యనారాయణ,డోకుపర్తి అప్పలరాజు(మూర్తి), ఇమ్మిడశెట్టి అనీల్ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు.

## అగ్ని ప్రమాదానికి గురి అయిన కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

భీమునిపట్నం ఆగస్టు, 11, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం మజ్జివలస గ్రామం ఎస్సీ కాలనీ లో గత ఐదు రోజుల కిందట పేద కుటుంబానికి చెందిన బోనిల త్రినాద్ నివాసం పూర్తిగా అగ్నిప్రమాదంలో కాలిపోవడం జరిగింది. పార్టీ ఆదేశాలు మేరకు ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ కూటమి కుటంబ సభ్యులు ఆద్వర్యంలో నిత్యవసర సరుకులు, వస్త్రాలు, కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరగా ఇల్లు వచ్చేలా కృషి చేస్తామని నీలాపు సూర్యనారాయణ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పందిరి కన్నారావు, మద్ది సూరెడ్డి, డొకరఎర్రిబాబు,వసంత వీర్రాజు,ఆల్తి గురయ్య, పిన్నింటి రామారావు, రౌతు గోవింద్ (బుజ్జి) ఐనాడ గిరిధర్, %+%.రాజు, బల్లశ్రీను, %+%.కృష్ణ, పోతన అప్పలరాజు , %+%.అప్పడు ,మద్దిల క్రిష్ణ, రౌతు రాజు కోలనీ పెద్దలు బోనిలచంద్రరావు మరియు తదితరులు పాల్గొన్నారులి

# పద్మశాలీలకు పెన్షన్ మంజూరు చేయాలి



పాడేరు, ఆగస్టు, 11, ప్రభాతవార్త

50 సంవత్సరాలు పైబడి ఉన్న బీసీ తెగలకు పెన్షన్ అందిస్తానని హామీ మేరకు రేషన్ కార్డు ఉన్న పద్మశాలీలకు పెన్షన్ మంజూరు చేయాలని మాజీ కార్పొరేటర్, పద్మశాలి సంఘం రాష్ట్ర కన్వీనర్, చేనేత కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పప్పు రాజారావు తెలిపారు. అల్లూరు జిల్లా వీవర్స్ ఫెడరేషన్ కమిటీ లు ఏర్పాటులో భాగంగా ఆదివారం జిమాడుగులకు ఆయన విచ్చేశారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంఖ్య బలం ఉన్న పద్మశాలీలకు రాజకీయ ప్రాధాన్యతకరువైందన్నారు రేషన్ కార్డు ఉన్న ప్రతి పద్మశాలీలకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు చేనేత జౌళి శాఖకు, చేనేత కులస్తుడను మంత్రిగా చేస్తే, చేనేత కార్మికుల కష్టాలు బాధలు ఇబ్బందులు, వ్యాపారరీత్యా నష్టాలు జిఎస్టి తగ్గింపు, చేనేత నిధులు ఏ విధంగా వినియోగించాలి అనే విషయాలు తెలిసేవని ఆయన అన్నారు. పద్మశాలి నిరుద్యోగ యువతకు నూతన టెక్నాలజీ తో వృత్తి కొనసాగించడానికి ప్రతి జిల్లాలో క్లస్టర్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ టాటా కంపెనీ ఆధ్వర్యంలో సెడ్లు ఏర్పాట్లు, వర్కింగ్ క్యాపిటల్, సంఘాలు ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు అప్పగించారని ఆయన తెలిపారు ఒక్కొక్క చేనేత కార్మికులకు ఇప్పుడు రూ.900 ఆదాయం వస్తుందని గతంలో కుటుంబం అంతా చేసిన రూ.200గిట్టుబాటు అయ్యేదని ఆయన అన్నారు- చేనేత కార్మికులను ఆదుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా చేనేత కస్టర్లను విస్తరింప చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మాడిమి సూరప్పారావు, రాష్ట్ర డైరెక్టర్ పప్పు రమణ, జిల్లా కార్యదర్శి దొడ్డి సురేష్, పద్మశాలి సంఘం పాడేరు నియోజకవర్గ మాజీ గౌరవ అధ్యక్షుడు చుక్కల సాంబమూర్తి, సంఘ నాయకులు బేత లోవరాజు, కొండలరావు, రుషి బాబు తదితరులు పాల్గొన్నారు

## విజయవాడ అంబేద్కర్ విగ్రహంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

### వైసీపీ పార్టీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తేడబరికి సురేష్ కుమార్ :

పాడేరు, ఆగస్టు, 11, ప్రభాతవార్త



విజయవాడ అంబేద్కర్ పై దాడి రాజ్యాంగంపై దాడిగా పరిగణించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తేడబరికి సురేష్ కుమార్ తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన డాక్టర్"బాబాసాహెబ్ అంబేద్కర్ 25 అడుగుల మహావిగ్రహాన్ని,శృతి వనాన్ని రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం వల్ల దేశవ్యాప్తంగా అభినందనలు వెలుగుతాయి. సామాజిక న్యాయ మహా శిల్పం ఏర్పాటు వల్ల మన రాష్ట్ర ఖ్యాతి దేశమంతా వ్యాపించింది.ఇలాంటి సమ యంలో మహనీయుని విగ్రహం పై దాడి జరగడం వల్ల మన రాష్ట్ర ప్రతిష్ట మంటగలుస్తుంది.ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే అయితే దళిత గిరిజన, ప్రజా శ్రామికుల ఆగ్రహానికి టిడిపి ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు తగిన గుణపాఠం మేధావులు బహుజనవాదులు త్వరలో ఈ ప్రభుత్వాలు కూలడం తథ్యం. అంబేద్కర్ శృతి వనం ఏర్పాటు చేస్తానని గతంలో చంద్రబాబు మాట ఇచ్చి మోసం చేశాడని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు మాట తప్పితే వైయస్ జగన్ ఇచ్చిన మాట ప్రకారం ప్రపంచంలోనే ఎత్తైన పెద్ద మహాశిల్పాన్ని ఆవిష్కరించారని పేర్కొన్నారు.ఈ చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజల పట్ల దాడులు తప్ప పరిపాలన పక్కన పెట్టి దాడులే పరిపాలనగా కొనసాగిస్తున్నారు ఈ దాడులను పక్కనపెట్టి ప్రజల కోసం మంచి చేయాలని హితువు పలుకారు. జగనన్న ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకోవాలని చంద్రబాబు నాయుడుకి సూచించడం జరిగింది. అలాగే అంబేద్కర్ శిల్పం వద్ద వైఎస్ జగన్ పేరు తొలగించి లైటింగ్ ను ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేసి చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ అట్రిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలుగుదేశం ప్రభుత్వాన్ని సురేష్ కుమార్ డిమాండ్ చేశారు.

## చిరంజీవి యువత నక్కపల్లి టౌన్ అధ్యక్షుడిగా "కోల్నాటి"

నక్కపల్లి, ఆగస్టు, 11, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణ చిరంజీవి యువతి అధ్యక్షుడిగా గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కొల్లాటి దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు. నక్కపల్లిలో జరిగిన కార్యక్రమంలో దుర్గాప్రసాద్ను ఏకగ్రీవంగా ఉమ్మడి విశాఖ జిల్లా చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి లంక శ్రీనివాసరావు, మీగడ సత్యనారాయణమూర్తిల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈనెల 22న జరిగే మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు పట్టణ కమిటీ నిర్మానించింది. ఈ కార్యక్రమంలో మేడేటి శంకర్ ,అడ్డూరి సాయి, కొల్లాటి నాగేశ్వరరావు, బద్ది శీను, నీల్ అశోక్ ,మొల్లేటి చిన్ని, నల్లల శివ తదితరులు ఉన్నారు.

# మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో మెరుగుపడ్డ విద్యుత్ ఉత్పత్తి......


- జోలాపుట్టు, డుడుమ జలాశయాలకు భారీగా వచ్చి చేరిన నీరు...
- వినియోగంలోకి 3 నెంబర్ జనరేటర్.....
- 3,4,6 నెంబర్ల జనరేటర్ల సహాయంతో 66 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

ముంచంగిపుట్టు, ఆగస్టు, 11, ప్రభాతవార్త











ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కాస్త మెరుగుపడింది. గత కొన్ని నెలలుగా నీటి కొరత కారణంగా విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. గడిచిన రెండు నెలలుగా సరిహద్దు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తుండడంతో డుడుమ, జోలాపుట్టు జలాశయాల్లో నీటి నిల్వలు అమాంతం పెరగడంతో పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన నీటి నిల్వలు సమ కూరడంతో పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్రాజెక్టు అధికారులు సిద్ధమయ్యారు. మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో ఆరు జనరేటర్ల సహాయంతో 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవలసి ఉండగా గడిచిన కొన్ని రోజులుగా వివిధ కారణాల వలన 4,6 నెంబర్ల జనరేటర్ల సహాయంతో కేవలం 46 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి మాత్రమే జరుగుతూ ఉండేది. గత రెండు వారాలుగా మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రం అధికారులు సిబ్బంది తీవ్రంగా శ్రమించి 3 వ నెంబర్ జనరేటర్ ను ఆదివారం విద్యుత్ ఉత్పత్తికి అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో మూడో నెంబర్ జనరేటర్ సహాయంతో 66 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అందుబాటులోకి వచ్చింది. మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి మెరుగు పడడంతో ప్రాజెక్టు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. మరికొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని ప్రాజెక్ట్ వర్గాలు తెలిపారు.





## ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన వ్యక్తి భీమన్న పడాల్ మాస్టర్.....

### గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శేషాద్రి.....

ముంచంగిపుట్టు, ఆగస్టు, 11, ప్రభాతవార్త




ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి భీమన్న పడాల్ మాస్టారు అని గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శేషాద్రి అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ పదవీ విరమణ పొందిన మఠం భీమన్న పడాలి మాస్టారుకు ఆదివారం కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పదవీ విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని భీమన్న పడాల్ మాస్టారు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ చేసిన సేవలను వారు కొనియాడారు. భీమన్న పడాల్ ఆయన సతీమణి సుందరమ్మలకు కుటుంబ సభ్యులు అభిమానులు ఆత్మీయులు దుస్సాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మాన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శేషాద్రి మాట్లాడుతూ భీమన్న పడాల మాస్టారు గత 39 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసి విశిష్ట సేవలు అందించారన్నారు. ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారు ఉన్నత స్థితికి ఎదిగేలా ప్రోత్సహించారని ఇలాంటి ఉపాధ్యాయులు గిరిజన ప్రాంతానికి చెందిన వారు కావటం మన అదృష్టమని ఆయన కొనియాడారు. అనంతరం పలువురు వక్తలు భీమన్న పదాలు మాస్టారు సేవలను వివరిస్తూ ఆయన సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ప్రకాశం, లక్ష్మి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ముఖ్య రామకృష్ణ, కొండపడాల్, బాజంగి. బాబురావు రాధాకృష్ణ, భాస్కరరావు పడాల్, భగత్ రాం, మాలయ్య, కామేశ్వరరావు, అప్పారావు, తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఆత్మీయులు, తోటి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గెడ్డలో నవజాతి శిశువు మృతదేహం

గాజువాక, ఆగస్టు, 11, ప్రభాతవార్త

రాంనగర్ సులభ కాంప్లెక్స్ గెడ్డలో బొడ్డుకూడా ఊడని అప్పుడే పుట్టిన ఆడ శిశువు మృతదేహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లిపోయారు. మల్కాపురం పోలీస్టేషన్ పరిధి జీవీఎంసీ 58వ వార్డు రాంనగర్లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం వేకువ జామున వదిలి వెళ్లిపోయి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. ఈ సంఘటన తెలుసుకున్న పలువురు అక్కడికి వచ్చి ఆడ శిశువును చూసి విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మల్కాపురం పోలీసులు సంఘటన వద్దకు చేరుకొని అరా తీశారు. శిశువును పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కు తరలించారు. అక్రమ సంబంధం వలన ఈ ఘటన జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేసారు. ఘటనకు సంబందించిన బాద్యులను త్వరలోనే గుర్తిస్తామని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్కాపురం పోలీసులు తెలిపారు.

## ఎన్డీఏ కూటమి మద్దతు ఇస్తే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

### - తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్



జగదాంబ, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఎన్డీఏ కూటమి తనకు మద్దతు ఇస్తే స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తానని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ అన్నారు. బొత్స సత్యనారాయణను ఓడించే సత్తా తనకు ఉందని అందుకే తను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నానని బి.వి.రామ్ తెలిపారు. బొత్స కుటుంబానికి గత ఎన్నికల్లో ప్రజలు హీనాతి హీనంగా బుద్దిచెప్పినా..బొత్స సత్యనారాయణలో ఇంకా మార్పు రాలేదన్నారు. అందుకే ఓటమి తప్పదని తెలిసినా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తునా న్నరని అన్నారు. విశాఖలో తాను పిలుపునిచ్చిన నేపథ్యంలోనే వైయస్ విజయలక్ష్మినిప్రజలు చిత్తుగా ఓడించారు. ఇప్పుడు అధే విధంగా ఎంపిటిసిలు, జెడ్పీటిసిలలో కూడా మార్పును తీసుకువచ్చి అసలైన ప్రజాస్వామ్యం అంటే ఏమిటో రుచిచూపిస్తానని అన్నారు. విశాఖ నగరాన్ని రాజధానిగా తీర్చిదిద్దుతానని ప్రగల్భాలు పలికి..ఇక్కడే విశాఖ భూములను , విలువైన ఆస్తులను దోచుకుంటున్న వారిలో బొత్స కూడా ఒకరని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర గౌరవం నిలబెట్టే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను విజయ బావుటా ఎగురవేస్తానని ఆశాభావం వ్యక్తంచేసారు ఇప్పటికే అటు సార్వత్రిక ఎన్నికలలో, జివిఎంసి స్థాయి సంఘం ఎన్నికలలోను వరుస ఓటమిలతో కుంగిన వైసిపికి మరో పరాభవం తప్పదరి రామ్హెచ్చరించారు.

**కూటమి నాయకులతో బివిరామ్ భేటీ**

తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ కూటమి నాయకులతో ఆదివారంభేటి అయ్యారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు ఆయన నివాసం వద్దకల్సు కున్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ను జనసేన నూతన కార్యాలయంలో భేటీ అయ్యారు. మరోవైపు విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్రాజు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్లరమేష్బాబు ఫోన్లో మాట్లాడారని తెలిపారు. బొత్స సత్యనారాయణకు ప్రత్యర్థిగా తెలుగుదేశంపార్టీ నుంచి అభ్యర్థిని ఎవరిని నిలబెట్టకపోతే తాను ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉంటానని తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా బివిరామ్ కోరారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని కూటమి నేతలు రామ్కు తెలిపారు.

## తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అవగాహన సదస్సు

మధురవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త



తల్లిపాలు వారోత్స వాలు ముగింపులో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపేందుకు ప్రతియేటా ఆగస్టులో ఈవారోత్స వాలను నిర్వహిస్తుంది దీని ముఖ్య ఉద్దేశం ఏమనగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగహన కలిగించడం బిడ్డకు ఆరు నెలల వయస్సు వరకు తల్లిపాలకు మించిన పౌష్టికాహారం మరొకటి లేదు తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువ ఉండటం వల్ల ఈ తల్లిపాలు తాగే బిడ్డలకు మిగిలిన వారితో పోల్చితే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు తెలివితేటలు ఉంటాయి. శారీరక మానిసిక ఎదుగుదల ఎక్కువగా ఉంటుంది. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే మొదటి టీకాతో సమానము బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వలన ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది చిన్నారుల ప్రాణాలు రక్షింపబడును ఉన్నాయి. బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము సంబంధింత వ్యాధులు రావని కూడా తెలిపారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి చాలా ఎక్కువ అయితే ఈ ఆధునిక ప్రపంచంలో కొంతమంది బిడ్డకు పాలు ఇవ్వడం వలన రకరకాల అపోహాలు మనసులో పెట్టుకొని అందం పాడవుతుందని పాలు ఇవ్వడం లేదు కానీ ఇది పూర్తి మూర్ఖత్వము కనుక ప్రతి తల్లి తల్లిపాలపై అవగాహన పెంచుకుని ఉండాలి పైవిధంగా సామాజికసేవలో భాగంగా దిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ బ్రాంచ్ కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్బాబు తల్లిపాల ప్రాముఖ్యత పై అవగహన కలిగించారు.

## కళాకారుల కోసం సినీ అవార్డులు

విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఇండియన్ ఫిల్ మ్మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టార్సినీ ఈవార్డ్సు ప్రోగ్రామం ఘనంగా జరిగింది. 10 రాష్ట్రాల నుంచి నామినేషన్లు వచ్చాయి. 24క్రాఫ్ట్స్ మెన్లను సత్కరించారు ఈ కార్యక్రమానికి అతిధులుగా సంస్థ నేషనల్ మెంబెర్ జాలాది విజయ ఫిల్మ్ ఛాంబర్ ఎక్స చైర్మన్ అంబటి మధు మోహన్ కృష్ణ గౌరవ అద్యక్షులు స్టార్ మస్తాన్, ఉపాధ్యక్షులుమురళీకృష్ణ , వైస్ ప్రెసిడెంట్ మహాలక్ష్మి, రాకేష్ చంద్ర గణిరెడ్డి పాల్గొన్నారు.సంస్థ కార్యదర్శి అనిల్బాబు నెట్టి, కోశాధికారి డా.పులరపూరి ఆశాలత హాజరయ్యారు. ఈసందర్భంగా అశాలత మాట్లాడుతూ ఈ అవార్డ్సు క్రింద స్ధాయి నుంచి గుర్తింపు కోసం చూస్తున్న ఎంతోమంది కళాకారులకు మంచి అవకాశం కలిపించడానికి తలపెట్టినట్లు చెప్పారు. అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈకార్యక్రమానికి మిస్ టీన్ గొర్జస్ నిహారిక ఇంటర్నేషనల్ క్లాసికల్ డాన్సర్ ప్రణవి స్మైలీ మూవీ టీం డైరెక్టర్ సురేష్ హీరో అన్విస్, ప్రొడ్యూసర్ స్టార్ మస్తాన్ సింగర్ హరి, తదితరులు పాల్గొన్నారు.




# అబ్బురపరుస్తున్న గూనగుమ్మి జలపాతం అందాలు

### - పర్యాటక శాఖ అభివృద్ధి చేస్తే మరింత అభివృద్ధి



పాడేరు,ఆగస్టు 11,ప్రభాతవార్త:

పర్యాటక పరంగా ఎంతో ప్రాధాన్యత ఉన్న చారిత్రాత్మక ప్రదేశం పాడేరు మండలం దేవాపురం పంచాయితీ కందులపాలెం గ్రామ పరిధిలో ఉన్న గూనగుమ్మి జనపాతం.ఈ జలపాతానికి కందులపాలెం జలపాతం పారులొడ్డు జలపాతం అనే పేరుతో కూడా ఈ ప్రాంత ప్రజలు పిలుస్తారు.పాడేరు మండల కేంద్రానికి 29 కిలో మీటర్లు ప్రకృతి సౌందర్యం రిబిడికృతం అయింది. ప్రపంచంలో ఏడు వింతలు ఉన్నట్టే ఈజలపాతం వద్ద ఏడు ప్రత్యేకతలు ఉన్నాయి.గూనరాయి గోళీ ఆకారంలో ఉండే రాతి బండ ఎన్ని ప్రకృతి విపత్తులు వచ్చినా గూరాయి మాత్రం ఒక్క అంగుళం కూడా ప్రక్కకు జరగదు.మూడు తరాలు ముందునుండే ఈ ప్రకృతి సౌందర్యం అలరారుతూ ఉందని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు.గూనరాయి వలన గూనగుమ్మి జలపాతంగా ఖా ్యతి చెందిందని ఈ ప్రాంత వాసులు చెబుతున్నారు.ఒడ్డుపై నుంచి జారుతుండటం వలన పారులొడ్డు జలపాతంఅని పిలుస్తుంటామన్నారు.గూనరాయి వరకూ వెల్లక ముందు ఒక రాతి వంతెన ఉంటుంది.ఎవరో రాయిని దొలచి నీరు పోవడానికి మార్గం చేసేలా ప్రకృతి ప్రసాదించే ఆకర్షణీయంగా ఈ రాతి వంతెన కనిపిస్తుంది.అ తర్వాత భజనగుమ్మి గ్రామంలో భజన చేసే వాయిద్యాలు,సామాగ్రి ఏది పాడైనా ఈ గుమ్మిలోనే పారేయడం చేస్తామని గ్రామస్తులు తెలిపారు.అలాగే పాతాళగుమ్మిలో ఇప్పటి వరకూ ఈ గుమ్మి ఎంతలోతుందో తెలుపసుకోలేకపోయామన్నారు.గిరిజన సంప్రదాయ పండుగల్లో ఇటుకలు పండుగ ఒకటని ఈ పండుగ రోజు ఆడపడుచులు ఆటలాడుతూ ఒక కొలనులో పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటన నుండి ఈ కొలనును పడుచుల గుమ్మి కొలనుగా పిలుస్తుంటారు.రెండు కొండలూ జారిపడ్డాయా అన్నట్టుగా ఉండే ఏనుగురాళ్లు చాపరాయి ఒక పర్లాంగు విస్తరణం ఉంటుంది.అంతేకాకుండా చెక్కినట్టు ఉండే ఒక రాతి పలక అందరూ కూర్చోడానికి ఎంతో అనువుగా ఉంటుంది.అని న్నంటికీ మించి వంద అడుగులు ఎత్తు నుండి జారిపడే జలపాతం సోయగం ఎంతో అద్భుతంగా కనిపిస్తూ చూపరులను తన్మయం చెందెలా ఈ అందాలు అందర్ని ఆకట్టుకుంటున్నాయి.అదు ్భత అందాలను సొంతం చేసుకున్న గూనగుమ్మి జలపాతాన్ని పర్యాటక శాఖ అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతానికి క్యాతితో పాటు గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఉంటుందని గిరిజనులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా ఈ ప్రాంతానికి రహదారి సదుపాయం కల్పిస్తే పర్యాటకులు వచ్చిపోయే అవకాశాలు మొండిగా ఉన్నాయి.ఈ గూనగుమ్మి జలపాతం అందాలను తిలకించాలంటే పాడేరు-చోడవరం ఘాట్లో 12వ మైలు నుండి కందులపాలెం వరకూ వాహనాలు ద్వారా వెళ్లడానికి రహదారి వీలుగా ఉంటుంది.అక్కడ నుంచి జలపాతం వెళ్లడానికి మూడు కిలో మీటర్లు కాలినడకన ప్రయాణం చేస్తే ప్రకృతి ప్రసాదించే గూనగుమ్మి జలపాతం అధ్భుత అందాలు దర్శనం ఇస్తాయి.పర్యాటక శాఖ ఈ జలపాతం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు.







## మంత్రి చేతుల మీదుగా ఆర్టీసీ బస్సు ప్రారంభం



సాలూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త :

గత ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సు ఎక్కినందుకు ఏ అధికారులైతే సంధ్యా రాణిపై కేసులు పెట్టారో ఇప్పుడు మంత్రి అయిన తరువాత ఆమె అడుగులకు మడుగులెత్తి కొత్త ఆర్టీసీ బస్సు సంధ్యారాణి చేతుల మీదుగా ప్రారంభించడమే కాకుండా ఆ బస్సును మంత్రి సంధ్యారాణి డ్రైవింగ్ చేసి అందరినీ అలరించారు. ఆదివారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ లో మహిళ శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి నూతన బస్సు ప్రారంభించారు. అలాగే ఆర్టీసీ బస్సుడిపో ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం మాట్లా డుతూ ఆర్టీసీ డిపో సమస్యలు అలాగే ఉద్యోగస్తుల సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. డిపో మేనేజర్ బాస్కర్‌రెడ్డి, నిమ్మాది చిట్టి, కూనిశెట్టి బీమా, చంద్ర, అల్లు అప్పయ్యమ్మ, అక్కిన రాధ, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగూరు రైస్ మిల్లు ఆవరణలో సంచరిస్తున్న ఏనుగులు



గరుగుబిల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

గరుగుబిల్లి మండలం నాగూరులో ఆది వారం గజరాజులు హల్‌చల్ చేశాయి. ప్రదాన రహదారిని ఆనుకుని ఉన్న రైస్ మిల్లులపై దాడి చేశాయి. 12 క్వింటాళ్ల పైగా బియ్యం, మిల్లు, కష్టర్లు, సమీపంలో ఉన్న పలు పంటలను ధ్వంసం చేశాయి. దీంతో రైతులు మిల్లు యజమానులు లబోదిబోమంటున్నారు. తోటపల్లి ప్రదాన రహదారికి ఆనుకుని సంచరించిన ఏనుగులు నాగూరులో బీభత్సం సృష్టించడంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. కొద్దిరోజులుగా నందివాని వలస తోటపల్లి ప్రాంతాలలో సంచరిస్తూ అధికంగా పంటలను ధ్వంసం చేస్తున్న గజరాజులను తక్షణమే ఈ ప్రాంతం నుంచి తరలించాలని ఆయా గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## వట్టిగెడ్డ రిజర్వాయర్ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే తోయక



కురుపాం, ఆగస్టు 11 ప్రభాతవార్త :

తెలుగుదేశం ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం వట్టిగెడ్డ రిజర్వాయర్ నీటిని కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భూములకు నీరందించే దిశగా ప్రభుత్వం నడుస్తుందని రైతు పక్షాన నిలిచే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, అరుకు పార్లమెంటు అధికారి ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, ఎంపిపి బొంతు సురేష్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పల్ల రాంబాబు, అరుకు రైతు అద్యక్షుడు దేవకోటి వెంకటనాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు వారణాసి శివ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు గురాన శ్రీరామ్మూర్తి, అరుకు పార్లమెంటు కొప్పల వెలమ సాధికార సమితి అధ్యక్షుడు ఎం.సత్యంనాయుడు, కురుపాం నియోజకవర్గ వెలమ సంఘ అధ్యక్షుడు రెడ్డి బలరాం స్వామినాయుడు, కాపు సంఘ అధ్యక్షుడు లంక గోపాలం, క్లస్టర్ 6 జోగి భుజంగరావు, టీడీపీ సీనియర్ నాయకులు దాసరి రామారావు, ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవాడ ప్రాదేశిక సభ్యురాలు లక్ష్మి కన్నుమూత



గరివిడి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

మండలంలోని దేవాడ ప్రాదేశిక సభ్యురాలు తోట లక్ష్మి ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విశాఖపట్నంలో గల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధిలు, అధికారులు, నాయకులు తీరవ దిగ్భ్రాంతికి లోనై ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## గ్రంథాలయానికి డిఎస్సీ పుస్తకాలు బహుమతి



శృంగవరపుకోట, ఆగస్టు 11 ప్రభాతవార్త :

ఎస్.కోటలోని గ్రంథాలయ శాఖకు ఎస్.కోటకు చెందిన రిటైర్డ్ స్టేషన్ మాస్టర్ ఎంఎస్ఎస్ మూర్తి ఓటరు అక్షరరాస్యతను వేదిక వ్యవస్థాపకులు డి.సూర్యారావు ఇద్దరు కలిసి 2400 వేల రూపాయలు విలువ చేసే డిఎస్సీకి ఉపయోగపడే అకాడమి బుక్స్‌ను ఆదివారం బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు గ్రంథాలయం శాఖాధికారి దామోదర శ్రీదర్, గ్రంథాలయ పాఠకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే నాగమాధవి దృష్టికి ఇండోర్ స్టేడియం సమస్య

### - టిడిపి నేత కడగల ఆనంద్ కుమార్ వెల్లడి



నెల్లిమర్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త :

నెల్లిమర్లలోని షటిల్ బాడ్మింటన్ క్రీడాకారుల విజ్ఞప్తిని పరిగణలోనికి తీసుకుని ఇండోర్ స్టేడియం ఏర్పాటు ఆవశ్యకతను ఎంఎల్ఎ లోకం నాగమాధవి దృష్టికి తీసుకువెళ్తానని టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. క్రీడా కారుల దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కారం చేసందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. నెల్లిమర్లలోని షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఆనంద్‌కుమార్‌ను కలిసి తమ సమస్యలను ఆనంద్‌కుమార్‌కు వివరించారు. నెల్లిమర్లలో వందలాది మంది క్రీడాకారులు నిరంతరం షటిల్ బాడ్మింటన్ క్రీడను సాధన చేస్తున్నారని, పలువురు ఇప్పటికే రాష్ట్ర , జాతీయ స్థాయిపోటీల్లో పాల్గొని పతకాలు సాధించారని వారు ఆనంద్‌కుమార్ కు వివరించారు. కేవలం నెల్లిమర్లలో సదు పాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇండోర్ స్టేడియం లేక అటు సాధనకు, ఇటు నైపుణ్యం పెంపుదలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని అసోసియేషన్ ప్రతినిదులు వివరించారు. ఈ సందర్భంగా వారి సమస్యలువిన్న ఆనంద్‌కుమార్ సానుకూలంగా స్పందించారు. ఆనంద్‌కుమార్ మాట్టాడుతూ ఇండోర్ స్టేడియం సమస్యను ఎంఎల్ఎ లోకం నాగమాధవి దృష్టికి తీసుకువెళ్లి మంజూరయ్యేందుకు కృషిచేస్తానని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పి.పైడిరాజు, వివింకె లక్ష్మణరావు, పంచాది కిరణ్, లెంక శ్రీను, జయప్రకాష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవియెన్స్‌లో వినతులు స్వీకరించనున్న మంత్రి కొండపల్లి

విజయనగరం, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి :

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈనెల 12వ తేదీ సోమవారం అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించనున్నారు. కలెక్టరేట్‌లో ఉదయం పదిన్నర గంటల నుంచి ఆయన గ్రీవియెన్స్ లో పాల్గొని మధ్యాహ్నం రెండు గంటల వరకూ అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తారు. ఆ యా సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా తగు సూచనలు, సలహాలు ఇస్తారు. అనంతరం మధ్యాహ్నం పార్టీ హై కమాండ్ నిర్వహించే టెలీ కాన్ఫరెన్స్ లో మంత్రి కొండపల్లి పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఆయన సందర్శకులకు అందుబాటులో ఉండరు.

## డ్రమ్ సీడింగ్ పద్ధతిలో అధిక ప్రయోజనాలు



నెల్లిమర్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త :

వరి సాగులో డ్రమ్ సీడింగ్ పద్ధతి చాలా మేలని డాక్టర రెడ్డీస్ ఫౌండేషన్ మండల సమన్వయకర్త రెడ్డి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తంగుడుబిల్లి గ్రామంలో రైతులకు ఆదివారం వరి సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరిలో డ్రమ్ సీడింగ్ పద్ధతి వల్ల ఎకరాకు సుమారు ఆరువేల రూపాయిల ఖర్చు ఆదా అవుతుందని అన్నారు దిగుబడి కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చందక చిన్నంనాయుడు, మాధవరావు, అప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు సుభిక్షంగా ఉండాలన్నదే చంద్రన్న ధ్యేయం



చీపురుపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

తోటపల్లి నీటిని వినియోగించుకుని ప్రతి రైతు సుబిక్షంగా ఉండాలన్నదే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు అన్నారు. ఆదివారం చీపురుపల్లి మండలం లోని నాగంపేట వద్ద తోటపల్లి ద్వారా సాగునీరు విడుదల చేశారు. సంప్రదాయబద్ధంగా పూజలు జరిపిన అనంతరం కళావెంకట్రావు నీటిని విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎకరాకు తోటపల్లి నీటిని అందిస్తామన్నారు. ఎన్నికల హామీలలో చంద్రన్న రైతులకు ఇచ్చిన హామీ లను దశల వారీగా పూర్తి చేస్తురన్నారు. రాష్ట్రంలో రైతులకు అండగా చంద్రన్న ఉన్నారన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో సుమారు యాభై మండలంలో 52 వేల ఎకరాలకు సాగునీరు విడుదల చేసిన ఘనత టీడీపీ పార్టీకి దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి సంక్షేమ రెండు కళ్లుగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తూ ముందు కొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్యే గద్దెబాబూరావు, చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ మాజీ ఇన్‌చార్జి కె.త్రిమూర్తులరాజు, జనసేన చీపురుపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు ఆర్‌సిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ శంకుస్థాపనకు రంగం సిద్ధం



సాలూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అన్న క్యాంటీన్ భవనం కోసం మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఇంతకుముందు స్థలాన్ని పరిశీలించారు. మంత్రి ఆదేశాలతో ఆదివారం ఉదయం అందులో భాగంగా మున్సిపల్ అధికారులు అన్న క్యాంటీన్ భవన శంకుస్థాపన కోసం రంగం సిద్ధం చేస్తున్నారు. సుమారు 60 లక్షల రూపాయలతో ఈ అన్న క్యాంటీన్ నిర్మాణం కోసం నిధులు వెచ్చిస్తున్నారు. నందమూరి తారకరామారావు పేరుమీద గతంలో అన్న క్యాంటీన్లు పథకం పెడితే వైసిపి ప్రభుత్వం ఆకలితో ఉన్న పేదవారి కడుపుకొడుతూ నిర్ధాక్షిణ్యంగా తీసి వేయడంతో టీడీపీ ప్రభుత్వంలో మంత్రి సంధ్యారాణి ఏర్పాటు చేయడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు శిక్షణ



మెరకముడిదాం, ఆగస్టు 11 ప్రభాతవార్త :

ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు వరుసగా మూడు రోజులు ఏపి ఐఎస్ ఆర్డిఏ విజయవాడ వారి ద్వారా ఆర్డిఎస్ఎ వారు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపిడివో తెలిపారు. ఈ శిక్షణలో కార్యాచరణ ప్రణాళిక 2024-25 ఆర్థిక సంవత్సరానికి మండల కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో పారిశుధ్య గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల అంశాలపై మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం మనకు 29 పంచాయతీల సర్పంచ్‌లు కార్యదర్శులు హాజరు కావాలని తెలిపారు.

## కెంబూరికి నివాళులర్పించిన ఎస్సీ, ఎస్టీ సెల్ చైర్మన్



చీపురుపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

ఇటీవల మృతి చెందిన చీపురుపల్లి మాజీ పార్లమెంటు సభ్యుడు కెంబూరి రామ్మోహన రావు కుటుంబానికి రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి సెల్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకర రావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెంబూరి రామ్మోహనరావు వంటి సీనియర్ నాయకులు మృతి చెందడం బాధకరన్నారు. ఈ సందర్భంగా కెంబూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## సర్పంచ్, కార్యదర్శులకు నేటి నుంచి శిక్షణా తరగతులు

గరివిడి, ఆగస్టు 11 ప్రభాతవార్త :

పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లకు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజులు శిక్షణా కార్యక్రమం చేపడుతున్నట్లు గరివిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గవర మధుసూధనరావు తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, శానిటేషన్ అండ్ సాలీడ్ మేనేజ్‌మెంటు తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే శిక్షణలో సర్పంచ్, కార్యదర్శులు విధిగా హాజరు కావాలని సూచించారు.

## సంక్షేమ వసతి గృహ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

### మొయిద బిసి హాస్టల్ సంక్షేమాధికారి కన్నంనాయుడు



నెల్లిమర్ల,ఆగస్టు 11 ప్రభాతవార్త :

ప్రభుత్వం కల్పిస్తున్న వసతి గృహ సదుపాయాలను విద్యార్థులు, వారి తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని మొయిద విజయరాంపురం బిసి సంక్షేమ బాలుర వసతి గృహం సంక్షేమ అధికారి పతివాడ కన్నంనాయుడు అన్నారు. జిల్లా బిసి సంక్షేమ అధికారి సందీప్‌కుమార్,జిల్లా సహాయ బిసి సంక్షేమ అధికారి రాజులమ్మ ఆదేశాల మేరకు మొయిద విజయరాంపురం బిసి బాలుర వసతి గృహంలో సంక్షేమ అధికారి కన్నంనాయుడు ఆధ్వర్యంలో ఆదివారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి కన్నంనాయుడు మాట్లాడారు.మారుమూల గ్రామాలకు చెందిన పేద విద్యార్థులకు సైతం మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలను నెలకొల్పిందని అన్నారు. కనీస విద్యా సదుపాయాలు కూడా లేని ప్రాంతాల పేద విద్యార్థులకు అన్ని వసతులతో కూడి వసతి గృహాల్లో ప్రవేశాలు కల్పించి వారికి విద్యా సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఇప్పటికే వసతి గృహాల్లో చేరిన విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల విద్యాభ్యాసానికి, వసతి గృహంలో పదోతరగతి వరకు కొనసాగిస్తూ వారి జీవితానికి మెరుగులు దిద్దేందుకు సహకరించాలని అన్నారు. విద్యా సంవత్సరం పూర్తయిన వరకు విద్యార్థులను వసతి గృహంలోనే ఉంచి వారిపై తమతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక దృష్టి సారించాలని కన్నంనాయుడు సూచించారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయుడు డిటిఎస్ ప్రసాద్ హాజరై విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు అందజేశారు.

## ఉన్నత లక్ష్యం వైపు పయనించండి : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్




రణస్థలం, ఆగస్టు 11, ప్రభాతవార్త :

విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ తరువాత కీలకమైనది.. ఈ సమయంలో తీసుకున్న మంచి నిర్ణయం ఉన్నత లక్ష్యాల వైపు తీసుకువెలుతుందని ఎచ్చెర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. ఎన్ఇఆర్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్‌లో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ ల్యాబ్ పరిశ్రమ కోసం ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎస్ఎంటి ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశాలు ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లాలని సూచించారు. ఇప్పుడు చదువుకున్న ప్రతీ ఒక్కరికీ ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎన్ ప్లేస్‌మెంట్ ఇంచార్జ్ విజయకృష్ణ మాట్లాడుతూ నెల రోజుల క్రితం నిర్వహించిన జాబ్ మేళా లో ఎంపికైన 40 మంది విద్యార్థులు హైదరాబాద్‌లో జాయిన్ అవ్వడం జరిగిందని వివరిస్తూ ఆ పిల్లలతో ఎమ్మెల్యేకి వీడియో కాల్‌లో మాట్లాడించడమే కాకుండా పిల్లలు అంతా ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపి ఒక నెల జీతం అందుకున్నట్లు చెప్పడంతో జాబ్ మేళాకు విచ్చేసినవారంతా ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ విశ్వక్సేన్ కూటమి నాయకులు జగన్నాధంనాయుడు, ముప్పిడి సురేష్.కొమరాపు రవి, రౌతు శ్రీనివాసరావు, వడ్డాది శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

### భోగాపురం ఎయిర్ పోర్టు

## కూటమి ప్రభుత్వ మానస పుత్రిక..!

### - ఆరు నెలల ముందే విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేస్తాం

### - కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు





విజయనగరం (భోగాపురం),ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి :

కూటమి ప్రభుత్వ మానస పుత్రిక భోగాపురం విమానాశ్ర నిర్మాణాన్ని నిర్ణీత సమయానికి ఆరు నెలల ముందే పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు.భోగాపురం విమానాశ్రయ నిర్మాణాన్ని, ఉత్తరాంధ్రా అభివృద్ధిని కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతా అంశాలుగా తీసుకుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడుతో కలిసి రామ్మోహన్ నాయుడు ఆదివారం భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న టెర్మినల్ భవనం, రన్‌వే, ఎటీసీ టవర్, ఇతర భవనాలను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జిల్లా కలెక్టర్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్, జిఎంఆర్, ఎల్అండ్‌టి ప్రతినిధులతో విమానాశ్రయ నిర్మాణంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం 2026 డిసెంబర్ నాటికి ఎయిర్‌పోర్ట్ పూర్తి కావాల్సి ఉందని, కానీ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్న పనుల తీరును బట్టి ఆరు నెలల ముందుగా అంటే 2026 జూన్ నాటికి విమానాశ్రయం నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. ఉత్తరాంధ్ర రూపు రేఖలను మార్చే ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని ఈ ప్రాంత వాసిగా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాని వెల్లడించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఈ విమానాశ్రయ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారని చెబుతూ ఉత్తరాంధ్రలో కూటమికి అఖండ మెజారిటీ ఇచ్చిన ఈ ప్రాంత ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అందుకే వీలైనంత వేగంగా భోగాపురం విమానాశ్రయాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆదర్శంగా తీసుకుని భోగాపురం విమానాశ్రయాన్ని త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి రామ్మోహన్ వెల్లడించారు. ప్రతి నెల విమానాశ్రయ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తానని ప్రకటించారు.దేశంలో విమానయాన రంగం ఏటా పదహారు శాతం వృద్ధితో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని వెల్లడించారు.దేశవ్యాప్తంగా విమానాశ్రయాల కోసం డిమాండ్ పెరుగుతోందని, ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఆర్సీఎస్ ఉడాన్ స్కీమ్ విమానయాన రంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతోందని రామ్మోహన్ పేర్కొన్నారు. ముంబై సమీపంలోని నవీ ముంబై, నోయిడా సమీపంలోని జీవన్ ఎయిర్‌పోర్ట్‌లను ఏప్రిల్ నాటికి పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. సీ పోర్టుల్లాగే ఎయిర్‌పోర్ట్‌లను కూడా అభివృద్ధి చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. శ్రీకాకుళం జిల్లా మూలపేట దగదర్తి, నాగార్జునసాగర్, కుప్పం వద్ద కూడా విమానాశ్రయ నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. అదేవిధంగా అనంతపురం, ఒంగోలులో కూడా విమానాశ్రయం నిర్మించాలని ఆ ప్రాంతవాసులు అడుగుతున్నట్లు తెలిపారు. తెలంగాణాలోని వరంగల్,ఆదిలాబాద్, రామగుండం తదితర ప్రాంతాల్లో కూడా విమానాశ్రయాలు నిర్మించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారని మంత్రి రామ్మోహన్ వివరించారు.

**రైల్వే జోన్‌ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది...!.**

విశాఖ రైల్వే జోన్ ఏర్పాటును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి రామ్మోహన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జోన్ ఏర్పాటుకు కావాల్సిన భూమిని గత ప్రభుత్వం అప్పగించలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైల్వే జోన్ ఏర్పాటు అంశాన్ని వేగవంతం చేశామని చెబుతూ సుమారు 52.5 ఎకరాల భూమిని, కావాల్సిన ఇతర అనుమతులను మంజూరు చేస్తున్నామని వివరించారు. త్వరలోనే రైల్వే జోన్ పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా ప్రజాప్రతినిధుల కోరిక మేరకు జొన్నాడ టోల్‌గేట్‌ను తరలించే విషయంపై సంబందిత అధికారులతో మాట్లాడతామని రామ్మోహన్‌నాయుడు హామీ ఇచ్చారు. నెల్లిమర్ల నియోకజవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఆర్డీఓ ఎం.వి సూర్యకళ, జి.ఎం.ఆర్ గ్రూప్ సంస్థల డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకరరావు,సీఈవో మన్మోయ్ రాయ్, ప్రాజెక్ట్ హెడ్ రామరాజు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్గిల్ యోధుల త్యాగాలు మరువలేనివి

### - విజయనగరం ఎమ్మెల్యే అదితి



విజయనగరం ఆగసు 11 ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు హాజరయ్యారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న పలువురు కార్గిల్ యోధులను, 1971లో జరిగిన యుద్ధంలో క్షతగాత్రులైన మాజీ సైనికుల భార్యలను ఘనంగా అదితి ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సైనికులందరినీ ఈ కార్యక్రమంలో కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. సైనికుల సేవలు సమాజానికి, దేశానికి ఎంతో అవసరమని వారి సేవలు మరువలేనివ న్నారు. ఈ రోజు ప్రజలందరూ సురక్షితంగా ఉన్నారంటే అందుకు సైనికులే కారణమన్నారు. తమ దృష్టికి వచ్చిన మాజీ సైనికుల సమస్యలు పరిష్కరిస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చర్యలు

### - ఎస్పీ వకుల్ జిందల్ వార్నింగ్



విజయనగరం, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి :

సోషల్ మీడియాలో అనుచిత పోస్ట్‌లు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టం చేశారు. అలాగే, సోషల్ మీడియా పోస్టులతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా చర్యలు తప్పవని ఆయన విస్పష్టంగా పేర్కొన్నారు. అలాగే, మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా ఉపేక్షించేది లేదని ఎస్పీ జిందల్ వార్నింగ్ ఇచ్చారు. ఈమేరకు సోషల్ మీడియా అకౌంట్స్‌ను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాన్ని కూడా నియమించామని ఆయన పేర్కొన్నారు. పోస్టులు పెట్టే ముందు విజ్ఞతతో ఆలోచించాలని ఆయన కోరారు. ఈ బృందం అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుంటూ విద్వేషాలు, వ్యక్తిత్వ హననం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల వివరాలను రాబట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ జిందల్ వివరించారు. కాబట్టి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ వినియోగించే ముందు విజ్ఞతతో ఆలోచించాలని ఆయన కోరారు.

## గ్రీవియెన్స్‌లో వినతులు స్వీకరించనున్న మంత్రి సంధ్యారాణి

విజయనగరం, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి :

మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈనెల 12వ తేదీ సోమవారం అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించనున్నారు. పార్వతీపురం కలెక్టరేట్‌లో జరిగే గ్రీవియెన్స్ లో ఆమె పాల్గొని వినతులు స్వీకరిస్తారు. ఆ యా సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా తగు సూచనలు, సలహాలు ఇస్తారు.

దాతలు ముందుకు వస్తే

## అన్న క్యాంటీన్ ద్వారా పేదల ఆకలి తీర్చుదాం

### - రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ప్రతి పేదవాడు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో ఈ నెల 15వ తేదీ నుంచి అన్న క్యాంటీన్‌లను ప్రారంభిస్తుందని అయితే దీని కోసం దాతలు ముందుకు వస్తే మరింత పేదల ఆకలి తీర్చవచ్చునని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అనాఉ. నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం ఆనందపురం పంచాయతీ మాదిగపురం గ్రామానికి చెందిన విశ్రాంతి హోమియో మెడికల్ అధికారి రోణంకి ఆనందరావు ఆదివారం అన్న క్యాంటీన్‌కు విరాళంగా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారికి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అన్న క్యాంటీన్ నిర్వహణకు దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఎక్కువ సంఖ్యలో అందజేసి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన సూచించారు. అలాగే అచ్చెన్నాయుడును జిల్లా నలుమూలల నుంచి టీడీపీ కార్యకర్తలు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖాధికారిగా గోవిందరావు



**కోటబొమ్మాళి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండల విద్యాశాఖాధికారి 1గా చందక గోవిందరావును నియమిస్తూ జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన ఆదివారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొత్తూరు మండల విద్యాశాఖ అధికారిగా పని చేస్తూ ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు మండల ఉపాధ్యాయులు దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి 2 ఎల్.వి.ప్రతాప్, యుటిఎఫ్ సంఘం నాయకులు గొండు నారాయణరావు, ఉపాధ్యాయులు సనపల కరుణ్‌కుమార్, తదితరుల ఉన్నారు.

## ఎస్సీల వర్గీకరణ తీర్పు నిలుపుదల చేయాలి



**కంచిలి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆ తీర్పును నిలుపుదల చేయాలని కోరుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించా లని ఎస్సీలందరినీ ఐక్యంగా ఉంచాలని కోరుతూ ఆదివారం కంచిలి మార్కెట్ యార్డులో సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం మండలాల దళితులు ఏకమై ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎస్సీల ఐక్యవేదిక పోరాట సమితిను కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చల్ల దేవరాజు, ఉపాధ్యక్షులుగా డొప్ప వెంకటరావు, ప్రధాన కార్యదర్శిగా పందిరి లోకేశ్వరరావు, ట్రెజరర్‌గా బాగా గిరిధరరావు, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ నగిరి మోహనరావు, గౌరవ సలహాదారులు నూతలపాటి బాబూరావు, కార్యదర్శులుగా గుర్రాల తేజేశ్వరరావు, బాగా వేణు, దుండంగి వాసు, నందూరు రవి, ఉదయ పురం రవి, బడియా నాగేశ్వరరావు, డిస్క రవి, జి.ధర్మారావు, బసవల శ్రీను, దడ్డ చంద్రశేఖర్, దుందంగి వాసు, తలగాన మోహనరావులు కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు. సమావేశానంతరం కంచిలిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. భవిష్యత్తు కార్యాచరణపై మాట్లాడడం జరిగింది.

## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన వైసీపీ నాయకులు

**పాతపట్నం, ఆగస్టు 11 ప్రభాతవార్త :** పాతపట్నం మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక మహా శిల్పంపై కూటమి ప్రభుత్వ దాడిని రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానంగా, ప్రజాస్వామ్య ఖూనీగా భావిస్తూ వీరి రాజ్యోన్మాదాన్ని ఖండించే కార్యక్రమంలో భాగంగా నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుర్మార్గులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే శిక్షించాలని నినాదాలు చేస్తూ కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బచ్చు నారాయణమూర్తి, ఎఎంసి మాజీ చైర్మన్ మద్దు తాతయ్య మాస్టారు, ఏనుగుతల సూర్యం, ఎంపీటీసీ జోగారావు, తిరుమల తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కోట బొమ్మాళి రైల్వేస్టేషన్ అభివృద్ధి బాటలో నడిపిస్తాం



**కోటబొమ్మాళి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** కోటబొమ్మాళి రైల్వేస్టేషన్ అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు మెట్ట తిరుమలరావు, బొడ్డేపల్లి దివాకర్, కోత రమణ, ఉప్పాడ శ్యామలరావు, పందిరి వెంకటరావులు అన్నారు. ఆదివారం రైల్వే స్టేషన్ మాస్టర్ డి.హేమలత, శ్రీకాకుళంకు చెందిన కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ గణేష్ థాపా నేతృత్వంలో సమావేశం నిర్వహించి స్టేషన్‌కు అవసరమైన అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాలలో భాగంగా మరుగు దొడ్ల నిర్మాణం, త్రాగునీటి సదుపాయం, ప్రయాణీకులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కోసం ప్రణాళికలు రూపొందించి తీర్మానం చేసుకున్నారు. సంబంధిత నివేదికలను రైల్వే ఉన్నతాధి కారులకు అందజేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ కండువ వేసి సత్కరించారు.


## రోగులకు అందుబాటులో హోమియో క్లీనిక్



**ఆముదాలవలస, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ప్రజలకు అందుబాటులోకి హోమియో క్లీనిక్ తీసుకు రావడంతో మేలు జరుగుతుందని డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. ఆముదాలవలస పట్టణంలో గేటు ప్రాంతంలో హోమియో డాక్టర్ బొడ్డేపల్లి రశ్మిని ఆధ్వర్యంలో పోలిస్టిక్ హోమియో క్లీనిక్ ఆసుపత్రిని ఆదివారం ప్రారంభించారు. ఆముదాలవలస పరిసర ప్రాంతాల రోగులకు ఈ ఆసుపత్రి ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. హోమియో క్లీనిక్ ద్వారా ఎన్నో వ్యాధులను నయం చేయవచ్చునన్నారు. ఈ క్లీనిక్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించుటకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ హోమియో మందుల ద్వారా పేదలకు అందుబాటులో వైద్యం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూన వివేకానంద, బొడ్డేపల్లి తేజేశ్వరరావు, రామ గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## శర్మయాజీ ఆధ్వర్యంలో ఘనంగా సుదర్శన హోమాలు

### - పాల్గొన్న పలు ప్రాంతాలకు చెందిన భక్తులు



**వీరఘట్టం, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హోమములు కార్యక్రమంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ, యాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్‌వీఎల్‌ఎన్ శర్మయాజీ సంపూర్ణ పర్యవేక్షణలో రుత్వికులు సత్తె నరసింహాచార్యులు సుదర్శన హోమంలు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఒడిషా రాష్ట్రం గుణుపూర్, పాలకొండ, అంబకండి, పార్వతీపురం తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు హోమంలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదాలను అందజేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. విజయవాడ అంబేద్కర్ స్మృతి వనంలో జరిగిన దాడిని నిరసిస్తూ బెల్లుపడ త్రినాధపేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, కౌన్సిలర్లు తేజ, ప్రదీప్, మధు, ప్రేమ్‌కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ చల్ల సుగుణ, కారంగి మోహనరావు, చల్ల దేవరాజు, పిలక యాదవరెడ్డి, నీలాపు ఢిల్లీ, సాలిన గాంధీ, ఆశి శ్రీను, పరపటి కోటి తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ప్రకృతి కషాయాలు



**కంచిలి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** కంచిలి మండలం బూరగాం గ్రామంలో శంబాన జ్యోతి ప్రకృతి వ్యవసాయం విధానంలో నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నిస్త్రం తదితర కషాయాలను ఎన్‌పిఎం షాపు వద్ద తయారు చేసి రైతులకు లీటరు 50 రూపాయలకు అమ్ముతున్నట్లు గోకర్ణపురం యూనిట్ ఇన్‌చార్జ్ కామరాజు రైతులకు తెలిపారు. ఈ విధానం వల్ల పురుగు మందులు లేని పంటలు పండించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి ప్రమీల, ఢిల్లీశ్వరి, బూరగాం గ్రామస్తులు పాల్గొన్నారు.

## లెనోవా బ్యాక్ టు కాలేజ్ ఆఫర్లు

**గార, ఆగస్టు 11 ప్రభాతవార్త :** అందరికీ స్మార్ట్ టెక్నాలజీ అందించాలన్న ఉద్దేశ్యంతో లెనోవా బ్యాక్ టు కాలేజ్ ఆఫర్లు ప్రకటించింది. ఈ ఆఫర్లు ఈ నెల 18వ తేదీ వరకు ఉంటాయి. విద్యార్థులకు అత్యుత్తమ సాంకేతికతను అందించడానికి ఈ ఆఫర్లు రూపొందించబడ్డాయి. విద్యార్థులలో ప్రీమియం పరికరాలపై ఉన్న డిమాండ్ దృష్ట్యా ల్యాప్‌టాప్‌లు ఉపకరణాలపై తగ్గింపులను అందిస్తుంది. లెనోవా ఇటీవల నిర్వహించిన సర్వేలో కళాశాల విద్యార్థులకు సంగీతం, గేమింగ్ పట్ల అభిరుచి ఉన్నట్లు వెల్లడైంది. ఇందుకు మానిటర్‌లు, హెడ్‌సెట్‌లు, మౌస్‌లు సహా సమగ్ర గేమింగ్ పరికరాలు అవసరమని తేలింది.

## డిఎస్సీ 98 సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రి



**జలుమూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా డిఎస్సీ 98 కార్యవర్గం తరపున రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కలిసి తమ సమస్యను వినతిపత్రం ద్వారా పేర్కొన్నారు. వాటికి మంత్రి స్పందించి అమరావతి రండి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి మీ పని చేసి పెడతానని హామీ ఇచ్చారు. ప్రధానంగా 1998 ఎంటిఎస్ వారికి రెగ్యులర్ చేయమని వినతిపత్రం ద్వారా తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గం తరపున శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం తరపున కార్యదర్శి కామేశ్వర్‌రెడ్డి, మెట్ట రాంబాబు, కిల్లి వేణుగోపాల్, మెట్ట భాస్కరరావు, బి.రవి, ఎస్.పి.వి రమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 98 ఎంపిఎస్ వారికి భరోసా ఇచ్చినందుకు మంత్రికి రాష్ట్ర యూనియన్ తరపున అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే అశోక్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే బెందాళం అశోక్ నీలోత్పల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరాపాడుకు చెందిన వాసు సీతయ్య ఫౌండేషన్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మరియు నిరుపేదలకు దుప్పట్లు, చీరలు,పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, కౌన్సిలర్లు పత్రి తవిటయ్య, సుభాష్ రౌళో, ఉలాసి ఎర్రయ్యరెడ్డి, నందిగాం కోటి, నీలాపు వెంకటరెడ్డి, లోపింటి తారకేష్, జన్నెల సంతోష్, సదానంద పండా, శేఖర్, జోగారావు, రంగాల శ్రీను, బుగత జగన్, బోర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మాతృమూర్తి మృతి



**ఆముదాలవలస, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత మాతృమూర్తి బగాది విజయలక్ష్మి (75) ఆదివారం తన స్వగ్రామం అయిన భీమిలిలో మృతి చెందారు. విజయలక్ష్మి భర్త బగాది కృష్ణారావు రిటైర్డ్ జడ్జ్ ఇటీవల మరణించారు. విజయలక్ష్మికి పెద్ద కూతురు తమ్మినేని గీత ఆముదాలవలస మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పని చేశారు. విజయలక్ష్మి కుమారుడు బగాది కళ్యాణ చక్రవర్తి విజయనగరం జిల్లా జడ్జిగా పని చేస్తున్నారు. చిన్న కుమార్తె సంగీత యుఎస్‌ఏలో ఉన్నారు. విజయలక్ష్మి అంత్యక్రియలు సోమవారం నిర్వహిస్తున్నట్లు బంధువులు తెలిపారు. విజయలక్ష్మి మృతి పట్ల ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, మాజీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం సంతాపం తెలిపారు.

## పేదలకు పండ్లు, దుప్పట్లు, చీరలు పంపిణీ



**కంచిలి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం సీతయ్య ఫౌండేషన్‌లో వాసు కరాపాడు ఆధ్వర్యంలో మరియు ఇచ్ఛాపురంలో ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కొండ శంకర్ ఆధ్వర్యంలో పేదలకు పండ్లు, దుప్పట్లు, చీరలు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వివాహ శుభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్



**రణస్థలం, ప్రభాతవార్త ఆగష్టు 11 :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహా నాయకుడు అంబేద్కర్ అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కొనియాడారు. రణస్థలం మండలం తిరుపతి పాలెంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడాలి



**శ్రీకాకుళం, ఆగష్టు 11, ప్రభాతవార్త :** దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని విద్యాసంస్థల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచనల మేరకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం జిల్లా కేంద్రంలో కార్యక్రమ నిర్వహణలో భాగంగా స్థానిక గాంధీ మందిరంలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సెట్ సిఇఓ బి.వి.ప్రసాద రావు అన్నారు. కార్యక్రమంలో సెట్ సిఇఓ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరిలోనూ జాతీయత భావం, ఐక్యమత్యం, జాతీయ సమగ్రత పెంపొందాలన్నారు. కార్యక్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహంతో పాటు డా. రవీంద్రనాథ్ ఠాగూర్, లోకమాన్య బాలగంగాధర్ తిలక్, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, పింగళి వెంకయ్య, బంకి చంద్ర చటోపాధ్యాయ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# శ్రీకాకుళం వార్త



## గ్రామాల అభివృద్ధే ప్రాతిపదికగా పని చేయండి

### - మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాలని రాష్ట్ర వ్యవ సాయ, పశు సంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం నిమ్మాడలో తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి, మౌళిక సదుపాయాలు కోసం అవసరమైన సహాయ సహకారాలు తాను అందిస్తానని, ఐదేళ్ల క్రితం పెండింగ్‌లో ఉన్న పనులు కూడా పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపడతామని, ఇప్పటికే వీటన్నింటిపై అధికారులతో సమీక్షిస్తున్నానన్నారు. కార్యకర్తలు గుంపులు గుంపులుగా తమ వద్దకు వచ్చి గంటల సమయం వృధా చేసుకోవద్దని గ్రామాల్లో సమస్యలు ఏవైనా చెప్పుకోవాలంటే ఒకరో ఇద్దరో నాయకులు వచ్చి చెప్పుకుంటే సరిపోతుందని అన్నారు. ఏఏ గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నాయో నాకు తెలుసునని, ఎన్నికల ప్రచారంలో గ్రామాలకు వచ్చి అన్ని అవగతం చేసుకున్నానని అయితే ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని మామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయిన రమేష్, టీడీపీ నాయకులు తంగుడు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో కేరాఫ్‌గా మారిన బాపూజీ యువజన సంఘం

### - స్వచ్ఛభారత్‌లో భాగంగా డస్ట్‌బిన్లు ఏర్పాటు



**వీరఘట్టం, ఆగస్టు 11 ప్రభాతవార్త :** సేవ చేయాలనే తపన ఉండాలే గాని అది ఏ రూపంలో అయినా చేయొచ్చు. సేవ చేసేందుకు పేద, ధనిక అనే తారతమ్యం లేనే లేదు. అయితే ఈ సంఘంలో ఉన్న వారంతా కాయకష్టం చేసి బతుకుతున్న బడుగు జీవులే మరి. అయినప్పటికీ వారి సంపాదనలో ఎంతో కొంత మొత్తాన్ని ప్రజలకు వెచ్చించి అండగా ఉండాలన్నదే వారి తపన. ఆ దిశలోనే పయనిస్తున్నారు మండల కేంద్రం వీరఘట్టంలోని బర్నాలవీధి, సాయినగర్‌లో వెలసిన బాపూజీ యువజన సంఘం. ఈ సంఘం అందరికీ ఆదర్శంగా నిలిచి ప్రజాసేవలో ముందుకు దూసుకుపోతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం 40వేల రూపాయలు వెచ్చించి 12 డస్ట్‌బిన్‌లను కొనుగోలు చేసి ఆయా వీధుల్లో ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అనారోగ్యాలకు దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. బాపూజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గతంలో సిర్లిపోతన్న ఆలయాని సుమారు రెండు లక్షల రూపాయలు వ్యయంతో అభివృద్ధి చేసి భక్తులకు అండగా నిలిచారు. అలాగే బిఎంఆర్ థియేటర్ దగ్గరు సుమారు లక్ష రూపాయలు వెచ్చించి మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అక్కడ కూర్చుని విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా సిమెంట్ బెంచీలను కూడా ఏర్పాటు చేశారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మండల కేంద్రంలో పలువురు ముందుకు వచ్చి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తే ప్రజలకు ఎంతో మేలు చేకూర్చినట్లు అవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏమి ఆశించకుండా ప్రజా సేవ చేస్తున్న బాపూజీ యువజన సంఘం నిర్వాహకులకు మండల ప్రజలు జేజేలు పలుకుతున్నారు.

## పెరిగిన ముళ్ల పొదలు.. పట్టించుకోని అధికారులు




**సంతబొమ్మాళి, ఆగష్టు 11, ప్రభాత వార్త :** మండలంలో హనుమంతు నాయుడుపేట గ్రామంలో నుండి మండల కేంద్రం సంతబొమ్మాళి వెళ్లే మార్గమధ్యలో పవర్ ప్లాంట్ ధరి రోడ్డు లో ప్రయాణం ప్రమాదంగా మారింది. హెచ్ ఎన్ పేట దాటిన తర్వాత రోడ్డుకి ఇరువైపులా ఎక్కడికక్కడ ముళ్ళ పొదలు పెరగడంతో ప్రజలు ప్రయాణం చేసేందుకు భయపడుతున్నారు. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు అవి మరింతగా పెరిగి రోడ్డుకడ్డంగా రావడంతో ప్రయాణానికి ఇబ్బందిగా ఉందని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాహదారి నిర్వహణ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు చేయించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఇక్కడ అలా జరగడం లేదని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి జంగిల్ క్లియరెన్స్ చేపించాలని, రోడ్డుపై వాలిపోతున్న ముళ్లపొదలను తొలగించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు. ఒక పక్క జంగల్ క్లియరెన్స్ పేరుతో అధికారులు రికార్డుల్లో నిధులు ఖర్చు చూపిస్తున్నప్పటికీ వాస్తవానికి జంగిల్ క్లియరెన్స్ జరగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి జంగల్ క్లియరెన్స్ చేసి ఈ దుస్థితి తప్పించాలని వాహనదారులు కోరుతున్నారు.

## పగలు వృధా.. రాత్రి వృధా..!

### అంతా పగటి వెలుగులే..!

### వెలగని వీధి దీపాలు.. అంధకారంలో గ్రామాలు..!

### చోద్యం చూస్తున్న విద్యుత్ శాఖాధికారులు..!



**సంతబొమ్మాళి, ఆగష్టు 11,ప్రభాత వార్త :** మండలంలో నౌపడ,యామలపేట, హనుమంతునాయుడు పేట, సంతబొమ్మాళి, బోరుభద్ర, తీరప్రాంతాలు, తదితర గ్రామాల్లో విద్యుత్ వీధి దీపాలు పగలు వృధా రాత్రి వృధా గా దర్శనమిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే తిత్లీ తుఫాన్ తర్వాత గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో వీధుల్లో ఎల్‌ఈడీ లైట్లను అమర్చి వాటిని కంట్రోల్ చేసేందుకు స్విచ్ లను మరిచారు. అప్పటి నుండి నేటి వరకు రాత్రి పగలు తేడా లేకుండా విద్యుత్ వీధి దీపాలు వెలుగులు వెదజల్లుతున్నాయి. విద్యుత్ వృధా జరుగుతున్న పట్టించుకునే విద్యుత్ శాఖాధికారులు కరువయ్యారు. ఇంతటి టెక్నాలజీ కాలంలో వీధి విద్యుత్ దీపాలు కంట్రోల్ చేయడానికి కనీసం స్విచ్లు ఏర్పాటు చేయకపోవడం పై విద్యుత్ శాఖాధికారుల నిండా నిర్లక్ష్యమని పలువురు ఆరోపిస్తున్నారు. పగటి వెలుగులు ఇలా ఉండగా రాత్రులు చాలా గ్రామాల్లో వీధుల్లో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. అసలే వర్షాకాలం ఎటువైపు చూసినా విషసర్పాల భయం, ఇటీవల కాలంలో జిల్లాలో ఎంతో మంది పాముకాటుతో మృతి చెందారు. మరోవైపు కుక్కల బెడద ముఖ్యంగా మేజర్ పంచాయతీ అయినా నౌపడ, బోరుభద్ర దండు గోపాలపురం సంతబొమ్మాళి పరిధిలో గల గ్రామాల కొన్ని వీధులలో పూర్తిగా విద్యుత్ దీపాలు వెలగక కాలనీ నివాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సమస్యను విద్యుత్ శాఖ సిబ్బంది, పంచాయతీ శాఖ సిబ్బంది ఎల్‌ఈడి లైట్లు వేసే కాంట్రాక్టర్ వీరందరి దృష్టికి గతంలో తీసుకు వెళ్లిన ఫలితం లేదని నిర్వాసితులు అంటున్నారు. దసరా మమ్మోలు కి లేదా రొయ్యల చెరువుకు విద్యుత్ అంతరాయం కలిగిందని తెలిసిన వెంటనే కాసులకు కక్కుర్తిపడి వెంటనే స్పందిస్తారని, డబ్బులు వచ్చే పనులకు ఆసక్తి చూపుతారే తప్ప ప్రజలు రాత్రులు విద్యుత్ దీపాలు లేక కలిగే ఇబ్బందిపై ఫిర్యాదు చేసిన పట్టించుకోరని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల నీటికి ఐరన్ పోల్స్ ఉన్నాయని ప్రమాదం జరగకముందే వాటిని మార్పిడి చేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే చీకటిలో పాముకాటుకు కుక్క కాటుకు గురవ్వక ముందే రాత్రి వేళలో వీధి దీపాలు వెలిగేలా, స్ట్రీట్ లైట్స్ ద్వారా పగలు జరుగుతున్న విద్యుత్ వృధా అరికట్టేలా ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ముగిసిన పారిస్ ఒలింపిక్స్

## 6 పతకాలతో సరిపెట్టుకున్న అథ్లెట్లు

## భారత్‌కు గతం కంటే తగ్గిన పతకాలు

## జాబితాలో భారత్ 70వ స్థానం



**ఢిల్లీ:.** విశ్వ క్రీడల్లో భారత్ ప్రస్థానం ముగిసింది. ఎన్నో అంచనాలు, మరెన్నో ఆశలతో భారత్ అథ్లెట్లు మొదటిసారి ఒలింపిక్స్‌లో రెండంకెల పతకాలు దాటుతారని పెట్టుకున్న ఆశాలన్నీ ఆవిరయ్యాయి. కనీసం టోక్యో ప్రదర్శననైనా సాధించ లేక పారిస్ ఒలింపికన్స్‌లో భారత క్రీడాకారుల ఈవెంట్స్ పూర్తయ్యాయి. స్వర్ణం లేకుండా కేవలం 6 పతకాలతో భారత్ క్రీడాకారులు వెనుదిరిగారు. ఇక భారత్ అథ్లెట్లపై కేంద్రం భారీగా కోట్లాది రూపాయల మేర నిధులు ఖర్చు చేసినా పారిస్ ఒలింపిక్స్-2024లో మాత్రం వారంతా అత్యుత్తమ ప్రతిభ కనపర లేకపోయారు. ఆదివారంతో ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో 16 క్రీడాంశాల్లో 117 మంది క్రీడాకారులు జంబో టీమ్‌గా పాల్గొన్నా కేవలం 6 పతకాలకు మాత్రమే పరిమితమయ్యారు. వీటిలో ఒక రజతం, 5 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇందులో ఒక్కటి కూడా స్వర్ణం సాధించ లేకపోవడం భారత్ క్రీడాకారుల దుస్థితికి అద్దం పడుతోంది. గత టోక్యో ఒలిపింక్స్‌లో ఒకింత అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన భారత్ క్రీడాకారుల బృందం పారిస్ ఒలింపిక్స్‌లో దాన్ని అధికమించకపోగా, కనీసం గత పతకాలను సాధించే విషయంలో పునరావృతం చేయలేకపోవడం శోచనీయం. టోక్యో ఒలిపిక్స్‌లో భారత్‌కు 1 స్వర్ణం, 2 రజతాలు, 4 కాంస్యాలతో కలిపి మొత్తంగా 7 పతకాలు సాధించి పాయింట్ల పట్టికలో 48వ స్థానంలో నిలిచింది. అయితే ఈ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం రాకపోగా, ఒక రజతం, 5 కాంస్య పతకాలతో భారత్ అథ్లెట్లు వెనుదిరిగారు. కాగా గత రెండు పర్యాయాలు షూటింగ్‌లో రిక్త హస్తాలు మిగినా, ఈ సారి అదే విభాగంలో మూడు పతకాలు రావడం ఒకింత శుభ పరిణామంగా చెప్పవచ్చు. షూటింగ్‌లో ఎప్పుడూ ఇన్ని పతకాలు రాలేదు. కానీ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో రజతం గెలిచేలా కనిపించిన మను భాకర్ చివర్లో కాస్త తడబడి కాంస్యానికి పరిమితమైంది.

25మీటర్ల పిస్టల్‌లో ఆమె త్రుటిలో కాంస్య మిస్ అయింది. అలాగే సరబ్‌జ్యోత్‌తో కలిసి మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను ద్వయం మరో కాంస్యం సాధించింది. అలాగే పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3పొజిషన్స్‌లో స్వప్నిల్ కుసలే కాంస్య పతకాన్ని, పురుషుల ఫీల్డ్ హాకీ జట్టు కాంస్యం, పురుషుల జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా కు రజత పతకం, పురుషుల 67 కేజీల రెజ్లింగ్ విభాగంలో అమన్‌సెహ్రావత్‌కు కాంస్య పతకాలు వచ్చాయి.

**39 స్వర్ణ పతకాలతో చైనా**

పారిస్ ఒలింపిక్స్‌లో 39 స్వర్ణ పతకాలతో చైనా అగ్రస్థానంలో నిలిచింది. చైనాకు మొత్తం 90 పతకాలు రాగా, వీటితో స్వర్ణం పోగా, 27 రజతం, 24 కాంస్య పతకాలు వచ్చాయి. 38 స్వర్ణ పతకాలతో అమెరికా రెండో స్థానంలో నిలిచింది. ఈ దేశానికి మొత్తం 122 పతకాలు రాగా, వీటిలో స్వర్ణం పోను 42 రజతం, 42 కాంస్యం సాధించింది.

18 స్వర్ణ పతకాలతో ఆస్ట్రేలియా మూడో స్తానంలో ఉంది. దీనికి మొత్తం 50 పతకాలు రాగా 18 రజతం, 14 కాంస్యం ఉన్నాయి.





## బెల్జియం నఫీసాటు 3 స్వర్ణాలతో సంచలనం

### ఏడు క్రీడల సమాహారం.. హెప్టాథ్లాన్‌లోనూ పసిడి

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో బెల్జియం క్రీడాకారిణి సంచలనం సృష్టించింది. ఒక్క క్రీడాంశంలో పోటీపడి ఒలింపిక్ పతకం గెలవాలంటేనే ఎన్నో ఏళ్ల శ్రమించాల్సి ఉంటుంది. అటువంటిది ఒకే ఈ వెంట్‌లో ఏడు క్రీడాంశాలు ఉంటే ఎంత కష్టపడాలో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో బెల్జియం క్రీడాకారిణి నఫీసాటు థియామ్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే అవుతుంది. ఏడు క్రీడాంశాల సమాహారమైన హెప్టాథ్లాన్‌లో ఆమె వరుసగా మూడో ఒలింపిక్స్‌లోనూ తన ఆధిపత్యాన్ని చాటుకుని స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. తద్వారా ఒలింపిక్స్ చరిత్రలో హెప్టాథ్లాన్‌లో మూడు స్వర్ణాలు గెలిచిన ఏకైక క్రీడాకారిణిగా నఫీసాటు థియమ్ కొత్త చరిత్ర లిచంచింది. హెప్టాథ్లాన్‌లో 100 మీటర్ల హార్డిల్స్ రేసు, హైజంప్, షాప్‌పుట్, 200 మీటర్ల రేసు, లాంగ్ జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్ల రేసు ఉంటాయి. ఈ ఏడింటిలో ఆయా అథ్లెట్స్ సాధించిన పాయింట్ల ఆటాప్-3లో నిలిచిన వారికి స్వర్ణం, రజతం, కాంస్య పతకాలు అందచేస్తారు. ఈ నేపథ్యంలో పారిస్ ఒలింపిక్స్‌లో 29 ఏళ్ల నఫీసాటు ఈ ఏడు క్రీడాంశాలకు సంబంధించిన హెప్టాథ్లాన్‌లో పాల్గొని 6880 పాయింట్లు స్కోరు చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ప్రస్తుతం వరల్డ్ ఛాంపియన్, బ్రిటన్‌కు చెందిన కాటరీనా జాన్సన్ థాంప్సన్ 6844 పాయింట్లతో రజతం, బెల్జియంకు చెందిన నూర్ విడిట్స్ 6707 పాయింట్లతో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. కాగా 2016 సంవత్సరంలో జరిగిన రియో ఒలింపిక్స్, 2020 టోక్యో ఒలింపిక్స్‌లోనూ నఫీసాటు పసిడి పతకాలు సాధించడం విశేషం.

## ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి

### సొంత గడ్డపై క్లీన్ స్వీప్ చేసిన ఆసీస్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న భారత్ మహిళల జట్టు ఘోర పరాభవం చవిచూసింది. టీమిండియాను ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేయడంతో ఓటమి పాలైంది. దీంతో భారత్ మహిళల ఏ జట్టు 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 0-3 తేడాతో కోల్పోయింది. ఆస్ట్రేలియాలో ఆదివారం జరిగిన మూడో టీ 20లో ఆసీస్ ఏ టీమ్ భారత్ ఏ జట్టుపై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి కేవలం 120 పరుగులు మాత్రమే చేయగలిగింది.

భారత్ ఇన్నింగ్స్‌లో కిరణ్ ప్రభు 38 పరుగులు, మిన్నూ మణి 22 పరుగులు, శ్వేత నిహ్రావత్ 15 పరుగులు, ప్రియా పూనియా 11 పరుగులు, సంజీవన్ సజనా 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేయగా, తనూజా కన్వర్ 7 పరుగులు, శుభ సతీస్, మేఘన సింగ్‌లు ఒక్క పరుగు కూడా చేయకుండా వైఫల్యం చెందారు. ఆస్ట్రేలియా బౌలర్ల లో బ్రౌన్, గ్రేసన పార్సన్స్ నికోలా హ్యాంకాక్ తలో రెండు వికెట్లు పడగొట్టగా, తైలా వ్లామ్నిక్, చార్లీ నాట్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఇక 121 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దగిన ఆస్ట్రేలియా తహ్లియా మెక్‌గ్రాత్ 22 బంతుల్లో 51 పరుగులు, 8 ఫోర్లు, 2 సిక్స ర్లతో నాటౌట్‌గా చెలరేగడంతో 13.5 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. మెక్‌గ్రాత్‌తో పాటు, తహ్లియా విల్సన్ 39 పరుగులతో రాణించింది. ఆసిస్ ఇన్నింగ్స్‌లో కేటీ మ్యాక్ 10, చార్లీ నాట్ 19 పరుగులు చేశారు భారత్ బౌలర్లలో మన్నత్ కశ్యప్, షబ్నమ్ షకీల్, మణి మిన్నూ తలో వికెట్ తీశారు. కాగా ఈ సిరీస్‌లో తొలి రెండు టీ 20ల్లోనూ ఆతిధ్య ఆస్ట్రేలియానే విజయం సాధించింది.

## బుచ్చిబాబు టోర్నీలో టీమిండియా ప్లేయర్లు



### 4 గ్రూపుల్లో పాల్గొంటున్న 12 జట్లు

### 15 నుండి సెప్టెంబరు 11 దాకా మ్యాచ్‌లు

### ఆరేళ్ల తర్వాత మళ్లీ ప్రధాన దేశీయ టోర్నమెంట్

**ఢిల్లీ:** క్రికెట్ అభిమానులకు సర్ప్రైజ్ చేసేందుకు ఆరేళ్ల తర్వాత మళ్లీ ప్రధాన దేశీయ క్రికెట్ టోర్నమెంట్‌కు భారత్ సిద్ధమవుతోంది. బుచ్చిబాబు టోర్నమెంట్ పేరుతో దేశీయ క్రికెట్‌కు తిరిగి వస్తోంది. ఈ టోర్నీలో ఎక్కువగా దేశీయ జట్లు మాత్రమే తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఈ నెల 15వ తేదీ నుండి సెప్టెంబరు 11వ తేదీ వరకూ కొనసాగనుంది. ఇందులో మొత్తం 12 జట్లు పాల్గొంటాయి. వీటినిమొదట 4గ్రూపులుగా విభజించారు. ఈ టోర్నమెంట్ ద్వారా భారత్ ఆటగాళ్లు భవిష్యత్‌లో జరిగే ప్రధానదేశీయ టోర్నీలకు సన్నద్ధం కానున్నారు. లీగ్ దశ మ్యాచ్‌ల కోసం నాలుగు వేదికలను ఎంపిక చేశారు. ఈ టోర్నీలో భారత్ దేశవాళీ క్రికెటర్లతో పాటు, టీమిండియా సీనియర్ ఆటగాళ్లు కూడా కనిపించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో ముగ్గురు టీమిండియా ప్లేయర్లు కూడా ఆడనున్నారు. అంతేకాకుండా ఈ టీమ్‌లో ఊహించని ఆటగాడుకు స్థానం కల్పించడం విశేషం. బుచ్చిబాబు టోర్నీలో ఆడబోతున్న టీమిండియాకు చెందిన కీలక ఆటగాళ్లలో భారత్ జట్టు ప్రస్తుత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నమెంట్‌లో అవకాశం కల్పించారు. భారత్ జట్టులో సూర్యకుమార్ తన ప్రతిభను కనపరచనున్నాడు. అనుభవజ్ఞుడైన కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ స్కై ముంబైకి ప్రాతినిధ్యం వహించనున్నాడు. దేశీయ క్రికెట్‌లో అతనికి అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నాడు. శ్రీలంకతో టీ 20 సిరీస్ ఆడిన స్కై ముంబై రాబోయే టోర్నీకి చెమటలు పట్టించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పుడు దేశవాళీ సీజను కూడా ప్రారంభం కానుండడంతో పటిష్ట ప్రదర్శన చేసేందుకు సూర్యకుమార్ ఉత్సాహం చూపుతున్నాడు. అలాగే చాలా కాలంగా ఇషాన్ కిషన్ టీమిండియాకు దూరంగా ఉంటున్నాడు. అతడు చివరిసారిగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో (ఐపీఎల్)లో ఆడాడు. జాతీయ జట్టులో పునరాగమనం చేయాలంటే ఇషాన్ ముందుగా దేశవాళీ క్రికెట్‌లో తనను తాను నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బుచ్చిబాబు టోర్నమెంట్ ఇషాన్‌కు గొప్ప అవకాశంగా మారింది. ఈ ఈవెంట్‌లో అతను తన సొంత జట్టు జార్ఖండ్ తరపున ఆడనున్నాడు. అంతే కాకుండా అతనికి కెప్టెన్సీ కూడా ఇచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇక టోర్నీలో ముంబైకి చెందిన సర్ఫరాజ్ ఖాన్ బుచ్చి బాబు తన సొంత జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. అతను ముంబై జట్టులోని అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడుగా గుర్తింపు పొందాడు. ఇక అతను కెప్టెన్‌గా ఉండటం మొత్తం జట్టుకు సానుకూల విషయంగా భావిస్తోంది. దేశవాళీ క్రికెట్‌లో ఈ కుడి చేతి వాటం బ్యాట్స్‌మెన్ గణాంకాలు బాగా ఆకట్టు కున్నాయి. సర్ఫరాజ్ ఇంగ్లండ్‌తో ఆడిన ఐదు మ్యాచ్ టెస్ట్ సిరీస్‌లో చివరిసారిగా కనిపించడమే కాకుండా అందులో అతని ప్రదర్శనతో రాణించి అందరినీ ఆకట్టుకున్నాడు.

## పెట్రోల్ బంకుల్లో మోసాలకు చెక్..

**ముంబై, ఆగస్టు 11:** పెట్రోల్ బంకుల్లో మోసం గురించి మనందరికీ తెలిసిందే. అక్కడే ఏదో ఒక రకంగా మోసం జరుగుతుందని తెలిసినా, మనం పెద్దగా పట్టించుకోం. ఎందుకంటే దానిని మనం కంట్రోల్ చేయలేమని సమాజంలో భావన. ఇదే అదునుగా చాలా మంది పెట్రోల్ బంకు యజమానులు వినియోగదార్లకు టోపీ పెడుతున్నారు. అనేక రకాల మార్గాల ద్వారా అక్కడ వినియోగదారులను మోసం చేయడానికి ప్రయ్నతిస్తారు. ఈ నేపథ్యంలో మీ బండికి రీఫ్యూయలింగ్ చేసేటప్పుడు పాటించాల్సిన



కొన్ని చిట్కాలు మీరు అందిస్తున్నాం. బంకులో ఆయిల్ నింపడం ప్రారంభించే ముందు ఆ మీటర్ సున్నాకి సెట్ చేసి ఉందని నిర్ధారించుకోవడం ముఖ్యం. ఫ్యూయల్ డిస్పెన్సర్ సున్నా వద్ద సెట్ చేసి లేకపోతే వాహనానికి ఇంధనాన్ని పంపిణీ చేసే ముందు దాన్ని రీసెట్ చేయమని అక్కడ ఉన్న సిబ్బందిని అడగొచ్చు. కొందరు అతి తెలివిగా మీటర్ను సున్నాకి సెట్ చేసినట్లు నటిస్తారు. దీని వల్ల మీకు ట్యాంకులో తక్కువ ఆయిల్ రావడంతోపాటు ఎక్కువ బిల్లు కట్టాల్సి వస్తుంది. చాలా బంకుల్లో తమ కస్టమర్లను మోసం చేయడానికి వివిధ రకాల ఉపాయాలను ఆశ్రయిస్తారు. వాటిలో ఒకటి నిర్దిష్ట మొత్తానికి తక్కువ ఇంధన పరిమాణాన్ని సెట్ చేయడం. సాధారణంగా చాలా మంది కస్టమర్లు, ముఖ్యంగా ద్విచక్ర వాహన యజమానులు రూ.100 లేదా దాని గుణిజాల్లో ఇంధనాన్ని కొనుగోలు చేస్తారు. దీనిని గమనించిన యజమానులు ఆ మొత్తాలకు తక్కువ ఇంధనం వచ్చేలా ప్రీ సెట్ చేస్తుంటారు. అందుకే అటువంటి మోసాన్నినివారించడానికి రూ.525, రూ.1,155 వంటి బేసి మొత్తాల ఇంధనాన్ని కొనుగోలు చేయాలి. ఇలాచేయడంవల్ల బంకుల్లో మోసాన్ని సులభంగా నివారించవచ్చు. తరచుగా అనేక ఇంధన పెంపు పరిచారకులు వాహనాలను అధిక-ఆక్టేన్ ఇంధనంతో నింపుతారు. దీనిని సాధారణంగా పవర్ పెట్రోల్ అని అంటారు. వాహన యజమానిని అడగకుండానే తరచూ ఇలా చేస్తుంటారు. సాధారణ కార్లలో, అధిక-ఆక్టేన్ ఇంధనం వల్ల ఏం ప్రయోజనం ఉండదు. అధిక ఆక్టేన్ పెట్రోల్ కారును ప్రతికూలంగా ప్రభావితం చేయదు కానీ ఎటువంటి ప్రయోజనాన్ని కూడా అందించదు. అయితే దీని వల్ల వినియోగదారుడు సాధారణ పెట్రోల్ కంటే ఎక్కువ డబ్బు చెల్లించాల్సి వస్తుంది. అందువల్ల వాహనంలోకి అటెండర్ ఏ ఇంధనాన్ని పంపిస్తున్నారో ఎల్లప్పుడూ తనిఖీ చేయాలి. చిన్న చిన్న బంకుల్లో ఇంధనం నింపడం కంటే ప్రసిద్ధ ఇంధన స్టేషన్లో ఆయిల్ నింపుకోవడం ఎల్లప్పుడూ సురక్షితమైన ఆలోచన.

## వ్యాపార అవసరాలకూ క్రెడిట్ కార్డులు..

**ముంబై, ఆగస్టు 11:** క్రెడిట్ కార్డు అనేది నేడు అందరికీ అత్యంత అవసరంగా మారింది. అత్యవసర సమయంలో మనకు ఆర్థిక సాధనంగా ఉపయోగపడుతుంది. దీని ద్వారా వివిధ బిల్లులు చెల్లించవచ్చు. షాపింగ్ చేయవచ్చు. కావాల్సిన వస్తువులను నెలవారీ వాయిదాల రూపంలో కొనుగోలు చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. అన్ని బ్యాంకులు తమ ఖాతాదారులందరికీ ఈ కార్డులను అందచేస్తాయి. క్రెడిట్ కార్డులలో అనేక రకాలు ఉన్నాయి. మన అవసరాలకు అనుగుణంగా వాటిని ఎంపిక చేసుకోవచ్చు. ముఖ్యంగా వ్యాపార ఖర్చులను నిర్వహించడానికి వ్యాపార క్రెడిట్ కార్డులను ప్రత్యేకంగా రూపొందించారు. ఇవి వ్యక్తిగతకార్డుల మాదిరిగానే ఉంటాయి. వ్యాపార క్రెడిట్‌కార్డులలో రెండురకాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని చిన్న వ్యాపార కార్డులు, కార్పొరేట్ కార్డులను విభజించారు. పేరుకు తగ్గట్టుగానే చిన్న బిజినెస్ కార్డులను స్టార్టప్, చిన్న సంస్థల కోసం రూపొందించారు. కార్పొరేట్ కార్డులను పెద్ద కంపెనీలకు మంజూరు చేస్తారు. ఈ నేపథ్యంలో బిజినెస్ క్రెడిట్ కార్డుల గురించి తెలుసుకుందాం.



బిజినెస్ క్రెడిట్‌కార్డుల వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. ముఖ్యంగా వ్యాపార ఖర్చులు నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడతాయి. మీరు వ్యాపారం చేస్తున్నా, స్వయంఉపాధి పొందుతున్నా, ఫ్రీలాన్సర్‌గా పనిచేస్తున్నా బిజినెస్ క్రెడిట్ కార్డులు ఎంతో ఉపయోపడతాయి. కంపెనీకి మంచి క్రెడిట్ చరిత్రను నిర్మించ దానికి వ్యాపార క్రెడిట్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయి. కంపెనీకి మంచి క్రెడిట్ చరిత్రను నిర్మించ దానికి వ్యాపార క్రెడిట్ కార్డు సహాయపడుతుంది. రుణాలు తదితర ఆర్థిక సంబంధ కార్యక్రమాలకు మంచి క్రెడిట్ స్కోర్ చాలా అవసరం. వ్యాపారానికి డబ్బు అనేది చాలా అవసరం. బిజినెస్ క్రెడిట్ కార్డు మీకు ఆ విషయంలో ఎంతో ఉపయోగపడుతుంది. మీ వ్యాపారానికి కార్డుల ద్వారా నగదును సమకూర్చుకుని వ్యాపార కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించవచ్చు. అలాగే వ్యాపారం ఎక్కువగా ఉంటే అధిక క్రెడిట్ లిమిట్ పెరుగుతుంది. అందువల్ల వ్యాపార పెట్టుబడులకు ఇతరులపై ఆధారపడాల్సినఅవసరం ఉండదు. ఈకార్డుకు వార్షిక రుసుము లేదు. వ్యాపారస్తులకు బాగా ఉపయోగపడుతుంది. తక్కువ ఖర్చులో ఉత్తమ కార్డుగా ఉంటుందని వ్యాపార నిపుణులు చెబుతున్నారు. ఈ కార్డును వినియోగించుకున్నందుకు వార్షిక రుసుముగా రూ.వెయ్యి చెల్లించాలి. దీనిద్వారా వ్యాపార ఖర్చులపై క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. రోజువారీఖర్చులను ఆదాచేయడానికి ఉపయోగపడుతుంది.

## వాణిజ్యం

## టెక్కీలకు కలిసిరాని కాలం..

**ముంబై, ఆగస్టు 11:** ప్రపంచవ్యాప్తంగా యువతలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా పెరుగుతున్న నిరుద్యోగిత భవిష్యత్తుపై ఆందోళనలు రేకెత్తిస్తోంది. చాలా కాలంగా మందగమనంలో కొనసాగిన భారతీయ టెక్ పరిశ్రమలో దాగిఉన్న ప్రకంపనల ఫలితాలను టెక్కీలు నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఆర్థిక మాంద్యం రావొచ్చనే అంచనాలు ఐటి రంగంలోని ఉద్యోగులతో పాటు ఆశావహులను భయాల్లోకి నెట్టేస్తోంది. 2008 నాటి పరిస్థితులు తిరిగి రావొచ్చనే అంచనాల మధ్య టెక్కీలకు నిద్రలేకుండా చేస్తున్నాయి. దీనికి తోడు ఇప్పటికే ఈ రంగంలో భారీగా కొనసాగుతున్న తొలగింపుల గణాంకాలు భవిష్యత్తుపై ఆందోళనలు రేకెత్తిస్తోంది. 2023లో మొదలైన లేఆఫ్స్ ఇప్పటికీ స్తబ్ధుగా కొనసాగుతూనే ఉండడం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న భారత ఐటి పరిశ్రమలోని వాస్తవ పరిస్థితులకు అద్దంపడుతోంది. చాలా మంది టెక్ పరిశ్రమ సీనియర్ ఉద్యోగులు 2008 మార్కెట్ల క్రాష్ సమయంలో ఉద్యోగాల వేట దుర్భర పరిస్థితులను గుర్తు చేసుకుంటున్నారు. 2023లో ప్రారంభమైన టెక్ లేఆఫ్స్ ఇప్పట్లో ముగిసే సంకేతాలు కనిపించడం లేదు. వ్యాపార మందగమనంతో లాభదాయకత పెంపుపై ఫోకస్ పెట్టిన ప్రముఖ కంపెనీలు 2024లో పెద్దఎత్తున సిబ్బందిని తగ్గించడం కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో అనేక కంపెనీలు సైలెంట్ లేఆఫ్స్ టెక్నిక్ వాడుతూ ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. 2024 జులై చివరి నాటికి దాదాపు టెక్ పరిశ్రమ లక్ష మంది ఉద్యోగులను తొలగించింది. జులై నెలలోనే 34టెక్ కంపెనీలు దాదాపు 8వేల మందిని లేఆఫ్ చేశాయి. దిగ్గజ సంస్థలైన ఇంటెల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రధాన కంపెనీలు కూడా ఉద్యోగాల కోతను కొనసాగించాయి. ప్రపంచవ్యాప్తంగా 384 కంపెనీల నుంచి 1,24,517 మంది ఉద్యోగులు 2024లో తొలగించబడతారని తెలుస్తోంది. ఇంటెల్ 10 బిలియన్ డాలర్లను ఆదా చేసే ప్రణాళికలో భాగంగా కంపెనీ 15శాతం



ఉద్యోగులను తగ్గిస్తుండగా, మైక్రోసాఫ్ట్ కూడా గత 2 నెలల్లో సుమారు 1000మందిని తొలగించింది. అలాగే సాఫ్ట్‌వేర్ కంపెనీ యుకెజి దాదాపు 2,200 మంది ఉద్యోగులను తొలగించింది. కాలిఫోర్నియాకు చెందిన ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌కంపెనీ ఇన్‌ట్యూట్ కూడా తన వర్క్‌ఫోర్స్‌లో 10శాతం అంటే దాదాపు 1,800 మందిని ఇంటికి పంపించింది. ఇదే క్రమంలో బ్రిటిష్, రష్యా, అమెరికా కంపెనీలు కూడా తొలగింపులు కొనసాగిస్తున్నాయి. ఇక ఇండియాలో అనేక టెక్ కంపెనీలతో పాటు స్టార్టప్‌కంపెనీలు, టెక్‌స్టార్టప్స్ తమ ఉద్యోగుల సంఖ్యలను క్రమంగా తగ్గిస్తూ పోతున్నాయి.

## మారిన ఎల్‌టిసిజి టాక్స్ ఇండెక్సేషన్ రూల్స్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కోసం దీర్ఘకాలిక మూలధన లాభాల నిబంధనలను సవరించింది. పన్ను చెల్లింపుదారులు ఇండెక్సేషన్ లేకుండా 12.5శాతం తక్కువ పన్ను రేటు, ఇండెక్సేషన్‌తో 20శాతం అధిక రేటులో నచ్చినదాన్ని ఎంచుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తోంది. జులై 23, 2024లోపు పొందిన ఆస్తులను వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు రెండు పథకాల కింద తమ పన్నులను లెక్కించేందుకు, తద్వారా తక్కువ మొత్తాన్ని చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. ఫైనాన్స్ బిల్లు 2024కి సవరణ ద్వారా ఈ మార్పు జులై 23, 2024 నుంచి అమల్లో ఉంటుందని కేంద్రం వెల్లడించింది. అంటే పైన తీసుకొచ్చిన మార్పు ప్రకారం ఎవరైనా వ్యక్తి ఆస్తిపై ఇండెక్సేషన్ బెనిఫిట్ తీసుకోవాలనుకుంటే 20శాతం దీర్ఘకాలిక పన్నును చెల్లించుకోవాల్సి ఉంటుంది. అలాగే ఇండెక్సేషన్ బెనిఫిట్స్ వదులుకోవడానికి ఇష్టపడితే చెల్లించాల్సిన దీర్ఘకాలిక పన్ను 12.5శాతంగా ఉంటుందని పేర్కొంది. స్థిరాస్తి దీర్ఘకాలిక మూలధన లాభాలపై గణనీయమైన ఉపశమనాన్ని అందిస్తుంది. గ్రాండ్‌ఫాదరింగ్ నిబంధనలో అందించిన ఈ సౌలభ్యం జులై 23న బడ్జెట్ ప్రదర్శనకు ముందు ఖరారుచేసిన అన్ని ఆస్తి లావాదేవీలకు వర్తించే కొలతగా నిలుస్తుంది. జులై 23, 2024లోపు పొందిన వ్యక్తి లేదా హుఎఫ్ ద్వారా దీర్ఘకాలిక మూలధన ఆస్తి, భూమి, భవనం, రెండింటినీ బదిలీ చేసిన సందర్భంలో,పన్ను చెల్లింపుదారు తన పన్నులను కొత్త పథకం ప్రకారం లెక్కించవచ్చు. రియల్‌ఎస్టేట్ లావాదేవీలకోసంఇండెక్సేషన్ ప్రయోజనాలను తీసివేయడం, దీర్ఘకాలిక మూలధనలాభాల (ఎల్‌టిసిజి) పన్నును 20శాతం నుంచి 12.5శాతానికి తగ్గించడం వంటి మార్పుల్లో ఒకటి.





## మార్కెట్లోకి టాటా కర్వ్!

**ముంబై, ఆగస్టు 11:** ఎస్‌యువి కార్లకు మన మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. చాలా మంది వినియోగదారులు కంఫర్ట్‌తో స్పేషియస్‌గా ఉండే కార్లను ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో ఎస్‌యువితో పాటు మిడ్ సైజ్ ఎస్‌యువిలు కూడా మార్కెట్లో ఎక్కువగా లాంచ్ అవుతున్నాయి. ఈ మిడ్ సైజ్ ఎస్‌యువి సెగ్మెంట్లో హ్యుండాయ్ క్రెటా, కియా సెల్టోస్, మారుతి సుజుకి గ్రాండ్ విటారా వంటివి ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వీటికి పోటీనిచ్చేందుకు టాటా గ్రూప్ బరిలోకి దిగింది. టాటా కర్వ్ ఎలక్ట్రిక్ వెర్షన్‌ను లాంచ్ చేసింది. ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ వెర్షన్ సెప్టెంబర్ 2న అధికారికంగా మార్కెట్లోకి రానుంది. ఇది మిడ్ సైజ్ ఎస్‌యువి సెగ్మెంట్లో మిగిలిన పోటీదారులకు గట్టిపోటీనే ఇస్తుందని అంచనా వేస్తున్నారు. టాటా కర్వ్ నాలుగు వేరియంట్లుగా అందుబాటులోకి రానుంది. అవి అకాంప్లిష్డ్, క్రియేటివ్, ఫ్యూర్, స్మార్ట్. ఇది మిడ్ సైజ్ ఎస్‌యువి స్పేస్‌లో అత్యంత ఫీచర్-లోడెడ్ మోడళ్లలో ఒకటి. ముందు భాగంలో ఎల్ఇడి డిఆర్ఎల్‌లతో కూడిన ట్విన్ ఫంక్షన్ ఫుల్ ఎల్ఇడి





హెడ్‌ల్యాంప్‌లను కలిగి ఉంటుంది. క్యాబిన్ లోపల, మీరు వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, సిక్స్-వే పవర్డ్ డ్రైవర్ సీట్, ఫుల్ ఆటోమేటిక్ టెంపరేచర్ కంట్రోల్, ఇల్యూమినేటెడ్ లోగోతో కూడిన నాలుగు స్పోక్ డిజిటల్ స్టీరింగ్ వీల్, హర్మాన్ ద్వారా 12.3 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే 10.25 వంటి ఫీచర్‌లను పొందుతారు. టాటా నెక్సాన్, టాటా హారియర్, టాటా సఫారి లాగే టాటా కర్వ్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ ప్రామాణికంగా ఉన్నాయి. మీరు ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, హిల్ హోల్డ్ కంట్రోల్, హిల్ డిసెంట్ కంట్రోల్, 360-డిగ్రీ కెమెరా, బ్లైండ్ వ్యూ మానిటర్, కలిగి ఉన్నాయి. ఇంజిన్ విషయానికి వస్తే టాటా కర్వ్ మూడు ఆప్షన్లలో వస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.